


RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 350 | ఎడిటర్ : బి. వెంకటేశం | గురువారం, మార్చి, 27, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




# క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్...

- మంత్రి పదవులపై పలువురు ఆశావహుల ఆశలు..!
- ప్రస్తుతం సిఎం సహా 12 మంది మంత్రులు..!
- మరో ఐదుగురికి చోటు లభించే అవకాశం..!?

**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 26, (తెలంగాణ పత్రిక):** మంత్రి పదవుల ఆశావహులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గర పడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రెండు మంత్రి పదవులు రెడ్లకు, రెండు మంత్రి పదవులు బీసీలకు, మరో మంత్రి పదవిని ఎస్సీలకు కేటాయించాలని నిర్ణయం జరిగినట్లు తెలిసింది. ఐదు మంత్రి పదవులు భార్తీకి ఆమోదముద్ర పడినట్లు తెలిసింది. ఈ క్రమంలో క్యాబినెట్లో ఒక బెర్తును పెండింగ్లో పెట్టాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది....

## భారీ సంఖ్యలో చెట్ల నరికివేత 'హత్య'తో.. సమానం: సుప్రీం

- తాజ్ ట్రాపెజియం జోన్ లో 454 చెట్లను కొట్టేయించిన వ్యాపారిపై సీరియస్
- ఆ చెట్లను తిరిగి పెంచడానికి కనీసం వందేళ్లు పడుతుందని వ్యాఖ్య
- ఒక్కో చెట్టుకు రూ.1 లక్ష చొప్పున జరిమానా చెల్లించాలని సుప్రీం ఆదేశం



**న్యూఢిల్లీ,మార్చి,26:** పెద్ద సంఖ్యలో చెట్లను నరికివేయడం మనిషిని చంపేయడానికి ఏమాత్రం తీసిపోని నేరమని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఎలాంటి అనుమతులు తీసుకోకుండా తాజ్ ట్రాపెజియం జోన్ లో ఏకంగా 454 చెట్లను నరికివేయడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీనిపై మధురకు చెందిన దాల్మియా ఫార్మ్స్ కంపెనీ యాజమాన్యంపై తీవ్రంగా మండిపడింది. కొట్టేసిన చెట్ల స్థానంలో తిరిగి పచ్చదనం నెలకొల్పాలంటే కనీసం వందేళ్లు పడుతుందని పేర్కొంది. పర్యావరణానికి హాని కలిగించే వారి విషయంలో ఎలాంటి జాలి, దయ చూపాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించింది. చెట్ల నరికివేతకు పాల్పడిన దాల్మియా ఫార్మ్స్ యజమానికి భారీ మొత్తంలో జరిమానా విధించింది. నరికివేసిన 454 చెట్లకు సంబంధించి ఒక్కో చెట్టుకు రూ. లక్ష చొప్పున ఫైన్ విధిస్తూ తీర్పు వెలువరించింది. దీంతోపాటు తాజ్ ట్రాపెజియం జోన్ సమీపంలో మొక్కల పెంపకం చేపట్టాలని నిందితుడిని ఆదేశించింది. ఈ సందర్భంగా 2019లో ఇచ్చిన ఆదేశాలను కోర్టు గుర్తుచేసింది. తాజ్ ట్రాపెజియం జోన్ పరిధిలో అటవీ ప్రాంతం కానిచోట, ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలోని భూముల్లో చెట్ల నరికివేతకు అనుమతి తప్పనిసరి చేస్తూ ఆదేశాలు జారీ చేసిన విషయాన్ని తన తీర్పులో ఉదహరించింది.

## బెట్టింగ్ యాప్‌లపై విచారణ కోసం.. ప్రత్యేక టీం...



- 2021లో నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదన్న ముఖ్యమంత్రి
- బెట్టింగ్ యాప్‌ల ఘటనలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందన్న రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,మార్చి,26,తెలంగాణ పత్రిక:** గేమింగ్, బెట్టింగ్ యాప్‌లపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై మాజీ మంత్రి హరీశ్ రావు లేవనెత్తిన అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ప్రభుత్వం 2021లో ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లపై నిషేధం విధించినప్పటికీ సరైన చర్యలు తీసుకోకపోవడం వల్ల ఇటీవల రాష్ట్రంలో పలు ఘటనలు చోటు చేసుకున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్రంలో గత కొద్దిరోజులుగా జరుగుతున్న ఘటనలపై కాంగ్రెస్ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఆన్‌లైన్ రమ్మీ వంటి ఇతర గేమ్‌ల నిరోధానికి, నిషేధానికి ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. కొన్ని రోజులుగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లను ప్రమోషన్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారించామని, దీని వలన సమస్య పరిష్కారం కాదని అన్నారు. ఈ బెట్టింగ్ యాప్‌లను నిర్వహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలంటే చాలామందిని విచారణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇందుకు ప్రభుత్వానికి అన్ని అధికారాలు కావాలని, ఈ బెట్టింగ్ యాప్‌లపై విచారణ జరిపేందుకు ప్రత్యేక విచారణ బృందాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు.

## మాజీ సీఎం ఇంట్లో సీబీఐ సోదాలు..

ఛత్తీస్ గఢ్ లో కలకలం..

మహదేవ్ బెట్టింగ్ యాప్ స్కామ్ వ్యవహారంలో విచారణ జరుపుతున్న సీబీఐ

రాయ్ పూర్, భిలాయ్ లోని భూపేశ్ భాఘెల్ నివాసాల్లో తనిఖీలు

కాంగ్రెస్ పార్టీ నేతలు.. మరికొందరి ఇళ్లపైనా రెయిడ్..!




**రాయ్‌పూర్,మార్చి,26:** ఛత్తీస్ గఢ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత భూపేశ్ బాఘెల్ నివాసంలో బుధవారం సీబీఐ అధికారులు సోదాలు నిర్వహించారు. రాయ్ పూర్, భిలాయ్ లలోని బాఘెల్ నివాసాల్లో తనిఖీలు చేపట్టారు. బుధవారం ఉదయం సీబీఐ అధికారులు బాఘెల్ ఇంటికి చేరుకున్నారని, ఆయన నివాసాలతో పాటు మరికొందరు కాంగ్రెస్ నేతల ఇళ్లపైనా రెయిడ్ చేశారని బాఘెల్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఈ సోదాలకు సంబంధించి అధికారులు ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. అయితే, మహదేవ్ బెట్టింగ్ యాప్ స్కామ్ విచారణలో భాగంగానే ఈ దాడులు జరిగినట్లు సమాచారం. బాఘెల్ ఈ రోజు ఢిల్లీ వెళ్లాల్సి ఉండగా సీబీఐ సోదాలు జరగడంతో ఆయన ఇంటికే పరిమితమయ్యారని బాఘెల్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. కాగా, సీబీఐ దాడులపై కాంగ్రెస్ పార్టీ ఛత్తీస్ గఢ్ నేత సుశీల్ ఆనంద్ శుక్లా స్పందిస్తూ.. భూపేశ్ బాఘెల్ ను చూసి బీజేపీ భయపడుతోందని అన్నారు.



## కేటీఆర్ పై రెండు కేసులు నమోదు

- నకిరేకల్ లో పదో తరగతి ప్రశ్నాపత్రం లీకేజీ వ్యవహారం..
- కేటీఆర్ తనపై ఆరోపణలు చేశారంటూ రజిత ఫిర్యాదు..!?
- నిందితులతో తనకు సంబంధాలు ఉన్నాయని ట్వీట్ చేశారన్న రజిత..!

**హైదరాబాద్,మార్చి,26,తెలంగాణ పత్రిక:** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై నకిరేకల్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు నమోదయ్యాయి. నకిరేకల్ లో పదో తరగ తి తెలుగు క్వశ్చన్ పేపర్ లీక్ అయిందంటూ సోషల్ మీడి యాలో కేటీఆర్ తప్పుడు ప్రచారం చేశారని నకిరేకల్ ము న్సిపల్ చైర్ పర్సన్ రజిత పోలీసులకు ఫిర్యాదు చేశారు. మాస్ కాపీయింగ్ నిందితులతో తనకు సంబంధాలు ఉన్నాయంటూ కేటీఆర్ ట్వీట్ చేశారని తన ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. కేటీఆర్ తో పాటు క్రిషాంక్, కొణతం దిలీప్ తనపై తప్పుడు ఆరోపణలు చేశారని చెప్పారు.

## దేశంలో ముస్లింలకు అత్యంత సురక్షిత ప్రదేశం ఉత్తరప్రదేశ్: యోగి

- ఇక్కడ హిందువులు సేఫ్ గా ఉన్నంతకాలం ముస్లింలు కూడా క్షేమమేనని వివరణ
- వంద హిందూ కుటుంబాల మధ్య ఓ ముస్లిం కుటుంబం నిర్భయంగా జీవిస్తుందన్న యోగి



**లక్నో,మార్చి,26:** దేశంలో ముస్లింలకు అత్యంత సురక్షితమైన రాష్ట్రం ఏదైనా ఉందంటే అదిఉత్తరప్రదేశ్ మాత్రమేనని ఆరాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. ఇక్కడ హిందువులు సురక్షితంగా ఉంటే ముస్లింలు కూడా భ ద్రంగానే ఉంటారని స్పష్టం చేశారు. హిందువుల ఇళ్లు, దుకాణాలు భద్రంగా ఉన్నంతకాలం ముస్లింలకు వచ్చిన భయమేమీ లేదన్నారు. ఈ మేరకు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో యోగిఈవ్యాఖ్యలు చేశారు. వందహిందూ కుటుంబాల మధ్య ఒక ముస్లిం కుటుంబం క్షేమంగా జీవించడం చూడొచ్చు కానీ వంద ముస్లిం కుటుంబాల మధ్య 50హిందూకుటుంబాలు ఉన్నా కూడా క్షేమం కాదన్నారు. ఇందుకు ఉదాహరణ బంగ్లాదేశ్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్ లలోని హిందువుల పరిస్థితేనని యోగి చెప్పారు.

## పార్లమెంట్ లో నేడు ఛావా సినిమా ప్రదర్శన




**న్యూఢిల్లీ,మార్చి,26:** మరాఠా పోరాట యోధుడు, ఛత్రపతి శివాజీ మహరాజ్ కుమారుడు శంభాజీ మహరాజ్ జీవిత చరిత్ర ఆధారంగా డైరెక్టర్ లక్ష్మణ్ ఉటేకర్ 'ఛావా' చిత్రాన్ని రూపొందించిన విషయం విదితమే. విక్కీ కౌశల్, రష్మిక మందన్నా నటించిన ఈ చిత్రం హిందీతో పాటు పలు భాషల్లో విడుదలై దేశవ్యాప్తంగా రికార్డులు సృష్టించింది. సుమారు 700 కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు రాబట్టింది.

## ఎయిర్‌పోర్ట్ చెత్తబుట్టలో శిశువు మృతదేహం

*ముంబయిలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఘటన*

*విమానాశ్రయం టెర్మినల్-2లోని వాష్‌రూమ్ చెత్తబుట్టలో శిశువు మృతదేహం*

*ఈ ఘటనతో ప్రయాణికులు, యాజమాన్యం దిగ్భ్రాంతి*



**ముంబయి,మార్చి,26:** ముంబయిలోని ఛత్రపతి శివాజీ అంతర్జాతీయ విమానాశ్రయంలో అమా నవీయ ఘటన చోటుచేసుకుంది. అప్పుడే పుట్టిన నవజాత శిశువు మృతదేహం బాత్‌రూమ్ చెత్తబుట్టలో కనిపించింది. మంగళవారం రాత్రి 10.30 గంటల సమయంలో ముంబయి విమానాశ్రయం టెర్మినల్-2లోని వాష్‌రూమ్ శుభ్రం చేస్తున్న సమయంలో సిబ్బంది ఓ శిశువు మృతదేహాన్ని గుర్తించారు.

## వినూత్న చికిత్సతో రోగి ప్రాణాలు కాపాడిన ఏఐ



**న్యూఢిల్లీ,మార్చి,26:** అరుదైన వ్యాధితో మరణం అంచున ఉన్న ఒక అమెరికన్ పౌరుడికి కృత్రిమ మేధ (ఏఐ) పునర్జన్మ ప్రసాదించింది. వైద్యులు చేతులెత్తేసిన వేళ, వినూత్న వైద్యంతో ప్రాణాలను నిలబెట్టింది. అమెరికాలోని వాషింగ్టన్ లో చోటు చేసుకుందీ అద్భుతం. వైద్యరంగంలో ఏఐ ప్రాముఖ్యతను చాటి చెబుతోందీ ఘటన. అమెరికన్ వైద్యులు వెల్లడించిన వివరాల ప్రకారం.. జోసెఫ్ కోట్స్ అత్యంత అరుదైన పోయెమ్స్ సిండ్రోమ్ తోబాధపడుతున్నాడు.ప్రాణాంతకమైనఈ వ్యాధి కారణంగాజోసెఫ్ శరీరంలో ఒక్కోభాగం చచ్చుబడిపోతోంది. కాళ్లు,చేతులు చచ్చుబ డిపోయాయి. గుండె వ్యాకోచించింది. మూత్రపి ండాలు ఫెయిలయ్యాయి. ఈపరిస్థితిలో సంప్ర దాయ వైద్యం పనిచేయడంలేదని,జోసెఫ్ ను రక్షించడం తమవల్ల కాదని వైద్యులు తేల్చి చెప్పారు.

## పూజారి వెంకట సాయికృష్ణకు జీవిత ఖైదు..

- అప్సర హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు

**హైదరాబాద్,మార్చి,26,తెలంగాణ పత్రిక :** హైదరాబాద్ సరూర్‌నగర్ పరిధిలో జరిగిన అప్సర హత్య కేసులో రంగారెడ్డి కోర్టు సంచలన తీర్పునిచ్చింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి అప్సర (30) అనే యువతిని అత్యంత దారుణంగా హతమార్చిన పూజారి వెంకట సాయికృష్ణకు జీవిత ఖైదు విధించింది. ఇరువైపులా వాదనలు విన్న రంగారెడ్డి కోర్టు ఈ మేరకు బుధవారం నాడు తీర్పును వెల్లడించింది.

**అసలేం జరిగిందంటే...**

పూజారి సాయికృష్ణ పని చేసే ఆలయానికి వచ్చే క్రమంలో అప్సరకు అతడితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఆ తర్వాత ఇద్దరు శారీరకంగా దగ్గరయ్యారు. దీంతో తనను పెళ్లి చేసుకోవాలని అప్సరతరచూ సాయికృష్ణపై ఒత్తిడి తీసుకురావటం మొద లుపెట్టింది. అప్పటికే పెళ్లయి పిల్లలు ఉన్న సాయికృష్ణ ఆమెను ఎలాగైనా వదిలించుకోవా లని నిర్ణయించుకున్నాడు.



# భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థులు దోపిడీ అసమానతలకు వ్యతిరేకంగా ఉద్యమించాలి

## - రేబర్తి హైస్కూల్లో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా వ్యాసరచన, ఉపన్యాస పోటీలు



చేర్యాల (మద్దూరు), మార్చి 26, (తెలంగాణ పత్రిక): భారత దేశ స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి సందర్భంగా మద్దూరు మండలం రేబర్తి గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఇంచార్జీ హెచ్ఎం బాకీ చంద్రభాను సమక్షంలో బుధవారం విద్యార్థులకు భగత్ సింగ్ జీవిత చరిత్రపైన వ్యాసరచన ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వర్ధంతి సభలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీడీఎస్యు రాష్ట్ర అధ్యక్షుడు ఎస్వి శ్రీకాంత్, పాఠశాల ఇంచార్జీ హెచ్ఎం, డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా బాధ్యులు బాకీ చంద్రభానులు పాల్గొని మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర సంగ్రామంలో భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్ గొప్ప పోరాటాలు నిర్వహించాలని, నూనూగు మీసాల ప్రాయంలో భారత్ దేశ విముక్తి కొరకు వారి విలువైన ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని కొనియాడారు. అతి చిన్న వయసులోనే వీరిలో దేశభక్తి, సోషలిస్టు, లౌకిక ప్రజాస్వామ్య భావాలు, స్వతంత్ర కాంక్ష బలంగా ఉండేదని దాని ఫలితంగానే వీరు క్రియాశీలకమైన పోరాటాలను నిర్వహించి దేశ ప్రజలపైన క్రియాశీలకమైన ప్రభావం వేశారని అన్నారు. కానీ నేటి విద్యార్థుల్లో దేశంపై ప్రేమ, దోపిడి అన్యాయాలపై ప్రశ్నించే తత్వం కొరవడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు దేశంలో జరిగే ప్రతి పోరాటంలో క్రియాశీలకంగా వ్యవహరించిన యువత నేడు గంజాయి, మద్యం, మత్తుపదార్థాలకు బానిసలు అవుతున్నారని తెలిపారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు మహనీయుల జీవిత చరిత్రపై ప్రతిభ పోటీలను నిర్వహించడం మంచి విషయం అన్నారు. భారతదేశ యువత భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ లాంటి స్వాతంత్ర సమర యోధులను ఆదర్శంగా తీసుకొని పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. మొదటి స్థానం శ్రీవల్లి, ద్వితీయ స్థానం సాగరిక ఉపన్యాస పోటీల్లో మొదటి స్థానం మేఘన, ద్వితీయ స్థానం మంగ బహుమతులను పొందారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు మల్లేశం, శిరీష, సంపత్ కుమార్, చంద్రా రెడ్డి, రవి, కవిత, ఉమర్, ప్రశాంత్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన



చేర్యాల (మద్దూరు), మార్చి 26, (తెలంగాణ ప్రతినిధి): మద్దూరు మండలం వంగపల్లి గ్రామంలో డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జీవన్ రెడ్డి, జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఓట్ల శ్రీధర్ రెడ్డి, మండల కోశాధికారి దొంతి రాజిరెడ్డి ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్మించాలని సూచించారు. సకాలంలో రోడ్డును నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్ర బచ్చల గణేష్, పండుగ వేణుగోపాల్, కూరెల్ల తిరుపతి గౌడ్, కూరెల్ల రవి, ఆరే వెంకటనారాయణ, మేకల సల్మాన్, చాట్ల రవి, ఇమాన్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూడు వందలకోట్ల విద్యుత్ బకాయిలను మాఫీ చేయాలి:..ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి..



మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 26, (తెలంగాణ పత్రిక):: తెలంగాణ రజక సంఘానికి సంబంధించినటువంటి ?300 కోట్ల రూపాయల విద్యుత్ బకాయిలను మాఫీ చేస్తామని గతంలో పీసీసీ చీఫ్ అధ్యక్షులుగా వున్న సమయంలో.. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి హామీ ఇవ్వడం జరిగింది,ఇందులో భాగంగానే విద్యుత్ బకాయలు మూడు వందల కోట్ల రూపాయలు,ఫెడరేషన్ లోన్లు , ప్రమాద వశాత్తూ వారు మరణిస్తే పది లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు..

## నర్సాపూర్ డివిజన్ ను చార్మినార్ జోన్ లో కలపాలనివినతి...



మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 26, (తెలంగాణ పత్రిక):: నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ ని చార్మినార్ (జోన్ -6) మరియు మల్టి జోన్ -2 లో విలీనం చేసేలా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునితారెడ్డిని కోరారు బుధవారం ఉదయం హైదరాబాద్ మాదాపూర్ లోని ఆమె నివాసంలో కలిసి సార్వత్రిక ఉద్యోగ అవకాశాలపై తమకు ఎదురవుతున్న సమస్యలను వివరించారు, ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ..నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ ప్రస్తుతం రాజన్న సిరిసిల్ల (జోన్ -3) లో ఉండటంతో నర్సాపూర్ ప్రజలకు ఉద్యోగ అవకాశాలు తగ్గిపోతున్నాయన్నారు, అదనంగా నర్సాపూర్ ప్రాంతం రాజన్న సిరిసిల్ల జోన్ లో వుండటంవల్ల అభివృద్ధి పరంగా వెనుకబడి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు, దీనిపై ఎమ్మెల్యే సునితారెడ్డి సానుకూలంగా స్పందించి అవసరమైన అన్ని చర్యలు తీసుకుని విలీన ప్రక్రియను ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో యువ నాయకులు చౌటి నవీన్ భారత్ రాం అభిరామ్ నవదీప్ ఓంకార్,ఉదయ్ కిరణ్,దీపక్ సుజిత్ లు పాల్గొన్నారు

## నవోదయ ప్రవేశ పరీక్షలోప్రతిభ చాటిన నెంటూర్ విద్యార్థులు

వర్గల్, మార్చి 26, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం నెంటూరు విద్యార్థులు చక్కటి ప్రతిభ చాటి జవహర్ నవోదయ విద్యాలయ అర్హత పరీక్షలో ఉత్తీర్ణత సాధించారు. గ్రామానికి చెందిన యెలగందుల శ్రీనిత, ర్యాకల స్నికిత స్థానిక విశ్వశాంతి విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో విద్యను అభ్యసిస్తూ వారు నవోదయ విద్యాలయ ఆరవ తరగతి ప్రవేశానికి అర్హత పరీక్ష వ్రాశారు. కాగా జవహర్ నవోదయ విద్యాలయ సమితి (ఢిల్లీ) పరీక్ష ఫలితాలు ప్రకటించగా అందులో యెలగందుల శ్రీనిత, ర్యాకల స్నికిత ఉత్తీర్ణత సాధించి సీట్లు దక్కి%శీ%చుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ దేవి దయాకర్, ఉపాధ్యాయుల బృందం విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షించారు. ఆలాగే ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



# కుంటలోకి సాగు నీళ్లు రాకుండా కాలువను ధ్వంసం చేసినవారిపై చర్యలు తీసుకోవాలి

## - మాపంటలు ఎండిపోతున్నాయి మమ్ములను ఆదుకోండి-బెల్లంకుంట రైతుల విజ్ఞప్తి



చిన్నకోడూరు, మార్చి 26, (తెలంగాణ పత్రిక): కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా రంగనాయక సాగర్ ప్రారంభమైన నాటి నుండి బెల్లంకుంట రైతులము సాగునీళ్ల కోసం అనేక తంటాలు పడ్డామని, ఈ సంవత్సరం నీళ్లువచ్చి మాపంటలు పండుతాయి అనుకుంటే గత రాత్రి దుండగులు కావాలని మా కాలువను మూసివేయడం పాషవిక చర్యని, వారిపైన చర్యలు తీసుకోవాలని బెల్లంకుంట రైతులుగా కోరుతున్నారు. చిన్నకోడూరు మండల కేంద్రంలో బుధవారం బెల్లంకుంట రైతులు మాట్లాడుతూ రంగనాయక సాగర్ ప్రారంభమై ఐదు సంవత్సరాలు గడుస్తుందని, సాగునీటి కోసము అనేక ఇబ్బందులు పడ్డామని, ఈ చెరువు కింద దాదాపుగా 200 మంది రైతులము ఉంటామని, సాగుకు నీరు లేకపోవడంతో అనేక ఇబ్బందులు పడ్డామని, మా బాధను స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావుకు విన్నవించుకోగా ఆయన కృషితో ఇరిగేషన్ అధికారుల ద్వారా కాలువ తీయించి అందులో పైపులు వేసి పక్షం రోజుల క్రితం సాగునీరు వదలగా గత రాత్రి కావాలని కొంతమంది ఆ యొక్క కాలువ పైపులను బండరాళ్లతో మూసివేసి వృధా కాకుండా నీరును ఆపుకునే సంచులను ధ్వంసం చేశారని, ఇట్టి విషయంపై సంబంధిత అధికారులు జిల్లా కలెక్టర్ స్పందించి బెల్లం కుంట నిండే విధంగా సాగునీరు వదిలి కాలువను ధ్వంసం చేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో రెడ్డి రాజిరెడ్డి, గడ్డమీద రాజేశం, జంగిటి ఆనందం, ఏదుల అశోక్ రెడ్డి, ఏదుల శ్రీనివాసరెడ్డి, కుందేళ్ళ దశరథం, జంగిటి శ్రీనివాస్, గోపాల్, గోపయ్య, శేఖర్, ఇట్టబోయిన బాల పోసి, ఇట్టబోయిన కనకయ్య, ఉపరబోయిన శంకర్, రాజు, వికాస్, జంగిటి శ్రీశైలం, రాజు తదితరులు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లా విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వైద్యాధికారిని విధుల నుండి తొలగింపు

## - ఇద్దరు వైద్యులకు షోకాజు నోటీసులు. -మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష



సంగారెడ్డి తెలంగాణ పత్రిక మార్చ్ 26మాతా శిశు సంరక్షణ కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ఒకరిని విధుల నుండి తొలగిస్తూ, మరో ఇద్దరు వైద్యాధికారులకు షోకాస్ నోటీసులుఅందించాలని, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి , జిల్లా వైద్యధికారిణి ని ఆదేశించారు కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో బుధవారం వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో జిల్లాలో మాతా శిశు మరణాలు, మహిళా శిశు సంక్షేమ కార్యక్రమాలపై కలెక్టర్ వల్లూరు క్రాంతి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. జహీరాబాద్ ఏరియా ఆసుపత్రిలో గైనకాలజిస్ట్ గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ అజ్మనాజ్ ఆసుపత్రికి వచ్చిన గర్భిణులను ప్రైవేట్ ఆసుపత్రికి రెఫర్ చేస్తున్నట్లు విచారణలో తేలడంతో డాక్టర్ అజ్మనాజ్ ను విధులను తొలగించాలని డిఎం అండ్ హెచ్ ఓ గాయత్రి దేవి కి ఆదేశించారు దౌల్తాబాద్ ,మల్చల్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తున్న ఇద్దరు డాక్టర్లకు షోకాజు నోటీసులు అందజేయాలని ఆదేశించారు. ఈ సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2023 -24 సంవత్సరం పోల్చితే 2024-25 సంవత్సరంలో మాతా శిశు మరణాలు 50% తగ్గినట్లు పేర్కొన్నారు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే లో రిస్కు కేసులు ఏరియా ఆసుపత్రిలో వైద్యం అందించేలా చూడాలన్నారు. హై రిస్కు కేసులో రెఫర్ చేస్తున్నప్పుడు డాక్టర్లు సమన్వయంతో కోఆర్డినేషన్ చేసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు క్రమం తప్పకుండా గర్భిణులను పరిశీలించి వారికి సూచనలు సలహాలు, పౌష్టికాహారం, మందులు వాడేలా చర్యలు చేపట్టాలన్నారు. గర్భిణులకు సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకునేలా చూడడంతో పాటు మందులు వాడేలా పౌష్టికాహారం తీసుకునేలా చూస్తే చాలా వరకు సమస్యలు తగ్గుతాయి అన్నారు. వైద్యాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సెంటర్లలో తనిఖీలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి గాయత్రి దేవి, జిజిహెచ్ సూపరిండెంట్ అనిల్ కుమార్, జిల్లాలోని వివిధ ప్రభుత్వ ఆసుపత్రుల వైద్యాధికారులు ఏఎన్ఎంలు ,ఆశా వర్కర్లు పాల్గొన్నారు

# ప్యారా నగర్ డంపింగ్ యార్డ్ మాకొద్దు

## 50వరోజు రిలే నిరాహార దీక్షలు- అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన జేఏసీ నాయకులు



పటాన్‌చెరు, గుమ్మడిదల మార్చి 26 (తెలంగాణ పత్రికలి): ప్యార నగర్ నల్లవల్లి డంపింగ్ యార్డ్ వ్యతిరేకంగా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో 50వ రోజు రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి వినతి పత్రం అందజేశారు. నిరాహార దీక్షలో మున్నూరు కాపు సంఘం పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ కలుషితంతో ఈ ప్రాంతం నాశనం అవుతుందని ప్రజలు మొరపెట్టుకున్న ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కుమార్ గౌడ్, రాష్ట్ర రైతు సంఘం మాజీ అధ్యక్షులు మంద బలరాం రెడ్డి,రైతు సంఘం అధ్యక్షులు అమ్మగారి సదానంద రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, రైతు సంఘం మాజీఅధ్యక్షుడు పోచుగారి మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, భాస్కరరెడ్డి, ఆకుల భిక్షపతి, సంఘం ప్రతినిధులు, జేఏసీ నాయకులు, మహిళ జేఏసీ సభ్యులు పాల్గోన్నారు.

# నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 26)జహీరాబాద్ పట్టణం రంజోల్ గ్రామంలోని నక్షత్ర వెంచర్ లో ఈ రోజు జరిగిన న్యాల్ కల్ మండలం చీకుర్తి గ్రామం బిరాదార్ రామకృష్ణారెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో టిఎస్ఎస్ సిసిడిసి (ఎస్సి కార్పొరేషన్) మాజీ చెర్మెన్ వై.నరోత్తం పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ యం పి పి ఆడివిరెడ్డి నాయకులు బాల్ రాజ్ జనార్దన్ రెడ్డి విజేందర్ రెడ్డి ప్రతాప్ రెడ్డి చెంగల్ జైపాల్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు

## ఎఐసీసీ తెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులురెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్



కొల్చారం/తెలంగాణ పత్రిక/ఢిల్లీలో విఐసిసి తెలంగాణ ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్నుదయపూర్వకంగా కలిసిన మెదక్ జిల్లా డి సి సి అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ అలాగే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగుతూ తీసుకుపోవాలని,కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉన్న స్కీములన్ని ప్రజలకు అందజేయాలనితెలంగాణ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ పేర్కొన్నారు. మెదక్ జిల్లాలో రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్లో ఖచ్చితంగా కాంగ్రెస్ పార్టీని నూటికి నూరు శాతం గెలిపించాలని రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్ కీ తెలపడం జరిగింది. ముఖ్యంగా మెదక్ జిల్లాలో ఎవరైతే 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి కష్టపడిన నాయకులకు మరియు కార్యకర్తలకుసరైన గుర్తింపు దక్కేలా చూడాలని ఆంజనేయులు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురుడిసిసిఅధ్యక్షులుపాల్గొనడం జరిగింది..వీరితోపాటు మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యే ల్లుగారి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన నాయిని వెంకట్ గౌడ్



కొల్చారం/ తెలంగాణ పత్రిక/పోతంశెట్టిపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గల వడ్డేరా కాలాని లో నిరుపేద కుటుంబానికి చెందిన ముద్దంగుల శేకులు గత కొన్ని రోజుల నుండి అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందడం జరిగింది మృతి చెందిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు నాయిని వెంకట్ గౌడ్ (గజిని) అంత్యక్రియలకు మృతుని కుటుంబ సభ్యులకు 5000 రూపాయలు, కొమ్ముల రాజాగౌడ్ గారు 2500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలోకొమ్ముల యాదగౌడ్, సాయిని సిద్దిరాములు, పుల్లబోయిన దుర్గేష్ ముదిరాజ్, చింతకుంట ఏగొండ, నాగరాజు గౌడ్, నర్సింలు తదితరులు ఉన్నారు.

## రహదారి నిర్మాణం చేపట్టాలని సిపిఎం పాదయాత్ర

వెల్దుర్తి, మార్చి 26, (తెలంగాణ పత్రిక ):మెదక్ జిల్లా కేంద్రం నుండి వెల్దుర్తి మండల కేంద్రం వరకు రెండు వరుసల రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్ర రెండవ రోజుకు చేరుకుంది. బుధవారం బండ పోసానిపల్లి నుండి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లేశం మాట్లాడుతూ దశాబ్దాలు గడుస్తున్న రోడ్డు నిర్మాణం చేపట్టడంలో అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెండు వరుసల రహదారి నిర్మాణం చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. రెండు వరుసల రహదారి లేకపోవడం వల్ల ఉద్యోగస్తులు, విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలు గడుస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్డు నిర్మాణంపై శ్రద్ధ వహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన రహదారి నిర్మాణం మాత్రం చేపట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రెండు వరుసల రహదారి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఏ. మల్లేశం సిపిఎం పార్టీ మండల కార్యదర్శి గౌరీ బాబు శీను సాయిలు తదితరులు పాల్గొన్నారు



# సంపాదకీయం

## పేదరిక నిర్మూలనకు కృషి జరగాలి..

మనిషి ఎదగడానికి అభివృద్ధి మార్గాలు తెరిచి పెట్టడమే పేదరిక నిర్మూలన పథకాల లక్ష్యం కావాలని ఐక్యరాజ్యసమితి గట్టిగా సూచిస్తోంది. ఈ భావనతోనే అభివృద్ధి వ్యూహాలకు రూపకల్పన చేశారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర పాలకులకు ప్రచారార్భాటమే తప్ప పేదరిక నిర్మూలల పట్ల చిత్తశుద్ధితో పనిచేయలేదు. అందుకే ప్రజలకు దానిపై ఆసక్తి కూడా క్రమంగా తగ్గుతూ వస్తోంది. బడ్జెట్ అంటే సంవత్సరానికి ఒక్క సారి ప్రభుత్వాలు చట్టసభల్లో ప్రవేశపెట్టే అధికారిక తంతుగా ప్రజలు భావించే స్థితి వచ్చిందంటే దానికి కారణం పాలకులు వాటిని వాస్తవ పరిస్థితులకు దూరం చేసి అంకెల గారడీగా మార్చడమే నని భావించవచ్చు. పేదల సంక్షేమానికి పెద్దపీట వేయడం, వ్యవసాయం దాని అనుబంధ రంగాలను జవజీవాలు సమకూర్చడం, కులవృత్తులకు ఆలంబన, గ్రామీణ సమాజాన్ని అభివృద్ధి కాముకమైనదిగా చూడడం మొదలైనఅన్నీ ఆర్థిక ప్రగతికి దోహదపడతాయి. పదేళ్లపాటు నిరాఘాటంగా పాలన చేసిన కాంగ్రెస్ దేశాన్ని, రాష్ట్రాలను సర్వనాశనం చేసింది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దిగజారింది. కుల వృత్తులకు ప్రాధాన్యం లేకుండా పోయింది. చిన్న నీటిపారుల రంగం వట్టిపోయింది. ప్రాజెక్టులు, మేఘమదనం పేరుతో ఉమ్మడి ఏపీని దోసుకు తిన్నారు. అయితే ఇలాంటి వారే ఇప్పుడు గగ్గోలు పెడుతున్నారు. గతంలో బడ్జెట్లో కేటాయింపులు ఘనంగా చూపించడం ఖర్చుల్లో కోతలు పెట్టడం ప్రభుత్వాలు ఘనకార్యాలుగా చెప్పుకున్నారు. బడ్జెట్లో తాయిలాలు ప్రకటించడం, భారాలు తర్వాత వేయడం కూడా మరో ఎత్తుగడ వేయడం కాంగ్రెస్ హయాంలో జరిగిందని చెప్పడానికి సందేహం అక్కర్లేదు. వార్షిక బడ్జెట్లో ఇలాంటి విన్యాసాలు అన్నిటిని గతంలో ప్రదర్శించారు. బడ్జెట్ అంకెలకు వాస్తవ ఖర్చులకు సంబంధం లేకుండా ప్రభుత్వ వ్యవహారాలు నడిచాయి. సామాజిక అభివృద్ధిని ఆర్థిక కోణంలోనే చూడలేము. పారిశ్రామిక అభివృద్ధి ఒక్కటే కొలమానం కాదు. సమాజ సంపూర్ణ వికాసమే అసలైన అభివృద్ధి అని గుర్తిస్తేనే ముందుకు సాగుతాం. గ్రామీణ శ్రామిక సమాజ శక్తి యుక్తులను సంపూర్ణంగా వినియోగంలోకి తేవడానికి బృహత్ ప్రయత్నం సాగడం ముఖ్యం. అభివృద్ధి ముసుగు తొడిగిన విదేశీ ఆర్థికవేత్తల సలహాలు, ఆధునికత పేర అడుక్కు తెచ్చుకున్న ఆర్థిక సమూనాలు కాదు మనకు కావలసింది. మన సమస్యలకు మన దేశీయ విధానాలలోనే పరిష్కారం సాధించాలన్న దృక్పథంతో ముందుకు సాగుతున్న తీరు ముదావహం. రైతులు, గొర్రెల పెంపకం దారులు, చేపలు పట్టేవారు, కంసాలి, కమ్మరి, వడ్రంగి వంటి విశ్వకర్మ వర్గీయులు, నేత, గీత పనివారు ఇలా సమస్త వృత్తుల సమాహారమే గ్రామీణ సమాజం. వీరందరికీ కులవృత్తులలో తరతరాలుగా పెంపొందించుకున్న అపారమైన నైపుణ్యం ఉంటుంది ఉన్నత విద్యావంతుడు కూడా వృత్తి నైపుణ్యం లో వీరికి సరిపోలేరు గ్రామీణ సమాజంలో అపారంగా ఉన్న మానవ వనరులను వృత్తి నైపుణ్యాన్ని తగు రీతిలో ఉపయోగం లోకి తేవడమే లక్ష్యమని గమనిస్తే తెలిసిపోతుంది ఓ రకంగా గతంలో కన్నా మేలైన కార్యక్రమాలు సాగుతున్నాయి ఇదంతా అభివృద్ధి నిర్మాణంలో భాగంగా సాగుతున్నదని గుర్తించాలి. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలలో అధికారంలో ఉన్న పార్టీలకు ఐక్యరాజ్యసమితి సూచనలు శిరోధార్యం కావాలి.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మార్కౌట్ ఇవ్వాలి

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి, మార్చి 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) అర్హులైన నిరుపేద లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మార్కవుట్ ఇవ్వాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్, విద్యుత్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అర్హులైన నిరుపేద లబ్ధిదారుల జాబితాల ప్రతిపాదనల మేరకు మంజూరు ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని, అట్టి నిర్మాణాలకు సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు మార్క్ అవుట్ ఇవ్వాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలను త్వరగా చేపట్టాలని, బేస్ మెట్ వరకు ఇంటి నిర్మాణాలు జరిగిన వాటి వివరాలు యాప్ లో అప్ లోడ్ చేయాలని, అట్టి వాటికి ప్రభుత్వం నుండి లక్ష రూపాయలు మొదటి విడతలో ప్రభుత్వం నుండి నిధులు లబ్ధిదారునికి విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకనూ ప్రారంభించని ఇండ్లను త్వరగా నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. లబ్ధిదారులను నిర్మాణాలకు ప్రోత్సహించాలని సూచించారు. ఇందిరమ్మ డేమో ఇళ్లను త్వరగా నిర్మాణాలు పూర్తిచేయాలని తెలిపారు. మండలాల వారీగా ఇంటి నిర్మాణాలపై పంచయతీకార్యదర్శులు, ఎంపీడీఓ లతో సమీక్షించారు. రెండు పడక గదుల నిర్మాణాల కాలనీల్లో నీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఆయా పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చందర్, హౌసింగ్ పి.డి. విజయపల్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, డిప్యూటీ ఈ ఈ లు, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ ఇల్లు నిర్మాణానికి భూమి కేటాయింపు



చిన్నకోడూరు, మార్చి 26, (తెలంగాణ పత్రిక): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు గత నెలలో ఐకేపీ ఆఫీస్ ఆవరణంలో వెనుక భాగంలో ప్రజలకు కనిపించకుండా నిర్మిస్తున్నారని అట్టి నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని సంబంధిత అధికారులు ఎంపీడీఓకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని, ఇట్టి విషయాన్నీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందని, అదేవిధంగా వారి ఆదేశాలతో ప్రజల సౌకర్యార్థం ప్రజలు సంచరించే ప్రదేశంలో నిర్మాణం చేపట్టాలని అందుకోసం దానికి సరి అయిన భూమి కేటాయించాలని సంబంధిత అధికారులు చిన్నకోడూరు తహసీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగిందని, వారు వెంటనే స్పందించి తహసీల్దార్ ఆఫీస్ ఎదురుగా ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు భూమి కేటాయించిన తహసీల్దార్ కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ నాయకులు నముండ్ల వినోద్, నక్క రాజు, కల్లూరి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రవచన శిరోమణి - బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు శిష్యుడు శ్రీనివాస్ గురువు గర్శకుర్తి గ్రామాన్ని మార్చేస్తాడా?

### మహాభారతం140 రోజుల ప్రవచనాలతో గర్శకుర్తిని భక్తులతో ముంచేస్తాడు అంటున్న జనం....



గంగాధర మండలం (తెలంగాణ పత్రిక మార్చి 26) గర్శకుర్తి గ్రామంలో మహాభారతం ప్రవచనాలు వింటున్న భక్తుల మాటలు గురువు ప్రవచనాలు మొదలుపెట్టి 25 రోజులు అవుతుంది కానీ ఇప్పటివరకు గర్శకుర్తి లో భక్తులు హృదయాలు నిండిపోయిన శ్రీనివాస గురువు ప్రవచనాలు వృత్తి ధర్మం నిర్వర్తిస్తూ, ప్రవృత్తి ఎంత బాగా నిర్వర్తించ వచ్చో శ్రీ చాగంటి కోటేశ్వర రావు గురువును మించిన శిష్యుడు అనిపించేలా గర్శకుర్తి ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా ప్రవచనాలు శ్రీనివాస గురు గారిని చూసి నేర్చుకోవచ్చు అంటే అతిశయోక్తి కాదు. ఆయన మాట్లాడితే వృద్ధులు,యువతీ యువకులు మైమరచిపోయి వొళ్ళంతా చెవులు కోసుకునేలా వింటారు. ఆయన పద్యంచదివితే శ్రవణాలలోఅమృతధార కురిసినట్టు ఉంటుంది. సనాతనధర్మం గురించి అలవోకగా చెబుతుంటే, ఆయన మాట తడబడగా విన్నవాళ్ళు లేరు. మార్కండే ఆలయంలో, సభలోనో మాట్లాడితే గ్రామంలో పెట్టిన మైకులకు వారి మాటలకు నీలమై పోతున్న భక్తులు, టీవీలు స్విచ్ ఆఫ్ చేసి మరియు చేనేత కార్మికులు సాంచెలు బంద్ చేసి వింటున్నా భక్తులు జనాలకి బయట ఎన్నిపనులున్నా ముగించుకొని సాయంత్రం 6:00 నుండి 9:00 వరకు వారు చెప్పే ప్రవచనాలు ఆఘమేఘాలమీద ఇంటికిచేరిపోయి, మనసునిండా హిందూ ధర్మం నింపుకొనేలా చెయ్యగల మహిమ ఆయన మాటలకే ఉంది. కేవలం మాటకి మనుషులు మారతారా? అంటే - ఆయన చెపితే మారతారు అంటున్నారు రామాయణం, భారతం, భాగవతం, తెలుగుభాషలో వివరించి చెప్పడం ఆయన పని అందుకే గురువుల అవసరం నేటికాలంలో చాలా ఉంది, అప్పుడే ప్రజలలో నేరప్రవృత్తి తగ్గుతుంది అని నొక్కి చెప్తున్నారు. అందుకే తనవంతుగా విస్తృతంగా ధర్మప్రచారం చేస్తున్నారు. ఇప్పటివరకూ ఆయన ప్రవచనములకు మా గర్శకుర్తిలో దేవుని రూపంలో వచ్చిన శ్రీనివాస గురువు గారికి మరియు వీరిని గ్రామానికి తెచ్చి మైకులు పెట్టి కష్టపడి నా ప్రతి ఒక్కరికి పేరుపేరునా రుణపడి ఉంటామని చెప్తున్న గ్రామ ప్రజలు

## 4వ రోజు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతం..



మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చ్26, (తెలంగాణ పత్రిక): నాలుగవ రోజున జరిగిన గణితం పరీక్ష మొత్తం 68 పరీక్షా కేంద్రాలలో జరిగిన గణితం పరీక్షకు 10420 జిల్లాలో విద్యార్థులకు గాను 10393 మంది విద్యార్థులు హాజరయ్యారని మిగతా 27 విద్యార్థులు హాజరు కాలేదన్నారు. పరీక్షా కేంద్రాలను అదనపు కలెక్టర్ నగేష్ కౌడిపల్లి నర్సాపూర్ మెదక్ జిల్లా స్థాయి పరిశీలకులు తూప్రాన్ మాసాయిపేట వెల్దుర్తి మనోరాబాద్ ఫ్లయింగ్ స్వాడ్ ఘనపూర్,మెదక్ అల్లా దుర్గ్ ప్రత్యేకత బృందాలు పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. నేటి పరీక్ష ప్రశాంతంగా జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ తెలిపారు.

## గంజాయి ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

### - తల్లిదండ్రుల కష్టాన్ని విద్యార్థిని విద్యార్థులు గుర్తుంచుకోవాలి - మనిషి మనుగడకు చదువు, సంస్కారం,క్రమశిక్షణ,పెద్దలను గురువులను గౌరవించడం చాలా ముఖ్యం - గజ్వేల్ సీఐ బానోతు సైదా



గజ్వేల్ టౌన్, మార్చి26,(తెలంగాణ పత్రిక):గంజాయి ఇతర మత్తు పదార్థాలకు యువత బానిసలు కావద్దని గజ్వేల్ సీఐ బానోతు సైదా అన్నారు. గజ్వేల్ - ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో సురభి దయాకర్ ఫార్మ కాలేజ్ లో సిఐ బానోతు సైదా మాట్లాడుతూ మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి,షీ టీమ్స్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీం ద్వారా ఎలా రక్షణ పొందవచ్చు,ర్యాగింగ్,ఇవ్టీజింగ్, పోక్సో,యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి,అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్,మాటలు నమ్మవద్దని,సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్తు అంతా మంచిగా ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సాధించాలని, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.చదువుకోవడం వల్ల భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని, పిల్లలను చదివించడానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని,సామాజిక రుగ్మతల గురించి చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు.విద్యార్థి దశ చాలా కీలకమని, ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదు సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు.డ్రగ్స్ కిడ్స్ గురించి తెలియపరచి ఎవరైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు తీసుకుంటే వారి యొక్క రక్తంలో,యూరిన్లో ఐదు నుంచి ఏడు రోజులు దాని ప్రభావం ఉంటుందని,ఈ డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షించి నిర్ధారణ చేసిన తర్వాత కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఎవరైనా గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలు సేవించమని,సేవించే వారి సమాచారం పోలీసులకు తెలుపుదామని ప్రతిజ్ఞ చేయించారు.మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే కళాశాలలో ఏర్పాటుచేసిన షీ టీం బాక్స్ లో చీటీ రాసి వేయాలని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటరమణ,గజ్వేల్ షీ టీం బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కుటుంబానికి ఆపన్న హస్తం



కొండపాక, మార్చి 26,(తెలంగాణ పత్రిక): తమతో చదువుకున్న మిత్రుడు అకాల మరణం చెందడంతో తోటి మిత్రులు అతని కుటుంబానికి ఆర్థికంగా చేయూతనందించారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామానికి చెందిన పిల్లి రాజనరసింహ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అతని పదవి తరగతి 2007-2008 బ్యాచ్ కు సంబదించిన మిత్రులు బుధవారం అతని కుటుంబాన్ని పరామర్శించి రూ.21,300 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుని కుటుంబం నీరుపేదది కావడంతో దాతలు సహాయం చేయాలని తోటి మిత్రులు కోరారు.

## పెద్దిరాజు పెద్దమ్మ వార్షికోత్సవంలో పాల్గొన్న బండారి గంగాధర్ ...

మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చు 26, (తెలంగాణ పత్రిక),మెదక్ జిల్లా శివంపేట్ మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పెద్దిరాజు పెద్దమ్మ మొదటి వార్షికోత్సవం సందర్భంగా మూడవరోజు అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి గంగాధర్ అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి పెద్దమ్మ తల్లి ఆశీస్సులు మాపై గ్రామ ప్రజల పైన కూడా ఉండాలని కోరుకున్నామన్నారు. అదేవిధంగా ఆ యొక్క పెద్దమ్మ తల్లి అన్నదాన కార్యక్రమానికి తన వంతు సహాయంగా 100 కిలోల సన్న బియ్యాన్ని అందజేయడం జరిగింది. ముదిరాజ్ సంఘంఅధ్యక్షులుసభ్యులు వచ్చినటువంటి ముఖ్య అతిథులకు గౌరవంగా శాలువతో సన్మానం సన్మానించారు . ఈ కార్యక్రమంలో శివంపేట మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్ బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్ మన్నే శ్రీనివాస్ బండారి ముత్యాలు బండారి శ్రీనివాస్ బి జి ఆర్ యువ కిరీటం బండారి సాయి కిరణ్ గాండ్ల దాసు పెద్దపులి వినయ్ పిల్లి మణికంఠ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





## పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ నాయకులు అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపం



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 26 నేరేడుచర్ల మున్సిపాలిటీ పట్టణ కేంద్రం నందు పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ నాయకులు అకాల మరణం పట్ల ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసిన పిదప హుజుర్నగర్ నియోజకవర్గ బి ఆర్ యస్ నాయకులు రాపోలు నవీన్ కుమార్ మాట్లాడుతూ క్రైస్తవ సమాజం కొరకు అలుపెరుగని పోరాటం చేసిన దైవజనుడు ప్రవీణ్ పగడాల మరణ వార్త వినగానే హృదయంలో చాలా బాధ కలిగింది ఎందుకంటే తెలుగు రెండు రాష్ట్రాలలో క్రైస్తవ సమాజం మరియు దైవ సేవకుల పక్షమున నిలబడి పోరాడిన గొప్ప యోధుడు దేవుడు తనకు ఇచ్చిన వాక్చాతుర్యంతో అనేక టీవీ ఛానల్లో మరియు యూట్యూబ్ ఛానల్ లో క్రైస్తవుల పక్షాన డిబేట్ లో పోరాడిన గొప్ప యోధుడు అనీ ఆయన మరణించడం తెలుగు రెండు రాష్ట్రాల క్రైస్తవ ప్రజలకు దైవ సేవకులకు తీరనిలోటు అనీ అన్నారు. అదేవిదంగా యాక్సిడెంట్ మరణం పట్ల పలు అనుమానాలు, అతనిని హత్య చేశారనే భావన కలుగుతుందని ఆంధ్రప్రదేశ్పోలీసు వారు సమగ్ర విచారణ జరిపి కుటుంబానికి న్యాయం చేయాలనీ డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో పాస్టర్ గుడిమాటి సుధాకర్ రావు, క్రైస్తవ నాయకులు బచ్చులకూరి శ్రీనివాస్, యూపీఏ ఫెలోషిప్ అధ్యక్షులు ఆర్ డానియల్ మరియు ఎం సురేష్ ధర్మయ్య పొలకట్ల రాజ్ కుమార్ సత్యానందం పేతురు ప్రభు కిరణ్ ఇమ్మానుయేల్ హానోకు సుధాకర్. శ్రీనివాస్ గిద్యోను ఎలిజిబెత్ మరియు తదితరులు హాజరైనారు.

## అంగన్వాడీ కేంద్రంను ఆకస్మిక తనిఖీ:సిడిపివో హేమ భార్గవి...



మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 26, (తెలంగాణ పత్రిక), మెదక్ జిల్లానర్సాపూర్ పట్టణంలోని ఎస్ఎల్ఆర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రాన్ని సిడిపివో హేమ భార్గవి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలోని రికార్డులను పరిశీలించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలోని ప్రీస్కూల్ కార్యక్రమాలను పరిశీలించి పరిసరాల పరిశుభ్రత మరియు ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలు తల్లులతో పాటు భోజనాన్ని భోజనం చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ఆరోగ్య లక్ష్మి భోజనం మెనూ ప్రకారం వండాలని టీచర్ కి సూచించారు. అంగన్వాడి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని సూచించారు.

## ఘనంగా శ్రీభ్రమరాంబికా మల్లికార్జున స్వామి వార్షికోత్సవ వేడుకలు



వెల్దుర్తి, మార్చి 26, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం బస్వాపూర్ గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీభ్రమరాంబికా మల్లికార్జున స్వామి దేవాలయంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామివారి 48వ వార్షికోత్సవం పురస్కరించుకొని బుధవారం ఆలయ ప్రాంగణంలో గణపతి హెూమం, పుణ్యావహచణం, అఖండ దీపారాధన, కంకణ ధారణ కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం స్వామివారికి ఘటాభిషేకం, స్వామివారి కల్యాణ మహెూత్సవం, పల్లకి సేవ, బోనాల ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ పూజారి బసప్ప పంతులు, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ తలారి మల్లేష్ తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని సూచించారు.

## తైబజార్ ను సొంతం చేసుకున్న దండం ఆదర్శ్



వెల్దుర్తి, మార్చి 26, (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం తైబజార్ వేలంపాటను నిర్వహించారు. గ్రామ ప్రత్యేక అధికారి తహసిల్దార్ కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన తైబజార్ వేలంపాటలో పలువురు వ్యాపారస్తులు పాల్గొన్నారు. 2025- 26 సంవత్సరానికి గాను రూ.10 లక్షల 67 వేలకు దండం ఆదర్శ్ అనే వ్యక్తి తైబజార్ ను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బలరాంరెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల కొరతతో కుంటు పడిన పాలన

మండల తహశీల్దార్ కార్యాలయంలో పనులు ఎక్కడికక్కడే నిలుస్తున్నాయని కాగితాలకే పరిమితం కానీ కార్యరూపం దాల్చాలంటే రోజులు గడుస్తున్నాయి మండలంలోని రైతులు, ప్రజలు తమ అక్కడి నిమిత్తం, ప్రభుత్వ సంక్షేమ పథకాల కు దరఖాస్తు చేసుకోవాలంటే కుల ఆదాయ ధ్రువీకరణ పత్రం తప్పనిసరి జతపరచాలని ప్రభుత్వ నిబంధన. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగులకు ఉపాధి కల్పింలనే లక్ష్యంతో కొద్ది మంది సిబ్బందితో తమకు అధిక పని భారం అవుతుందని అంటున్నారు అధికార యంత్రాంగం . మండలంలోని 20 గ్రామ పంచాయతీల సంబంధించి ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, పౌతి విరాసత్, కళ్యాణ లక్ష్మి, ఇతర ఏ పనికి సంబంధించిన దరఖాస్తు చేసుకుంటే రోజుల తరబడి తహా శీల్దార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగెల తిరిగిన తమ పని కావడం లేదంటూ మండల ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా జిల్లాకు మారుమూల మండలమైన గుండాల మండలానికి పూర్తిస్థాయి అధికారులను కేటాయించి తమ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు. మండల తహశీల్దార్ కార్యాలయంలో సరిపడా అధికారులు మరియు సిబ్బంది లేక కుప్పలు తెప్పలుగా పడి ఉన్న ఫైల్స్, కుంటుబడిన పాలన విభాగం ఇకనైనా అధికారులను కేటాయించాలి.

రావుల మల్లేష్. బిజెపి మండల అధ్యక్షులు గుండాల .



## సూర్యాపేట జిల్లాకు

# బొమ్మగాని ధర్మ భిక్షం పేరు పెట్టాలి

### బీసీ హక్కుల సాధన సమితి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 26తెలంగాణ చరిత్ర పురుషుడు, సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మం బిక్షం పేరును ఈ జిల్లాకు పెట్టాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల కేంద్రంలో బొమ్మ గాని ధర్మం భిక్షం 14వ వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ..... నాటి తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగాన నిలవడమే కాకుండా ఆ తరువాత సూర్యాపేట కేంద్రంగా బడుగు బలహీన వర్గాల వారి పిల్లల కోసం అలాగే అగ్రవర్ణాల్లో ఉన్న నిరుపేదల పిల్లల కోసం హాస్టల్ ఏర్పాటు చేసి తన దగ్గర చిల్లి గవ్వలేకపోయినా విరాళాల రూపంలో నిధులు సేకరించి హాస్టలు నిర్వహించిన ఘన చరిత్ర ధర్మం బిక్షం ది అని వరుసగా మూడుసార్లు మొదటిసారి సూర్యాపేట నుంచి రెండవసారి నకిరేకల్ నుంచి మూడవసారి నల్గొండ నుంచి వివిధ ప్రాంతాలనుంచి శాసనసభ్యుడిగా గెలిచిన అరుదైన రికార్డు ధర్మం ది అని ఆయన గుర్తు చేశారు. రెండుసార్లు నల్లగొండ పార్లమెంటు సభ్యులుగా ప్రజా సమస్యలను రైతాంగ సమస్యలను పార్లమెంటులో వినిపించారని రెండవ పర్యాయం 570 మంది అభ్యర్థులతో పోటీపడి ఘన విజయం సాధించిన మహత్తర



చరిత్ర ధర్మ బిక్షానిది అని ఆయన గుర్తు చేశారు.. గీత పనివారాల హక్కుల కోసం,,ఈనాడు గీత కార్మికులు అనుభవిస్తున్న ప్రమాద బీమా సౌకర్యం ఆయన పోరాటం వలన సాధించబడ్డదని గీత కార్మికుల పెన్షన్లు కల్లు నుంచి నీరా తయారు చేయాలని వృత్తిని పరిశ్రమగా గుర్తించాలని ఆయన చేసిన సేవలు నేడు గీత కార్మికులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ టిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకల రాజు శ్రీను చామకూరి వీరయ్య గౌడ్ ముత్యాల భాస్కర్ బెల్లంకొండ గోవిందు గౌడ్ కొమ్రరాజు వెంకట్ దోరేపల్లి వెంకటేశ్వర్లు బత్తిని శ్రీనివాస్ మొగరాల ఉదయ్, యరమాద శేఖర్, బొల్లేపల్లి శ్రీనివాస్ ఆకుల జగతయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వ వసు నామ తెలుగు

# నూతన సంవత్సర పంచాంగం విష్కరణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 26శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో భువనగిరి పట్టణ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు కప్పగంతుల నాగరాజు శర్మ ఆధ్వర్యంలో శ్రీ విశ్వ వసు నామ తెలుగు నూతన సంవత్సర పంచాంగం ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు పోచంపల్లి రమణారావు మాట్లాడుతూ..హిందువుల కాల పరిమాణ తెలియజేసేదే ఈ పంచాంగం అని అన్నారుఉగాది పండుగ తరువాత వచ్చే వర్షాకాలంలో వర్షాలు పడే కాల విధానాన్ని తెలియ చేసి పాడిపంటలు హిందువుల పండుగ కార్యక్రమాలు తెలియజేసి మానవుని రోజువారి దినచర్య పంచాంగం పై ఆధారపడి ఉందని అన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల విశ్వేశ్వరరావు జిల్లా అధ్యక్షులు ఆకారపు రమేష్ గౌరవ సలహాదారులు పల్లెం కృష్ణమూర్తి దానం రామేశ్వరరావు మధు రావు శ్యాంసుందర్రావు మణిశర్మ పాదరాజు ఉమా శంకర్,పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు, సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షులు దేవరకొండ నరసింహ చారి,పట్టణ ఉపాధ్యక్షులు రామగిరి కోటేశ్వర్ శర్మ నారాయణ మణికంఠ శర్మ,కార్యవర్గ సభ్యులు కప్పగంతుల ప్రవీణ్ శర్మ సజ్జల రామకృష్ణ శర్మ పుట్టపాక భీష్మ శర్మ వేణు శర్మ నరేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అప్సర హత్య కేసు..

# రంగారెడ్డి జిల్లా కోర్టు సంచలన తీర్పు

(తెలంగాణ పత్రిక) నల్గొండ జిల్లా మార్చి 26నగరంలోని సరూర్‌నగర్ కు చెందిన అప్సర (30) హత్య కేసు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం విదితమే. ప్రేమ పేరుతో యువతిని వలలో వేసుకున్న పూజారి సాయికృష్ణ (36) పెళ్లి చేసుకోవాలని అడిగినందుకు అప్సరను అతి కిరాతంగా హతమార్చాడు. ఈ మేరకు కేసులో పోలీసులు సమర్పించిన సాక్ష్యాధారాలను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా కోర్టు ఇవాళ నిందితుడు సాయికృష్ణ కు జీవిత ఖైదు విధిస్తూ తుది తీర్పును వెలువరించింది. అదేవిధంగా సాక్ష్యాలు తారుమారు చేసినందుకు మరో ఏడేళ్ల పాటు అదనపు జైలు శిక్ష విధించింది. అప్సర కుటుంబానికి రూ.10 లక్షలు చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశాలు జారీ చేశారు. కాగా, తమిళనాడు రాష్ట్రానికి చెందిన చెందిన అప్సర డిగ్రీ పూర్తి చేసి నటన, మోడలింగ్‌పై ఆసక్తితో పలు తమిళ చిత్రాల్లో నటించింది. అయితే, మూవీల్లో అవకాశాల కోసం ఆమె 2022 ఏప్రిల్‌లో తల్లితో కలిసి హైదరాబాద్ కు వచ్చింది. కాశీ లోని తండ్రి ఓ ఆశ్రమంలో పనిచేస్తుండగా.. తల్లి, కూతురు సూరూర్‌నగర్ లోని ఓ ఇంట్లో అద్దెకు ఉంటున్నారు. ఓ రోజు బంగారు మైసమ్మ ఆలయానికి వెళ్లిన అప్సరకు అక్కడ పూజారి, వివాహితుడు సాయికృష్ణ తో పరిచయం ఏర్పడింది. కొన్నాళ్లకు వారి పరిచయం కాస్త వివాహేతర సంబంధానికి దారి తీసింది. ఈ క్రమంలోనే తనను వివాహం



చేసుకోవాలని సాయికృష్ణపై అప్సర ఒత్తిడి తీసుకొచ్చింది. ఒకవేళ పెళ్లి చేసుకోకపోతే ఇద్దరి మధ్య ఉన్న రిలేషన్‌ను బయటపెడతానంటూ బెదిరించింది. అయితే, విషయం ఎక్కడ బయటకు పొక్కుతుందనే భయపడిన సాయికృష్ణ, అప్సరను ఎలాగైనా అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు. 2023 జూన్ నెలలో కోయంబత్తూరు వెళ్తున్నామని తన కారులో అప్సరను తీసుకెళ్లిన సాయికృష్ణ హైదరాబాద్ శివారు ప్రాంతంలోకి వెళ్లగానే.. అక్కడే హతమార్చి మృతదేహాన్ని సరూర్‌నగర్‌లోని తన ఇంటి సమీపంలో ఉన్న డ్రైనేజీలో పూడ్చిపెట్టాడు.

## ఆరోగ్య సమస్యలు రాకుండా

# మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 26:ఆరోగ్య సమస్యలు రాకుండా మహిళలు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.బుధవారం ఆమె నల్గొండ జిల్లా, చింతపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఎప్పటిలాగే ఓపి రిజిస్టర్ ,సిబ్బంది హాజరు రిజిస్టర్ ,ఇన్ పేషెంట్లు, ఔట్ పేషెంట్లు, మందులు,ఇతర స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించారు.బుధవారం ఓపి పేషంట్ల వివరాలను డాక్టర్ శ్రీదేవితో అడిగి తెలుసుకున్నారు. కాగా బుధవారం చింతపల్లి పి హెచ్ సి కి 84 మంది రోగులు రాగ, కొంతమంది ఇన్ పేషెంట్లు, అవుట్ పేషంట్లతో జిల్లా కలెక్టర్ మాట్లాడి వారి ద్వారా వివరాలను కనుక్కున్నారు.ఆసుపత్రి ఏ సమస్యతో వచ్చారని? ఏ జబ్బుతో బాధపడుతున్నారని అడిగి తెలుసుకున్నారు.గర్భిణీ స్త్రీలకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కెనాన్ ద్వారా అందిస్తున్న సేవలను డాక్టర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. పీ హెచ్ సిలో కాన్పుల వివరాలను అడిగి తెలుసుకున్నారు .మహిళలు ఆరోగ్యంగా ఉండేందుకు మంచి ఆహారాన్ని తీసుకోవాలని అప్పుడే ఆరోగ్యంగా ఉంటారని అన్నారు.అలాగే గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వారితో పాటు, వారి పిల్లలు బాగుంటారని తెలిపారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని తనిఖీ చేసి పిల్లలతో ముఖాముఖి మాట్లాడారు.తరగతి గదిలోకి వెళ్లి వారి విద్యా సామర్థ్యాలను తెలుసుకున్నారు.పాఠశాల కిచెన్ గది బాగా లేకపోవడం, రూఫ్ సరిగా లేకపోవడంతో డిఇఓ తో మాట్లాడి వెంటనే వాటిని బాగు చేయించాలని నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.ఆ తర్వాత ఎంపీడీవో కార్యాలయంలో మండలంలో తాగునీటి సరఫరా, తదితర అంశాలపై దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తహసిల్దార్, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు, తదితరులతో మాట్లాడారు.తాగు నీటి ఎలా ఉందని ఏఈ ని అడిగి తెలుసుకున్నారు.హరిజనాపురంలో వాటర్ ట్యాంకు పాతబడిపోయిందని, కుర్మపల్లి, కురుమేడ్ గేట్ల వద్ద సమస్య ఉండగా, ఇది వరకే డిఎంఎఫ్టి ద్వారా జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేశారని ,పనులు మొదలు పెడుతున్నామని ఏఈ చెప్పారు. హరిజనపురంలో కొత్త వాటర్ ట్యాంకు మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. అంతేకాక అప్పటివరకు నీటి ఇబ్బందులు లేకుండా కొత్త బోర్ వేసుకునేందుకు కలెక్టర్ అనుమతించారు.జిల్లా కలెక్టర్ వెంట ఆర్డీవో రమణారెడ్డి ,తహసిల్దార్ రమాకాంత్ శర్మ, మిషన్ భగీరథ ఏ ఈ తదితరులు ఉన్నారు.



## చలివేంద్రం ప్రయాణికులకు ఎంతోఉపయోగం:డిపో మేనేజర్ పవన్



గజ్వేల్ టౌన్, మార్చి 26,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ – ప్రజ్ఞాపూర్ బస్ స్టాప్ వద్ద బుధవారం వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ బస్ డిపో మేనేజర్ పవన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవకు ప్రతిరూపం ఆర్యవైశ్యులని, ప్రజల దాహార్తి తీర్చడంలో చలివేంద్రాలు ఉపయోగ పడతాయని, ప్రజ్ఞాపూర్ బస్ డిపో వద్ద చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని, వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గజ్వేల్ –ప్రజ్ఞాపూర్ అధ్యక్షులు జగ్గయ్యగారి శేఖర్, నాచారం దేవస్థానం మాజీ డైరెక్టర్ నంగూనూరి సత్యనారాయణ, సిద్ధి బిక్షపతి, అత్తెల్లి లక్ష్మయ్య, భద్రయ్య, ఎర్రం శ్రీనివాస్, గంగిశెట్టి వెంకటేశం ఉమేష్,కైలాస ప్రశాంత్, కాశీనాథ్, ఉప్పల కృష్ణమూర్తి, రమేష్, కాశీనాథ్, భాస్కర్, మహేందర్, సిరిపురం సత్యనారాయణ,బుద్ధ శంకరయ్య సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ ఎగ్జామ్ సరిగ్గా రాయలేదని విద్యార్థిని ఆత్మహత్య



(తెలంగాణ పత్రిక) నల్గొండ జిల్లా, మార్చి 26 నల్గొండ జిల్లా కట్టంగూర్ కు చెందిన విద్యార్థిని పూజిత భార్గవి (15) సోమవారం జరిగిన ఇంగ్లిష్ ఎగ్జామ్ సరిగ్గా రాయలేదని మనస్తాపానికి గురైంది,దీంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడింది.

## రాజపేట తహసిల్దార్ గా అనిత బాధ్యతల స్వీకరణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 26 : రాజపేట మండల తహసిల్దార్ గా సీసీఎల్ నుండి బదిలీపై వచ్చిన అనిత బుధవారం బాధ్యతల స్వీకరించారు.గత నెల 15వ,తేదీన విధులు నిర్వర్తిస్తున్న దామోదర్ నకిలీ ఏసీబీ వారు బెదిరించగా వారికి 2,80,000 రూపాయలు ఆన్లైన్లో దామోదర్ కుమారుని ద్వారా పంపి బంగపడి, ఆరోపణలు ఎదుర్కోగా 18వ,తేదీ సీసీఎల్ కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి.దీంతో ఫిబ్రవరి 19వ, తేదీ నుండి రాజపేట తహసిల్దార్ ఫుల్ అడిషనల్ చార్జిగా నాయబ్ తహసిల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి వ్యవహరిస్తున్నారు.సీసీఎల్ నుండి బదిలీపై వచ్చిన అనిత బుధవారం రాజపేట తహసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు.

## కీర్తిశేషులు బద్దం భగవంతు రెడ్డిదిశదినకర్మలో పాల్గొన్న మండల నాయకులు, ప్రముఖులు,అభిమానులు.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 26. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సంఘం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం సంజీవరెడ్డి వారి తండ్రిగారు ఇటీవల పరమపదించినారు. ఈరోజు వారి దశదినకర్మను ఫంక్షన్ హాల్ లో వారి కుటుంబ సభ్యులు కలసి ఏర్పాటు చేసినారు,ఈ కార్యక్రమానికి మండల నాయకులు బంధుమిత్రులు అభిమానులు ప్రముఖులు, గ్రామ ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు,అధిక సంఖ్యలో పాల్గొని కీర్తిశేషులు బద్దం భగవంతు రెడ్డి చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.

## పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణజరిపించాలి

గరిడేపల్లి తెలంగాణ పత్రిక 26:గరిడేపల్లి మండల కేంద్రంలో హుజూర్నగర్ నియోజకవర్గ చేయూత పాస్టర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పగడాల ప్రవీణ్ మృతి పట్ల బుధవారం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా పాస్టర్ ప్రవీణ్ మృతి పట్ల సమగ్ర విచారణ జరిపించి వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు ఒక గొప్ప దైవజనుని కోల్పోయామని విభ్రాంతి వ్యక్తం చేశారు దైవ సేవకులకు రక్షణ కల్పించాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గం చైర్మన్ . కృపదానం. హుజూర్నగర్ నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్. రాపోల ఫిలిప్ . హుజూర్నగర్ నియోజకవర్గ. గౌరవ అధ్యక్షులుఉదయ బాబు . హుజూర్నగర్ నియోజకవర్గ సలహాదారులు %జ%. లాజర్ హుజూర్నగర్ నియోజకవర్గ ట్రెజరర్. యోహాను. గరిడేపల్లి మండలం . గౌరవ సలహాదారులు ఐజాక్ న్యూటన్ మరియు. మాజీ ఎంపీటీసీ రామ్ సైదులు . గుగులోతు రవి నాయక్ మరియు మండల దైవ సేవకులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించిన డీఈఓ కందుల సత్యనారాయణ

### గణిత పరీక్షకు 8620 మంది హాజరైనట్లు చెప్పిన డీఈవో



యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 26 రాజపేట మండలంలోని మూడు ఎస్ఎస్సి పరీక్షా కేంద్రాలను బుధవారం జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రాజపేటలోని బాలుర,బాలికల ఉన్నత పాఠశాలల ,రఘునాథపురంలోని పరీక్షా కేంద్రాలను ఆయన సందర్శించి పరిసరాల పరిస్థితులను పరీక్షల నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఎంఈఓ చందా రమేష్ ద్వారా హాజరు వివరాలను,కేంద్రాలలో విద్యార్థుల సంఖ్యను పరిస్థితులను అడిగి తెలుసుకుని అభినందించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా రాజపేట మండలంలోని మూడు కేంద్రాలలో పరీక్షలు కొనసాగడం పట్ల ఆయా పాఠశాలల పరీక్షల చీఫ్ సూపర్డెంట్,డిపార్ట్మెంట్ ఆఫీసర్లను అభినందించారు. డిఈఓ వెంట ఎంఈఓ చందా రమేష్ ఉన్నారు. ఆయా పరీక్షా కేంద్రాలలో రాజపేట బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్షల చీఫ్ సూపర్డెంట్ ఎం. శశికుమార్,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ ఎస్. విజయలక్ష్మి, బాలికల ఉన్నత పాఠశాలలో పరీక్షల చీఫ్ సూపర్డెంట్ కే. మనోజ్ కుమార్, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ బి. వసంత, రఘునాథపురం ఉన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రంలో పరీక్షల చీఫ్ సూపర్డెంట్ జి. కోటిరెడ్డి,డిపార్ట్మెంటల్ ఆఫీసర్ జె. ప్రభాకర్ లు వున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో నాల్గవ రోజు గణిత పరీక్ష ప్రశాంత వాతావరణంలో జరిగిందని, తాను ఆలేరు,రాజపేట మండలాలలోని ఆరు పరీక్షా కేంద్రాలను సందర్శించగా జిల్లాలోని 20 పరీక్ష కేంద్రాలను ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం సందర్శించినట్లు చెప్పారు. మొత్తం 8632 మంది విద్యార్థులకు గాను 8620 మంది విద్యార్థులు గణిత పరీక్ష రాసినట్లు చెప్పారు. ఎలాంటి అవకతవకలు లేకుండా అన్ని పరీక్షా కేంద్రాలలో పరీక్షలు కొనసాగినట్లు చెప్పారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం పై సి.బి.ఐ. విచారణ జరపాలి

### - దోషులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి- బిషప్ సాల్మన్ రాజు, రెవ. హాజర్య మిట్టగడప- అధ్యక్షులు ఇరుగు సంసోన్, ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్- తెలంగాణా రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26 (తెలంగాణ పత్రిక ) : సూర్యాపేట మన్నా చర్చ్ లో సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు పాస్టర్ ఇంజమూరి గాబ్రియేల్ అధ్యక్షణ జరిగిన పాస్టర్స్ సమావేశంలో గౌరవ అధ్యక్షులు బిషప్ సాల్మన్ రాజు,రెవ. హాజర్య మిట్టగడప , తెలంగాణా రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఇరుగు సంసోన్, ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలుపుతూ తేది 25 మంగళవారం రోజు ఉదయ కాలంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ నాయకులను విజయవాడ రాజమండ్రి హైవే ప్రక్కన హత్య చేసి యాక్సిడెంట్ గా చిత్రికరించిన ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షంచాలని, లేదా సుప్రీంమ్ కోర్టు కు వెళ్లి న్యాయపోరాటం చేస్తామని,ఈ కేసు పై ఇప్పటికి అధికారులు స్పందించక పోవడం పట్ల, పలు అనుమానాలురేకేతుతున్నాయని,వెంటనే ఈ కేసును సి.బి. ఐ.విచారణ చెపట్టాలని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్, హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు రెవ. మేసా దేవసహాయం లు మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల క్రైస్తవ సమాజం కొరకు అలుపెరుగని పోరాటం చేసిన దైవజనుడనీ, వారి మరణ వార్త వినగానే హృదయంలో చాలా బాధ కలిగిందనీ తెలుగు రెండు రాష్ట్రాలలో క్రైస్తవ సమాజం దైవ సేవకుల పక్షమున నిలబడి పోరాడిన గొప్ప యోధుడు దేవుడు తనకు ఇచ్చిన వాక్చాతుర్యంతో అనేక టీవీ ఛానల్లో మరియు యూట్యూబ్ ఛానల్ లో క్రైస్తవుల పక్షాన డిబేట్ లో సత్యం గూర్చి పోరాడిన గొప్ప యోధుడు అనీ ,ఇది యాక్సిడెంట్ మరణం కాదని, అతనిని హత్య చేశారానీ వెంటనే ఆంధ్రప్రదేశ్ పోలీసు వారు సమగ్ర విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలనీ డిమాండ్ చేస్తూన్నామని అన్నారు. ఈ కార్యక్రమం లో పాస్టర్ బొక్క ఏలీయా రాజు, బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్, తలకప్పల దయాకర్, ఉటుకూరి రాజు, పంది మార్క్, బోడ లూకా, రమేష్, యహెూన్ తదితరులు పాల్గొన్నారు

## లైట్ మోటార్ వెహికిల్ డ్రైవర్లకు రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా నిలిచారు

### - లైట్ మోటార్ వెహికిల్ డ్రైవర్లు క్రమశిక్షణతో పనిచేయాలి- పోలీసు వారి సూచనలు పాటించాలి- మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి





సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26(తెలంగాణ పత్రిక):లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్లు క్రమశిక్షణతో వాహనాలు నడిపి ప్రయాణీకులను క్షేమంగా గమ్య స్థానానికి చేర్చాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమానికి విచ్చేసి మాట్లాడుతూ నలభై సంవత్సరాల నుండి లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్లకు మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఎల్లవేళలా అండగా నిలిచిరాని,

డ్రైవర్లంటె దామోదర్ రెడ్డి కి ఎనలేని ప్రేమ అని అన్నారు. బస్టాండ్ దగ్గర డ్రైవర్లకు అడ్డా ఏర్పాటు చేయడానికి రాంరెడ్డి దామోదర్ రెడ్డి,రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి సహకారం అందించారని,కాబట్టి ఎటువంటి ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా డ్రైవర్లు క్రమశిక్షణ పాటించాలని అన్నారు. మోటర్ వెహికిల్ ఓనర్లు ఎన్నో కష్టాలు పడి వాహనాలు కొనుగోలు చేసి నడిపిస్తున్నారని, వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా వుంటుందని, వారి ఎటువంటి సమస్యలు వచ్చినా తమ సహకారం వుంటుందని పోలీసు శాఖ వారి నియమనిబంధనలు పాటించాలని అన్నారు. క్యాబ్ డ్రైవర్లు అందరూ ఐఎన్ టియుసి సభ్యత్వం తీసుకోవాలని, ఆటో డ్రైవర్లు కూడ ఐఎన్ టియుసి సభ్యత్వం తీసుకునే విధంగా పనిచేయాలని అన్నారు. కొత్త బస్టాండ్ వద్ద ఆటో స్టాండ్ ను ఏర్పాటు చేయడానికి డిపో మేనేజర్ తో మాట్లాడినట్లు చెప్పారు. అంతకుముందు లైట్ మోటర్ వెహికిల్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డిని ఘనంగా సన్మానించారు. సూర్యాపేట పట్టణంలోని వైట్ హౌస్ నుండి కొప్పుల వేణారెడ్డిని ఊరేగింపుగా భారీ ర్యాలితో మోటర్ వెహికిల్ డ్రైవర్లు పెద్దసంఖ్యలో బాణాసంచా కాల్చుతూ కుడకుడ రోడ్ మీదుగా కొత్తబస్టాండు వరకు ఊరేగింపుగా తీసుకొని వచ్చారు.

ఈ సందర్భంగా దారిపొడుగునా కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్దసంఖ్యలో కొప్పుల వేణారెడ్డికి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా స్థానిక మాజీ కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్ మాట్లాడుతూ కొత్త బస్టాండ్ అడ్డకు పునర్జన్మ ఇచ్చింది రాంరెడ్డి దామోదర్ రెడ్డి అని చెప్పారు. ఐదు లక్షల విలువ చేసే రోడ్డు వేయమని చెబితే గత ప్రభుత్వంలో నిధులు లేవని అన్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత వెంటనే ఐదు లక్షలు మంజూరు చేయగా బాక్స్ కాలువ నిర్మాణం వెంటనే జరిగిందని, మన ప్రజా ప్రభుత్వంలో పనులు వెంటనే జరుగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అలి,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, నియోజకవర్గ యువజన అధ్యక్షుడు జావీద్ బేగ్, మాజీ కౌన్సిలర్లు వేములకొండ పద్మ, గుణగంటి వంశి, తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, పట్టణ ఓబీసీ సెల్ అధ్యక్షుడు రావుల రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ పచ్చిపాల వెంకన్న, ఆలేటి మాణిక్యం, పందిరి మల్లేష్ , డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెరుమాళ్ల ప్రవీణ్, మాజీ అధ్యక్షులు షేక్ సిద్దిక్, కోశాధికారి షారుక్, జిల్లా ఐఎన్ టియుసి అధ్యక్షులు కాసాని పాపన్న, కప్పల ఉపేందర్, మొండికత్తి వెంకన్న, ఫణి తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం మార్గదర్శకాలు జారీ

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 26(తెలంగాణ పత్రిక ):రాష్ట్రంలో ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీ, ఆర్థికంగా వె నుకబడిన వర్గాల (ఇబిసి) యువతకు రా జీవ్ యువ వికాసం పథకం కింద స్వ యం ఉపాధి రుణాలు మంజూరు చేసేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చే సింది. ఈ పథకంలో భాగంగా రాష్ట్రంలో ని నిరుద్యోగ యువతకు రూ. 4 లక్షల వ రకు ప్రభుత్వం రుణాలు ఇవ్వనున్నది. రూ. 6వేల కోట్లతో రాజీవ్ యువ వికా సం పథకం ప్రారంభం కాగా.. ఈనెల 17వ తేదీన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రి య ప్రారంభమైంది. దరఖాస్తుల స్వీకరణ కు ఏప్రిల్ 5 చివరి తేదీ. ఈ పథకం ద్వా రా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారు. చిరు వ్యా పారాలు చేసుకునే వారికి ప్రభుత్వం ప్ర త్యేకంగా రూ. 50 వేల రుణాన్ని అందిస్తుంది. వీరు ఒక్క రూపాయి కూడా తిరిగి కట్టాల్సిన పని లేదు.

అలాంటి వ్యాపారులకు నూరుశాతం రాయితీతో రుణాలను మంజూరు చేయనున్నది. అలాగే మైనర్ ఇరిగేషన్‌కు 100 శాతం రాయితీతో ప్రభుత్వం రుణాలు ఇవ్వనున్నది. అలాగే రూ. లక్ష లోపు రుణం తీసుకుంటే 90 వేలు (10 శాతం) రాయితీ ఉంటుంది. రూ. లక్షల నుంచి రూ. 2 లక్షల లోపు లోన్ తీసుకుంటే రూ. 60 వేలు (20 శాతం) రాయితీ, రూ. 2 లక్షల నుంచి రూ. 4 లక్షల వరకు రుణం తీసుకుంటే (70 శాతం) రాయితీ ఉంటుంది. వీరు అర్హులురాజీవ్ యువ వికాసం పథకం కింద దరఖాస్తు చేసుకోవడానికి గ్రామీణ ప్రాంతాలలో రూ. 1.50 వార్షికాదాయం, పట్టణ ప్రాంతాలలో రూ. 2 లక్షల వార్షికాదాయం ఉన్న వారు అర్హులు. నాన్ అగ్రికల్చర్ యూనిట్లకు 21 నుంచి -55 ఏండ్ల లోపు వయసు గల వారు, వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు 60 ఏళ్ల వరకు వయసు ఉన్నవారు అర్హులుగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు లేదా ఆదాయ ధృవీకరణ పత్రం, తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధృవీకరణ పత్రం, రవాణా రంగానికి చెందినవారికి డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ రంగ పథకాలకు పట్టాదార్ పాసు పుస్తకం, వికలాంగులకు సదరం సర్టిఫికెట్, పాస్‌పోర్టు సైజు ఫొటో ఉండాలి. రేషన్ కార్డు లేని వారు ఆదాయ ధృవీకరణ పత్రంతో దరఖాస్తు చేసుకోవచ్చు. స్వయం ఉపాధి కింద ఐదేళ్లలో ఒక కుటుంబానికి ఒక పథకం మాత్రమే లభిస్తుంది. అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి. గ్రామీణ ప్రాంతాలలో ఎంపిడిఒ కార్యాలయంలోని మండల ప్రజా పాలన సేవా కేంద్రాలలో, పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ కమిషనర్, జోనల్ కమిషనర్ కార్యాలయాలలో డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారం, అవసరమైన పత్రాలు సమర్పించాలి.

రాజీవ్ యువ వికాసం మార్గదర్శకాలు

రూ. 50 వేల లోపు రుణం తీసుకుంటే 100 శాతం రాయితీ

రూ. లక్ష రుణం తీసుకుంటే 90 వేలు (10 శాతం) రాయితీ

రూ. 2 లక్షల రుణం తీసుకుంటే రూ. 60 వేలు (20 శాతం) రాయితీ

రూ. 4 లక్షల రుణం తీసుకుంటే 70 శాతం రాయితీ

గ్రామీణ ప్రాంతాలలో వార్షికాదాయం రూ. 1.50 లక్షలు

పట్టణ ప్రాంతాలలో వార్షికాదాయం రూ. 2 లక్షలు

నాన్ అగ్రికల్చర్ యూనిట్లకు 21 నుంచి -55 ఏళ్ల లోపు వారు అర్హులు అగ్రికల్చర్ దరఖాస్తుదారులకు 60 ఏళ్ల వరకు వయోపరిమితిజూన్ 2 నుంచి 9 వరకు లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేత

ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకుని, ఎంపిడిఒ కార్యాలయం, మున్సిపల్ డౌన్‌లోడ్ చేసుకున్న దరఖాస్తు ఫారం అందజేయాలి. ఏప్రిల్ 6 నుంచి 20 వరకు మండల స్థాయిలో బ్యాంకు లింకేజీతో లబ్ధిదారుల్లో అర్హులను ఎంపిక చేస్తారు. మే 21 నుంచి 31 వరకు జిల్లా స్థాయిలో పరిశీలనతో పాటు మంజూరు చేస్తారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2వ తేదీన రాయితీ రుణాలకు సంబంధించిన మంజూరు పత్రాలు ప్రభుత్వం ఇవ్వనుంది. జూన్ 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తారు.

## కేసీఆర్,హరీష్ రావులను విమర్శించే అర్హత కాంగ్రెస్ నాయకులకు లేదు

### - మీ పాలనలో జరిగిన అభివృద్ధి, కేసీఆర్ పాలనలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధం- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



గజ్వేల్ టౌన్, మార్చి 26,(తెలంగాణ పత్రిక):గత కాంగ్రెస్ పాలనలో మొదలుకొని ఈ 15 నెలల కాలంలో గజ్వేల్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి,కేసీఆర్ పదేళ్ళ కాలంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధంగా ఉన్నామని,దమ్ముంటే కాంగ్రెస్ నాయకులు చర్చకు రావాలని గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ సవాల్ విసిరారు. దశాబ్దాల కాలం పాటు గజ్వేల్ ను పాలించిన కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గ అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. కేసీఆర్ పదేళ్ళ పాలనలో వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి,అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు కావాల్సిన బతుకుదెరువు మార్గాల్ని కూడా కేసీఆర్ కల్పించారన్నారు. ఒకనాడు కరువుకు ఆలవాలమైన గజ్వేల్ నేడు అన్నపూర్ణగా మారిందంటే దానికి కారణం కేసీఆర్ దూర దృష్టి మాత్రమేనన్నారు. కేసీఆర్ పాలనలో మొదటి 5సంవత్సరాల అభివృద్ధికి,మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి కూడా సాక్షేనని గతంలో అనేక సందర్భాల్లో కేసీఆర్ అభివృద్ధిని పొగిడిన సందర్భాలను నర్సారెడ్డి మరిచిపోయి మాట్లాడడం సరైంది కాదన్నారు. నర్సారెడ్డి ఎమ్మెల్యేగా ఉండి గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రులుగా ఉండికూడా చేయలేని అనేక సమస్యలకు కేసీఆర్ పరిష్కారం చూపారని,అవి ప్రజల అనుభవంలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, మాజీ సర్పంచ్ కొమురయ్య,వైస్ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, నాయకులు భాస్కర్,రామస్వామి యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిహెచ్‌సికి వాటర్ ఫిల్టర్ బహుకరణ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 26 కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్రాంరెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వాటర్ ఫిల్టర్ బహుకరణ చేసి మోటకొండూరు ఎస్ ఐ నాగుల ఉపేందర్ చేతుల మీదుగా ప్రారంభం చేయించారు. ఈ సందర్భంగా చంద్రకళ వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు మంచినీటి సౌకర్యం కల్పించాలనే సంకల్పంతో వాటర్ ఫిల్టర్ బహుకరణ చేసినట్లు తెలిపారు. ఆసుపత్రి సిబ్బంది, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా వైద్యాదికారి డాక్టర్ విజయ్ మాట్లాడుతూ కంది పౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యులు,రోగుల కోసం ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్ బహుకరణ చేసిన చంద్రకళ వెంకట్ రాంరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విజయ్,మోజెస్,ఎస్ ఐ ఉపేందర్, హెచ్ ఈ వో నర్సింహ,హెచ్ ఎస్ అంజూమ్,నర్సింగ్ అపిసర్ కవిత, ఎమ్ పి హెచ్ ఏ ఎస్ సుభాషిణి,యాకయ్య,ఎల్టి , ఎల్డిసీ సురేష్, సందీప్, డ్రైవర్ సురేష్,ఆశాలు జయమ్మ, అయిలమ్మ, మహాలక్ష్మి,మమత పోలీసు సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన - జిల్లా కలెక్టర్



నార్సింగి మార్చ్ 26 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో మందులు అందించే గది,రక్త పరీక్షల చేసే ల్యాబ్,ఇన్ పేషెంట్ వార్డ్,మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం పేద ప్రజలకు అందించాలని అన్నారు.

రోగులకు మెరుగైన చికిత్స అందించాలని,వైద్యులు సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండి పనిచేయాలని,ఆసుపత్రిని నిరంతరం పరిశుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.

మందుల నిల్వలు స్టాక్ పెట్టుకోవాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది ఎందరు ఉన్నారో అడిగి తెలుసుకుని,ఆస్పత్రిలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు అస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు సాధికారతవైపు అడుగులు వేయాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 26 (తెలంగాణ పత్రిక): మహిళలందరూ శిక్షణల ద్వారా నైపుణ్యతలను పెంపొందించుకొని సాధికారతవైపు అడుగులు వేయాలని జిల్లా అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్ అన్నారు. బుధవారం మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సెట్విన్ ట్రైనింగ్ సెంటర్ సహకారంతో మహిళలకు ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమాన్ని సెట్విన్ కార్యాలయంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్ హాజరై మాట్లాడారు. భేటీ బచావో బేటి పడావో పథకంలో భాగంగా నిర్వహించబడుతున్న ఈ ఉచిత శిక్షణ కార్యక్రమాన్ని ఉపయోగించుకొని అందరూ వారి వారి నైపుణ్యాలను పెంపొందించుకొని సాధికారత వైపు అడుగులు వేయాలని మాట్లాడారు. అందుబాటులో వున్న స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్స్ ను ఉపయోగించుకుంటూ మహిళలు ముందుకెళ్లాలని మాట్లాడటం జరిగింది. మహిళలు పెంపొందించుకున్న నైపుణ్యాలను ఉపయోగించుకుంటూ వారి కాళ్ళ పైన వారు నిలబడే విధంగా స్వయం ఉపాధిని ఏర్పరుచుకోవాలని తెలిపారు. బాలికలు మరియు మహిళలు అందుబాటులో ఉన్న నాణ్యమైన విద్య మరియు అవకాశాలను ఉపయోగించుకుంటూ సాధికారత వైపు అడుగులు వేయాలని చెప్పారు. మహిళలకు రుణాలు మరియు శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధిని పెంపొందించుకునే విధంగా వనరులు అందుబాటులో ఉన్నాయనే విషయాన్ని అవగాహన కల్పించారు. సెట్విన్ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ ద్వారా కంప్యూటర్, బ్యూటీషియన్, మగ్గం, మెహందీ, ఐటిఐ లాంటి వివిధ రకాల కోర్సులను మహిళలకు అందుబాటులో ఉంచడం జరిగిందని సెట్విన్ డిస్టిక్ కో ఆర్డినేటర్ అమీనా తెలిపారు. జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా మహిళలకు అందుబాటులో ఉన్న సర్వీసెస్ గురించి వివరించారు. ఈసందర్భంగా సెట్విన్ ద్వారా వివిధ రకాల శిక్షణలను పొందిన వారికి సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. జిల్లా మహిళా సాధికారత కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ వాసవి, జెండర్ స్పెషలిస్ట్ లావణ్య, సెట్విన్ టెక్నికల్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ టీచింగ్ స్టాఫ్ మరియు మహిళలు పాల్గొన్నారు.



## ధర్మబిక్షం ఆశయ సాధనలో భాగస్వామ్యులు కావాలి



యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 26 రాజపేట మండలం లో బేగంపేట గ్రామంలో గౌడ సంఘ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ, సిపిఐ నేత బొమ్మగాని ధర్మం బిక్షం14వ వర్ధంతి సందర్భంగా గీతా పని వారి సంఘం అధ్యక్షులు బావుపేట వెంకటయ్య ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. బొమ్మగాని ధర్మం బిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మాట్లాడుతూ..తెలంగాణ రైతాంగానికి గీత కార్మికులకు ఎనలేని సేవలందించారని గుర్తు చేశారు.వారి నిజమైన హక్కుల కోసం ధర్మ బిక్షం నిరంతరం శ్రమించి సఫలీకృతులయ్యారని తెలిపారు.గీతా పని వారి సంఘం వ్యవస్థాపకులు నాయకులు,గీత కార్మికులు పలువురు నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనగా పాసిపిఐ పార్టీ మండల కార్యదర్శి చిగుర్ల లింగం మాట్లాడారు. ఉపాధ్యక్షులు జల్ల బిక్షపతి, డైరెక్టర్ జిల్లా బాల్నగర్, జల్ల వెంకటయ్య, బొమ్మగాని బాల నర్సు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బొమ్మగాని ధర్మం బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించారు.

## పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ: జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 26: పదో తరగతి పరీక్షలలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నల్లగొండ జిల్లా, కొండమల్లెపల్లి కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలో పోలీస్ భద్రత, బుధవారం పరీక్షకు హాజరైన విద్యార్థులు, పరీక్ష కేంద్రం చుట్టుపక్కల 144 సెక్షన్, జిరాక్స్ కేంద్రాల మూసివేత, పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు, ప్రథమ చికిత్స ఏర్పాట్లు, తదితర అన్ని వివరాలను పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటిండెంట్ ద్వారా జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సవ్యంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు.దేవరకొండ ఎస్పీ మౌనిక ,ఆర్డిఓ రమణారెడ్డి తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దాం : బట్టుపల్లి అనురాధ



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 26 యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకుందాం అని రోజు జగ్జీవన్ రామ్ భవనంలో సమీక్ష సమావేశంలో బట్టుపల్లి అనురాధ,బట్టు రామచంద్రయ్య మాట్లాడుతూ ఏప్రిల్ 5న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఏప్రిల్ 11న మహాత్మ జ్యోతిబాపూలే జయంతి ఏప్రిల్ 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి భీమ్ యాత్రను జయప్రదం చేద్దాం అని అన్నారు.అలాగే ఈ నెల 29 న మూడోవ సమావేశం జగ్జీవన్ రామ్ భవనంలో సమీక్ష సమావేశం కలదు.ఈ కార్యక్రమంలో బండారు అశోక్ వర్ధన్ సిరిపంగా శివలింగం ఇటుకల దేవేందర్ బానోత్ భాస్కర్ నాయక్ బర్రె నరేష్ నాగారం శంకర్ సిల్వర్ జైపాల్ అనంపట్ల కృష్ణ దుబ్బ రామకృష్ణ బాసాని మహేందర్ ఇంజ మహేష్ బొట్ల రమేష్ బట్టు మహేందర్ బుశపక మనీష్ సిర్పంగ చందు అందె సాయి కొల్లూరి రాజు బొడ్డు కృష్ణయ్య అనంపట్ల బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## బాబా నగర్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి(మార్చ్ 26)జహీరాబాద్ మండలం బాబా నగర్ గ్రామంలోని శ్రీ శ్రీ పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు ఈ మహోత్సవంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నరేష్ గౌడ్ గారు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నరేష్ గౌడ్ గారు మాట్లాడుతూ హిందూ సంప్రదాయాలలో దేవతా విగ్రహ ప్రతిష్ఠ ఎంతో పవిత్రమైన కార్యక్రమం గ్రామంలోని భక్తుల నమ్మకానికి సామూహిక శక్తికి ఇది ప్రతీక గ్రామాభివృద్ధికి ప్రజల సంక్షేమానికి అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి అని ఆకాంక్షించారు



# గర్భిణీ స్త్రీలకు అవగాహన కార్యక్రమం

### - తల్లి మానసికంగా,శారీరకంగా ఆరోగ్యంతో ఉంటేనే గర్భస్థ శిశువుకు మేలు - గర్భిణీలకు అవగాహన కల్పించిన రామకృష్ణ మఠం వైద్యులు -గజ్వేల్ హైందవ సోదరులు, ఆపన్న హస్తం మిత్రబృందం అవగాహన కార్యక్రమం

గజ్వేల్ టౌన్,మార్చి 26,(తెలంగాణ పత్రిక):తల్లి మానసిక, శారీరక ఆరోగ్యంతో ఉంటే శిశువు ఎదుగుతుందని ఆర్య జనని ట్రస్ట్ వైస్ చైర్మన్ పీడియాట్రిక్ డాక్టర్ అనుపమ రెడ్డి అన్నారు. పుట్టే పిల్లలు సంపూర్ణమైన మానసిక వికాసంతో పాటు శారీరక ఆరోగ్యం పొందడానికి తల్లి యొక్క ఆరోగ్య మానసిక పరిస్థితులు కారణమవుతాయన్న అంశంపై రామకృష్ణ మఠం అనుబంధ సంస్థ అయిన ఆర్య జనని ట్రస్ట్, గజ్వేల్ హైందవ సోదరులు, ఆపన్న హస్త మిత్రబృందం, సౌజన్యంతో గర్భిణీలకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బుధవారం కోలాభిరామ్ గార్డెన్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ అనుపమ కేర్ మాట్లాడుతూ గర్భంలోని శిశువును తల్లి ఆలోచనలు, చేసే పనులు మాట్లాడే మాటలు మానసిక స్థితి, ఇవన్నీ కూడా ప్రభావితం చేస్తాయన్నారు. గర్భంలోని శిశువుకు అనుభవమయ్యే పరిస్థితులే తర్వాత శిశువు వ్యక్తిత్వాన్ని గుణ సంపదను నిర్ణయిస్తాయి అని అన్నారు. సంస్కారవంతులైన దైవం పట్ల భక్తిశ్రద్ధలు కలిగిన తల్లులు ఉన్న ఇండ్లలోనే ఉన్నతమైన వ్యక్తులు జన్మిస్తారని, స్వామిల్ వివేకానంద చెప్పారన్నారు. తల్లి భావోద్వేగాలు సంరక్షణ అంతులేని ఆనందం గర్భస్థ శిశువు యొక్క హృదయం, మనసు, పూర్తి వికాసం చెందడానికి ఉపకరిస్తాయన్నారు. ఆర్య జనని యోగా



మాస్టర్ మాధవి గర్భిణీలు చేయాల్సిన యోగాసనాలను, ఆహారం, నడివడిక తదితర అంశాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ వసంత, డాక్టర్ నాగమునయ్య, డాక్టర్ శైలజ, డాక్టర్ పద్మజ్యోతి, డాక్టర్ మంజుల, డాక్టర్ శ్రీలత, సరస్వతి శిశు మందిర్ ప్రధానోపాధ్యాయురాలు హరిన, దేశపతి ఉషమ్మ, జిల్లా మహిళా సంక్షేమ శాఖ జెండర్ కోఆర్డినేటర్ పద్మ, రామకృష్ణ మఠం ప్రతినిధి దశరథ, హైందవ సోదరులు, ఆపన్న హస్తం మిత్రబృందం, అంగన్వాడీ సిబ్బంది ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ ప్రక్రియ పర్యవేక్షణ 25 శాతం రాయితీని సద్వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్..



మెదక్ జిల్లా ప్రతినిధి, మార్చ్ 26, (తెలంగాణ పత్రిక): బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పరిధిలో నిర్వహిస్తోన్న ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారుల ప్లాట్ ల క్రమబద్ధీకరణ ప్రక్రియను లిజిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారు పూర్తిస్థాయి రుసుమును చెల్లించి ప్లాట్ ల క్రమబద్ధీకరణ చేసుకోవాలని, ఈ నెల 31లోపు ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించిన వారికి ప్రభుత్వం 25 శాతం రాయితీని వర్తింపజేస్తోందని, ఈ అవకాశాన్ని దరఖాస్తుదారులు వినియోగించుకొని లబ్ధి పొందాలని తెలిపారు. ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణ కింద ప్లాట్ రుసుము చెల్లించిన దరఖాస్తుదారుడి ప్లాట్ ను పర్యవేక్షించి, అతనికి ఈ రాయితీని మినహాయిస్తూ, భూమి క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రొసీడింగ్స్ జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నగేష్, డిఆర్డిఓ పిడి శ్రీనివాసరావు, ఎస్సీ సంక్షేమ అధికారి విజయలక్ష్మి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రభాకర్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోటి తలంబ్రాల దీక్షలో పాల్గొన్న 300మంది మంగోల్ గ్రామస్తులు రామకోటి రామరాజుకు సన్మానించిన మంగోల్ గ్రామస్తులు




కుకునూరుపల్లి, మార్చి 26,(తెలంగాణ పత్రిక):భద్రాచల సీతారాముల కళ్యాణానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల కోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ,గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ.అందులో భాగంగా బుధవారం నాడు కుకునూరు పల్లి మండలం మంగోల్ గ్రామంలో తలంబ్రాలను తీసుకొస్తున్న సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు ను భక్తులు బాజ,భజంత్రిలతో భగవన్నామ స్మరణతో గ్రామ పురవీధుల గుండా ర్యాలీగా వచ్చి హనుమాన్ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు. 300 పైగా భక్తులు పాల్గొని రామనామ స్మరణ చేస్తూ గోటితో ఒలిచిన వడ్లను సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు.వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి తేలియజేశారు.ఈ సందర్భంగా రామకోటి రామరాజు చేస్తున్న నిర్వీరామ ఆధ్యాత్మిక సేవకు భక్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధులు, మంగోల్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస పథకం సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ 19వ వార్డు మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్

సదాశివపేట,మార్చి 26, (తెలంగాణ పత్రిక): ఎస్సీ, ఎస్టి, బీసీ, మైనార్టీ, యువకులకు ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలి, సదాశివపేట 19వ వార్డు కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ పట్లూరి నాగరాజు గౌడ్ మంగళవారం నాడు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తూ ఎన్నికలలో 6 గారెంటీలు ఇవ్వడం జరిగింది. అవన్నీ కచ్చితంగా తప్పకుండా అమలు చేయడం జరుగుతుందని ప్రజల అపోహలు గురికా వద్దన్నారు. నిరుద్యోగ యువత కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు నాలుగు లక్షల వరకు రుణ సహాయం 60% శాతం నుంచి 80% సబ్సిడీ లభిస్తుందని, ఈ పథకం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరువేల కోట్లతో ఐదు లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించబోతుందని ఇట్టి పథకానికి నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలన్నారు చివరి తేదీ ఏప్రిల్ 5 కావాల్సిన పత్రాలు ఆధార్ కార్డు,కులం,ఆదాయం ధ్రువ పత్రం ,తెల్లరేషన్ కార్డు,పాస్ ఫోటో, ఫోన్ నెంబర్, దరఖాస్తు పత్రాలతో అప్లై చేసుకోవాలన్నారు ఇలాంటి పథకాన్ని ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధిత మంత్రులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు



## ఘనంగా ధూపదీప నైవేద్య అర్చక సంఘం సంగారెడ్డి జిల్లా ప్రమాణస్వీకారం మహోత్సవం

సదాశివపేట, మార్చి 26,(తెలంగాణ పత్రిక )సంగారెడ్డి జిల్లాకు సంబంధించిన ధూప దీప నైవేద్య సంఘం నూతన కార్యవర్గం.. ప్రమాణస్వీకారం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ దౌలతాబాద్ వాసుదేవ శర్మ గారి చేతుల మీదుగా సంగారెడ్డిలో జరిగింది.. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా అర్చకులు అందరూ పాల్గొని జిల్లా మిగతా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.. జిల్లా అధ్యక్షులుగా మడుపతి అడివయ్యస్వామి, ప్రధానకార్యదర్శిగా రాజశేఖర్ శర్మ, కోశాధికారిగా శంభుప్రసాద్ స్వామి .. ఉపాధ్యక్షులుగా మఠం చంద్రశేఖర్ స్వామి, సంగయ్య స్వామి, సహాయ కార్యదర్శులుగా గోవిందా చారి, రమేష్ స్వామి సంయుక్త కార్యదర్శులుగా రవీందర్ స్వామి మడివల్లయ్య స్వామి , రాజు స్వామి, సంగమేశ్వర్, ప్రచార కార్యదర్శిగా అయ్యగారి వెంకటేశం, అధికార ప్రతినిధిగా సంతోష్ స్వామి, సిద్దు స్వామి, గౌరవ సలహాదారులుగా భద్రయ్య స్వామి, పండరిస్వామి, మహేశ్ స్వామి, అడివయ్యస్వామి, చంద్రశేఖర్ స్వామి, రామశర్మ,ప్రమాణస్వీకారం చేశారు.. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్యామ్నాథ్ శర్మ, దుర్గాప్రసాద్, రాష్ట్ర సహకార దర్శి మహేష్ స్వామి..



జిల్లా వీరశైవ లింగాయత్ మాజీ అధ్యక్షులు మధు శేఖర్ గారు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు వాసుదేవ శర్మ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ సంఘం పటిష్టంగా ఉంటూ ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు... తదుపరి జిల్లానూతన కార్యవర్గము మరియు రాష్ట్ర కార్యవర్గము సంగారెడ్డి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ గారిని కలిసి వేద ఆశీర్వచనం ఇవ్వడం జరిగింది..

## తునికి ఆలయ హుండీ లెక్కింపు 6, 74,000



తెలంగాణ పత్రిక న్యూస్ మార్చ్ 26: మెదక్ జిల్లాలో రెండవ అతిపెద్ద ఆలయమైన కౌడిపల్లి మండలం తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ఉండి బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ శాఖ కమిషనర్ చంద్రశేఖర్, తునికి ఆలయ ఈవో రంగారావు ఆధ్వర్యంలో వేములవాడ రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు ఈ హుండీ లెక్కించడం జరిగింది. ఆలయ కమిషనర్, ఈవో లు చంద్రశేఖర్,రంగారావు లు మీడియాతో మాట్లాడుతూ డిసెంబర్ 13 2024 నుండి మార్చ్ 13 2025 వరకు మూడు నెలల 13 రోజుల వ్యవధిలో హుండీ ఆదాయం 6,74,073( ఆరు లక్షల 74 వేల 73 రూపాయలు ) రావడం జరిగిందని తెలిపారు. అనంతరం ఆ మొత్తాన్ని దేవదాయ శాఖ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏడుపాయల ఈవో, తునికి ఆలయ జూనియర్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, సునీత, మహేందర్, పర్వతాలు, బిక్షపతి, రాములు, శంకర్ గౌడ్, కృష్ణ, నారాయణరెడ్డి, రాజశేఖర్, మాజీ ఉపసర్పంచ్ కొండల్ రెడ్డి, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## బొమ్మకూరు డ్యామ్ నుండి తపాస్పల్లి రిజర్వాయర్ కు నీటి విడుదల



చేర్యాల, మార్చి 26, (తెలంగాణ పత్రిక):నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డికి తెలపడంతో మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో మాట్లాడి అధికారుల ద్వారా బొమ్మకూరు రిజర్వాయర్ నుండి తపాస్పల్లి రిజర్వాయర్ కు నీటిని బుధవారం విడుదల చేశారని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాల, కొమరవెల్లి మండలాలలోని పలు గ్రామాలలోని చెరువులలో నీళ్ల లేక పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. నీటిపారుదల శాఖ అధికారులతో కొమ్మూరి ప్రతాపరెడ్డి గత కొన్ని రోజులుగా మాట్లాడడం జరిగిందని అన్నారు. అందులో భాగంగా జనగామ అభివృద్ధి ప్రదాత కొమ్మూరి మంత్రులతో మాట్లాడి నీటిని తెప్పించడం హర్షణీయమని అన్నారు.

## సబ్సిడీపై మహిళా రైతులకు యంత్ర పరికరాలు

కౌడిపల్లి, తెలంగాణ పత్రిక న్యూస్ మార్చ్ 26: 2024-25 సంవత్సరానికి గాను ఫామ్ మేకనైజేషన్ లో భాగంగా కౌడిపల్లి డివిజన్లు గల మహిళ రైతులకు 50 శాతం సబ్సిడీతో చేతి పంపులు, రోటోవేటర్లు, కల్టివేటర్లు, గట్టు చేసే యంత్రాలు, పవర్ స్ప్రేలు, కేజీవిల్, పవర్ విడర్ లాంటి యంత్రాలు అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. కౌడిపల్లి మండలానికి 10, చిలిపిచ్ డ్ మండలానికి 10 యూనిట్లు అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇందుకుగాను మహిళా రైతులు పట్టా పాస్ బుక్, ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్కు లు వ్యవసాయ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వ్యవసాయ అధికారి పుణ్యవతి తెలియజేశారు.

## పేదల ఆరోగ్యానికి భరోసా

మెదక్ జిల్లా ప్రతినిధి,, మార్చ్ 26, (తెలంగాణ పత్రిక ).. మెదక్ జిల్లా కుల్చారం మండల పరిధిలోని ఎనగండ్ల గ్రామానికి చెందిన లంబాడి సునీత హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు ఇందుకు గాను ఆపరేషన్ నిమిత్తం మంజూరైన ఒకలక్ష పదివేల రూపాయల ఎల్వోసీ పత్రాన్ని భాదిత కుటుంబ సభ్యులకు హైద్రాబాద్ మాదాపూర్ ఆమె నివాసంలో అందజేశారు,ఈ సందర్బంగా సునితారెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు వారికి ఎటువంటి అనారోగ్యం కలిగినా వైద్యం చేసుకోవడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసానిస్తుందని అన్నారు...ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు సత్యం గౌడ్ శివ శంకర్ రావు, మహేందర్ రెడ్డి ,అజ్జు,కుల్చారం పార్టీ మండల అధ్యక్షులు గౌరీ శంకర్ గుప్త , రాంచంద్రా రెడ్డి,తదితరులు పాల్గొన్నారు..

## ఆత్మ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణ స్వీకారం

కొండపాక, మార్చి 26,(తెలంగాణ పత్రిక):బుధవారం గజ్వేల్ ఆత్మ కమిటీ చైర్మన్ గా బయ్యారం మల్లారెడ్డి,25 మంది ఆత్మ కమిటీ డైరెక్టర్ లుగా ప్రమాణ స్వీకారం చేసి పదవి బాధ్యతలు తీసుకున్నారు. కొండపాక మండలం నుండి పబ్బోజు వీరబ్రహ్మం (జప్తినాచారం ),ఆకారం సరోజ (మర్పడగా ),దుంపలపల్లి శ్రవణ్ (కొండపాక )ఆత్మ కమిటీ డైరెక్టర్ లు గా ప్రమాణ స్వీకారం చేసి పదవి,బాధ్యతలు స్వీకరించారు.వారు మాట్లాడుతూ ఆత్మ కమిటీలో డైరెక్టర్లు గా అవకాశం కల్పించిన పెద్దలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,మంత్రులు కొండ సురేఖ,దామోదర్ రాజనర్సింహ,దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్,తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి ,కాంగ్రెస్ పార్టీ (ఎస్సి సెల్ )సిద్దిపేట జిల్లాఅధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్ లకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## గజ్వేల్ నియోజకవర్గం ఫ్లెక్సీ, ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



గజ్వేల్ ప్రతినిధి, మార్చి 26,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ టీఎన్జీవో కార్యాలయంలో బుధవారం గజ్వేల్ నియోజకవర్గం ఫ్లెక్సీ,ప్రింటర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ నియోజకవర్గ ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా హనుమాన్ దాస్ నియామకమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకొని అధ్యక్షుడిగా నాకు అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతూ ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులకు అందరికీ అండగా ఉంటూ మన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా ఉండడానికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అనిల్, ఉపాధ్యక్షులు ఎండి పాషా,శేఖర్, కోశాధికారి శ్రీకాంత్,సహాయ కార్యదర్శి రామకృష్ణ,వెంకట్ గౌడ్, ప్రచార కార్యదర్శి నవీన్,హరి గౌడ్, సలహాదారులు నారాయణ,సోషల్ మీడియా కరుణాకర్, కార్యదర్శులు నరేష్,నర్సింలు,వెంకటేష్ కరుణాకర,సునీల్ ,బాలగోని రేఖ గౌడ్,గజ్వేల్ మండలం ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల లో రక్తదాన శిబిరం

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు.



ఏటూరునాగారం(ములుగు) మార్చి26 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల లో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులు, రక్త దాతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. జిల్లా లోని యువత, ఉద్యోగస్తులు, పాత్రికేయులు రక్తదాతలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గౌరవ రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిలుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు పేర్కొన్నారు.

## యశోద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత....



పాలకుర్తి మార్చి 26(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రం లోని లక్ష్మీనారాయణపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు యశోద ఇటీవల మరణించగా బుధవారం రోజు వారి ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి. ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి,నాయకులు ఎర్రబెల్లి రాఘవ రావు,యండి మదార్,మాజీ సర్పంచ్ యాకాంతరావు,పలువురు కాంగ్రెస్ నాయకులు,యువజన నాయకులు ,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి లో'ఆశ'లు రాస్తారోకో..

(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి మార్చి26: అరెస్టులు ఆశా వర్కర్లను పోలీసులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ సెంటర్ రహదారి ప్రధాన కూడలిపై ఆశాలు సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో చేశారు.సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజు హాజరై మాట్లాడుతూ.. తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాదుకు వెళ్తున్న క్రమంలో ఆశాలను అరెస్టు చేయడం సరైనది కాదన్నారు. ప్రభుత్వాలు మారిన ఆశల సమస్యలు పరిష్కరించడం లేదని విమర్శించారు.వారికి ఫిక్స్ వేతనం రూ. 18 వేలు చెల్లించాలన్నారు. 3 జతల యూనిఫామ్స్,రూ. 10 లక్షలు బీమా సౌకర్యం కల్పించాలని,పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆశాలు ఎం.రమ,సిహెచ్ శ్రీలత ,జి అరుణ, జి లలిత, జి రాధ,ఎం సుజాత, బి కవిత, ఎస్ మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# ఇసుక రవాణా ఆపివేయడం వల్ల ఉపాధి కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధికుందూరు మహేందర్ రెడ్డి

వర్ధన్నపేట, మార్చి 26 (తెలంగాణ పత్రిక) వర్ధన్నపేట నియోజకవర్గంలో యువతకు మరియు చాలా కుటుంబాలకు ఉపాధిగా ఉన్న ఇసుక రవాణా ప్రభుత్వం నిలిపివేయడం వల్ల చాలా కుటుంబాలు ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డాయని వారికి ప్రభుత్వం తగిన విధంగా సహాయం చేసి ఆదుకోవాలని భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో ట్రాక్టర్ డ్రైవర్లుగా పనిచేస్తూ ఇసుక ట్రాక్టర్లను నడుపుతూ తమ కుటుంబాలను పోషించుకుంటూ జీవనం సాగిస్తూ ఉండడం వల్ల ఇదే ప్రధాన ఉపాధిగా భావించి చాలామంది ఆ తరువాత ట్రాక్టర్లను ఫైనాన్స్ ద్వారా కొనుగోలు చేసి తమ ఉపాధిని కొనసాగిస్తూ ఉండేవారు అని ఇప్పుడు ఇసుక రవాణా ఆపివేయడం వల్ల వారు ఉపాధి కోల్పోయి వారితో పాటు వారి కుటుంబాలు వీధిన పడే పరిస్థితి ఏర్పడడం ఫైనాన్స్ లు కట్టలేక వారాంతపు చిట్టీలు కట్టలేక గిరి గిరి వాళ్ళ దగ్గర తీసుకున్న డబ్బులు ఇవ్వలేక ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఆ కుటుంబాలకు ఏర్పడ్డదని మహేందర్ రెడ్డి అన్నారు. గత రెండు రోజుల క్రితం వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామంలో డ్రైవర్ గా పనిచేస్తున్న ఒక వ్యక్తి ఆర్థిక పరిస్థితులు బాగోలేక కుటుంబాన్ని నడపలేక ఆత్మహత్య చేసుకోవడం జరిగింది అని



ఇప్పటికైనా ప్రభుత్వం ఉపాధి కోల్పోయిన ట్రాక్టర్ డ్రైవర్లకు ఉపాధి కల్పించే విధంగా ఆలోచన చేయాలని రాజీవ్ యువశక్తి పథకం కింద వీరందరికీ రుణాలు మంజూరు చేసి వారి పరిస్థితికి తగ్గట్టు వ్యాపారం లేదా వేరే పని చేసుకునేటట్టు ప్రభుత్వం అవకాశం కల్పించాలని ఇదే విషయాన్ని ఆ గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు పట్టించుకోని స్థానిక కాంగ్రెస్ ప్రజాప్రతినిధులపై మంత్రులపై ఒత్తిడి తీసుకువచ్చి డ్రైవర్లకు ఓనర్లకు న్యాయం జరిగే విధంగా పని చేయాలని వారిని డిమాండ్ చేశారు లేదంటే వారి తరపున భారతీయ జనతా పార్టీ ముందుండి ప్రభుత్వంపై పోరాడి వారికి కావలసిన ఉపాధి అవకాశాలను కల్పించడం కోసం ఎల్లవేళలా పని చేసి వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే ఎన్నోసార్లు ట్రాక్టర్ ఓనర్లు డ్రైవర్లు జిల్లాకు చెందిన మంత్రులను ఎమ్మెల్యేలను కలిసి వారి బాధలను చెప్పుకున్న వారి పరిస్థితిని అర్థం చేసుకొని ప్రభుత్వాన్ని ఆ విధంగా ఒప్పించే ప్రయత్నం చేయడం లేదని డ్రైవర్లు ఉపాధి కోల్పోయిన కార్మికులు నిరాశలో ఉన్నారని వారికి సరియైన హామీ ప్రభుత్వం నుంచి రాకుంటే భారతీయ జనతా పార్టీ వారికి అండగా ఉంటుందని మహేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..!

### - లక్ష్మీ నారాయణ పురం ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలనా దినోత్సవం-అలరించిన విద్యార్థుల విద్యా బోధన

పాలకుర్తి, మార్చి 26(తెలంగాణ పత్రిక): పాలకుర్తి మండలంలోని లక్ష్మీనారాయణపురం ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కరోజు ఉపాధ్యాయులుగా, అధికారులుగా విద్యార్థులు వ్యవహరించారు. తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించి అలరించారు. విద్యార్థులు ప్రతిభ కనపర్చిన తీరు ఉపాధ్యాయులను తల్లి తండ్రులను, గ్రామస్తులను ఆకట్టుకున్నాయి. కేరింతలు కొడుతూ చిన్నారి పిల్లలు సరదాగా గడిపారు. మండల విద్యాశాఖ అధికారిగా గుమ్మాల రఘుబాబు , హెచ్ఎంగా బండిపెల్లి దుర్గా ప్రసాద్, గణిత ఉపాధ్యాయురాలిగా పడిశ వర్షిత, బండిపెల్లి స్వస్తిక, తెలుగు ఉపాధ్యాయురాలు గా తూటి సంజన, ఇంగ్లీషు ఉపాధ్యాయునిగా పాము చంద్ర శేఖర్, పరిసరాల విజ్ఞానం ఉపాధ్యాయురాలుగా గుండెవేని నందిని, వ్యాయామ ఉపాధ్యాయుడుగా మజ్జిగ వినయ్ లు తమ వంతుగా ఒక రోజు విధులను నిర్వహించి అందరి అభిమానాన్ని చూరగోన్నారు. అనంతరం జరిగిన



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎండి షాన్ పాషా మాట్లాడుతూ చక్కగా పాఠాలు బోధించిన విద్యార్థులను అభినందించారు. గొప్ప గొప్ప చదువులు చదివి ఇష్టమైన రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన విద్యార్థులందరికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అనంత పద్మ, ఎండి షరీఫ్, కృష్ణవేణి, మధ్యాహ్న భోజన నిర్వహకురాలు బండిపెల్లి శారద ఎల్లేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వీరనారి ఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తి:

# సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి



పాలకుర్తి మార్చి 26(తెలంగాణ పత్రిక): వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ అంటేనే పోరాట స్ఫూర్తి అని ప్రముఖ సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి అన్నారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఆమె మొట్ట మొదటి కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి, ఆమెపై రూపొందించిన డాక్యుమెంటరీని చిత్రీకరించారు. ఆ తరువాత వచ్చే నెల 2వ తేదిన చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో కాంస్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాశం యాదగిరి మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ పోరాటంలో ఆమె చూపిన తెగువ మనందరికి ఆదర్శం అని పాశం యాదగిరి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో నిత్య స్మరణీయురాలు ఐలమ్మ. బహుజనులు పెద్ద ఎత్తున ఉద్యమంలో భాగస్వామ్యం కావటానికి ఆమెనే స్ఫూర్తి. ఉద్యమ పోరాటాల్లో మహిళల పాత్ర అసమానమైనది అని చాటి చెప్పిన యోధురాలు ఐలమ్మ. ఆ మహనీయురాలిని స్మరించుకోవటం గొప్ప అవకాశం అని పాశం యాదగిరి అన్నారు.ఐలమ్మ పోరాట ఆకాంక్షలకు అనుగుణంగా ప్రభుత్వ పాలన సాగాలని డిమాండ్ చేశారు. బడుగులు, బలహీన వర్గాలకు ఐలమ్మ చరిత్రను తెలపాలి అన్నారు. చిట్యాల ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ఏర్పడ్డాక.. ఐలమ్మ జీవిత చరిత్రను పాఠశాల విద్యలో పాఠ్యాంశంగా చేర్చారని, వారి విగ్రహాలను అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల ఐలమ్మ జయంతి, వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడమే కాదు వారి చరిత్రను ప్రతి ఒక్క విద్యార్థికి తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఐలమ్మ ఆకాంక్షలను నిత్యం ముందుకు తీసుకెళ్లటంలో, పేదలు, బడుగుల కోసం పరితపించిన ఐలమ్మ ఆశయాలను కొనసాగించటమే ఆమెకు మనమిచ్చే ఘన నివాళి అని పాశం యాదగిరి అన్నారు.డాక్యుమెంటరీ నిర్మాత డా.రవికాంత్, దర్శకురాలు డా. సంధ్య, సోమనాథ కళా పీఠం అధ్యక్షులు డా.రాపోలు సత్యనారాయణ, డా. మార్గం లక్ష్మీ నారాయణ, మాజీ జడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస్ రావు, సామాజిక ఉద్యమకారులు మాచర్ల సారయ్య, గుమ్మడి రాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, మార్గం సాయి సందీప్ తేజ, ఈదునూరి మదార్, సంగి వెంకన్న యాదవ్, చాకలి ఐలమ్మ కుటుంబ సభ్యులు చిట్యాల మంజుల, చిట్యాల యాకయ్య, చిట్యాల సంపత్, చిట్యాల శ్వేత, చిట్యాల కొండయ్య, చిట్యాల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల డిమాండ్ న్యాయమైనది

### - డీఎంఎఫ్ నిధులు చెల్లించి భూమి కొనుగోలు చేసి ఇవ్వొచ్చు- జర్నలిస్టుల నిరసన దీక్షలో పాల్గొన్న అమరుల కుటుంబాలు- ఏడవ రోజుకు చేరుకున్న నిరసన కార్యక్రమం

కొత్తగూడెం ఆర్ సి మార్చి 26 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణం, గంగా హుస్సేన్ బస్తీ నందు. జర్నలిస్టులు తమ ఇండ్ల సాధన కోసం చేస్తున్న నిరసన న్యాయమైనదని సింగరేణి రిటైర్డ్ జిఎం ఎ. ఆనందరావు అన్నారు. కోడి కుయకముందే సమాజాన్ని మేల్కొలి, ఎక్కడ ఏ సంఘటన జరిగిన తక్షణమే వార్త ప్రపంచానికి చాటిచెప్పే జర్నలిస్టులు దశాబ్ద కాలంగా ఇండ్ల స్థలం కోసం ఎదురుచూస్తున్నారని వారి కోరికను వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. సామాజిక వేత్త, యువ నాయకులు బండి విజయ భాస్కర్ నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించి మాట్లాడారు. రాజకీయ నాయకులు ప్రతిపక్షంలో వున్నప్పుడు జర్నలిస్టులకు ఆనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కిన తర్వాత హామీలను విస్మరించడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. డిఎంఎఫ్ నిధులతో పట్టణంలో రోడ్డు మీదే రోడ్డు వేస్తూ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని, ఆ నిధులతో జర్నలిస్టు లకు ప్రభుత్వం కేటాయించిన ఇండ్ల స్థలాలకు మానవత్వంతో నగదు చెల్లించి కొనుగోలు చేసి ఇవ్వవొచ్చని చెప్పారు. ఇప్పటికైనా ప్రభుత్వం జర్నలిస్టు ల న్యాయమైన డిమాండ్ ను తీర్చాలన్నారు. పర్యావరణ ప్రేమికుడు మొక్కల రాజశేఖర్ నిరసన శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. మొక్కల రాజశేఖర్ గా నన్ను ప్రపంచానికి పరిచయం చేసిందే మీడియా సోదరులని, అలాంటి మీడియా మిత్రులు తమ సమస్యల కోసం నిరసన చేపట్టడం ఎంతో బాధాకరమని అన్నారు.




మీడియా వల్లే నాకు ప్రధాని మోడీ తో మాట్లాడే అవకాశం వచ్చిందని గుర్తు చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించాలని. కోరారు. ఏడవ రోజు దీక్షలో జర్నలిజం వృత్తి చేస్తూ మరణించిన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారు ప్రభుత్వానికి మాకు స్థలం ఇచ్చి మా కుటుంబాలను ఆదుకోవాలి వేడుకొన్నారు. ఈ సందర్భంగా తొలుత అమరులైన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ పత్రికల, ఛానెల్ల రిపోర్టర్లు పాల్గొన్నారు.

## వైద్యులు ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండాలి

### -ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డి ఎం హెచ్ ఓ



పాలకుర్తి మార్చి 26(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె మల్లికార్జున రావు బుధవారం పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఉన్నత ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ" వైద్యులు ఎల్లప్పుడూ రోగులకు అందుబాటులో ఉండాలని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఇంటి వద్దకు వెళ్లి ప్రత్యేకంగా కలిసి ఆరోగ్య సూచనలు అందించాలని కోరారు. ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య పెంచాలని తల్లి శిశువు మరణాలను తగ్గించాలని అన్నారు. కుక్క కాటు పాము కాటు తేలు కాటు కు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. వేసవిలో ఎండ దెబ్బకు గురి కాకుండా ప్రతి సెంటర్ లో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అలాగే మందులు అందుబాటు లో ఉండాలని ఆసుపత్రి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్ సి ఇన్చార్జి డాక్టర్ సిద్ధార్థ రెడ్డి హాస్పిటల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## అధికారులు బాలికల గురుకులం సందర్శన..



(తెలంగాణ పత్రిక )ఇనుగుర్తి మార్చి 26: స్థానిక బాలికల గురుకుల విద్యాలయాన్ని మండల స్పెషలాఫీసర్ కృష్ణవేణి, ఇన్చార్జ్ ఎంపీడీవో హరిప్రసాద్,ఉపతహసిల్దార్ శ్రీనాథ్ బుధవారం విజిట్ చేశారు. బాలికలతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లాడుతూ.. జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు గురుకులంను సందర్శించి మెనూ ప్రకారం వంట తయారు చేస్తున్నారా లేదా పరిశీలించినట్లు చెప్పారు. వంటశాలను,స్టోర్ రూమ్ ను చూశారు. బియ్యం కూరగాయలు తదితర వస్తువుల నాణ్యత పట్ల ఆరా తీశారు. వంట పాత్రలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ వంటల నాణ్యతలో లోపాలు ఉండకూడదని ఏజెన్సీకి సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు నేడు ఇంటర్వ్యూలు నిర్వహింపబడును:ఎంపీడీఓ రాంప్రసాద్

కుకునూరుపల్లి, మార్చి 26,(తెలంగాణ పత్రిక): కుకునూరుపల్లి మండలంలోని దివ్యాంగులకు నేడు మధ్యాహ్నం కుకునూరుపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు కుకునూరుపల్లి ఎంపీడీఓ రాంప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో ఆరుగురు దివ్యాంగులు నమోదై ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మండల ప్రత్యేక అధికారి,సీడీపీఓ, ఎంపీడీఓ, ఏపీఎం వారి సమక్షంలో జరగనున్నట్లు ఆయన తెలిపారు. దివ్యాంగులు కార్యక్రమానికి హాజరవ్వాలని ఎంపీడీఓ సూచించారు.

## పేరూరు గ్రామంలో, సంత, బందెల దొడ్డి పాట నిర్వహించబడును. - పేరూరు గ్రామపంచాయతీ కార్యదర్శి.

వాజేడు తెలంగాణ పత్రిక మార్చి 26. వాజేడు మండలం పేరూరు గ్రామపంచాయతీ ఏమనగా. జిల్లా అధికారి ఆదేశాల మేరకు స్పెషల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో శుక్రవారం 11 గంటలకు , పేరూరు గ్రామపంచాయతీ 2025- 26 సంవత్సరానికి గాను మార్కెట్ ( సంత ) మరియు బందెల దొడ్డి పాట నిర్వహించబడును కావున పేరూరు గ్రామ పంచాయితీ ప్రజలు పాల్గొనాల్సిందిగా కోరు చున్నాము.

## బిఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా తడికల శివకుమార్ నియామకం.

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 26 మార్చ్ ( తెలంగాణ పత్రిక) బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు గా తడికల శివకుమార్ ను బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మందా ప్రభాకర్ నియమించారు. బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా స్థాయి ముఖ్య నాయకుల సమీక్షా సమావేశానికి ముఖ్య అథిది గా హాజరైన ఆయన ఈ మేరకు ఆదేశాలు జారీచేశారు. కొత్తగూడెం పట్టణం లోని లేపాక్షి హోటల్ మీటింగ్ హాల్ లో సోమవారం నాడు జరిగిన కార్యక్రమం ద్వారా ఈ నియామకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సిఎస్టిబిసి మత మైనారిటీల రాజ్యాంగ హక్కులు ప్రమాదంలో ఉన్నాయని, వారి హక్కులకు బిఎస్పీ రాజ్యాంగ రక్షణ, అమలు పోరాటం బాసటగా ఉంటుంది అని తెలియజేశారు. ప్రజాస్వామ్య శక్తులన్నీ రాజ్యాంగ రక్షణ కొరకు బిఎస్పీ తో కలసి రావాలని పిలుపునిచ్చారు. నూతనంగా జిల్లా అధ్యక్షుడు గా నియమించ బడిన తడికల శివకుమార్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ , పార్టీ కల్పించిన ఈ సదవకాశాన్ని వినియోగించుకుని,పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ఈ సంధర్భంగా నూతనంగా జిల్లా అద్యక్షుడిగా నియమించ బడిన తడికల శివకుమార్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మందా ప్రభాకర్ కి కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు శక్తిమేరకు కృషి చేస్తానని అన్నారూ. ఈ కార్యక్రమం లో జిల్లా పరిధిలో ని బిఎస్పీ నాయకులు పాల్గొన్నారు.



# శ్రీరామనవమి సందర్భంగా ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ

కోరుట్ల తెలంగాణ పత్రిక మార్చి 25.శ్రీరామ నామము రామ నామము రమ్యమైనది శ్రీరామ నామము రామ నామం పలికినంతనే ధన్యం అవును జన్మ కాలం శ్రీ రామ నవమి వేడుకలను పురస్కరించుకొని అఖిల భారత దండి పీఠాధిపతి తెలంగాణ వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో కోరుట్ల పట్టణంలోని శ్రీ సీతా రామాలయంలో ఈ సంవత్సరం మొదటి సారిగా వసంత నవరత్రోత్సవములు మరియు శతరుద్ర సహిత శత చండీ యాగ మహోత్సవములు అత్యంత వైభవోపేతంగా జరుపాలని నిశ్చయించారు. ఈ వేడుకలు పీఠాధిపతులు నాగ సాధువులు ప్రముఖ ప్రవచకుల ఆధ్వర్యంలో తేది 30-03-2025 ఆదివారం రోజు నుండి 07-04-2025 సోమవారం రోజు వరకు అంగ రంగ వైభవంగా జరుపనున్నారు అందుకు సంబంధించిన మంగళహ్వాన కర పత్రికను మంగళవారం రోజున శ్రీ సీత రామాలయ అధ్యక్షులు వనతడుపుల మురళీ



కార్యదర్శి అలువల ప్రభాకర్ రవి చిద్రాల రాములు సునీల్ శంకర్ నారాయణ మరియు ఆలయ ఉత్సవ కమిటి సభ్యులు కలిసి విడుదల చేశారు.

# కరీంనగర్ గల్లీ నుంచి ఢిల్లీ వెళ్ళి జెండా ఎగరేసిన నేత బండి సంజయ్

### - అది బిజెపి తోనే సాధ్యమన్న బిజెపి సిరిసిల్ల నేతలు

సిరిసిల్ల టౌన్ మార్చి 26(తెలంగాణ పత్రిక)కేంద్ర మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, బీఆర్ఎస్ అధినేత పై చేసిన వ్యాఖ్యలను నిరూపించడానికి బిజెపి సిద్ధంగా ఉందని సిరిసిల్లలో ఏ సెంటర్ కి వస్తారో చెప్పాలని బిజెపి సిరిసిల్ల నేతలు సవాల్ విసిరారు. సిరిసిల్లలో బుధవారం ప్రెస్ మీట్ లో బిజెపి సీనియర్ నాయకులు దుమాల శ్రీకాంత్, నాయకులు పల్లికొండ నరసయ్య, ఒడ్నాల శేఖర్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షుడు సుంకరి బాలకృష్ణ, గాలి శ్రీనివాస్, వెలిశాల అభినయ్, సిద్ధి దేవరాజు, కిసాన్ మోర్చ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారి వెంకటేశ్వర్లు, ఎర్రం విజయరామరాజు, దేవులపల్లి శ్రీనివాస్ తో కలిసి మాట్లాడారు. బి ఆర్ ఎస్ నాయకులు తమ పార్టీ నేత బండి సంజయ్ పై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. వారికి తగిన సమాధానాన్ని తమ బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్ సాక్ష్యాధారాలతో సహా బయటపెట్టారని పేర్కొన్నారు. వాస్తవానికి బి ఆర్ ఎస్ నేతలు ప్రశ్నించిన ఐపిఎస్ ఎవరనేది తెలుపుతూ, అతను వారి పక్కనే ఉన్నారని దాన్ని వీడియో క్లిప్పింగ్ ద్వారా ప్రదర్శించారని తెలిపారు. ప్రత్యక్షంగా నిరూపించడానికి తాము సిద్ధమని సిరిసిల్ల లోని గాంధీ, అంబేద్కర్, బస్టాండ్ ఈ కేంద్రాల్లో ఎక్కడకు వచ్చిన తాము నిరూపిస్తామని, ముక్కు నేలకు రాయాల్సిందేనని సవాల్ విసిరారు. గల్లీ లీడర్ అని తమ నేతను పదే పదే అనడాన్ని ప్రస్తావిస్తూ, నిజంగా తమ బిజెపి పార్టీ గల్లీ స్థాయి లీడర్ కు మూడుసార్లు




ప్రధానమంత్రి హోదాను కల్పించిన ఏకైక పార్టీ అని పేర్కొన్నారు. ఇది బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. గల్లీ నుంచి బండి సంజయ్ మొదలెట్టిన ప్రయాణాన్ని ఢిల్లీలో జెండా ఎగరేసే వరకు పార్టీ తీసుకెళ్లిందని పేర్కొన్నారు. కరీంనగర్లో చేసిన అభివృద్ధి పనులు చూసే ఐదేళ్లు మేయర్ గా చేసిన వ్యక్తి బిజెపిలో చేరిన విషయాన్ని గుర్తు చేశారు. దాదాపు 12 వేల కోట్ల పైనే అభివృద్ధి కి సంబంధించి నిధులు తీసుకొచ్చారని అన్నారు. సిరిసిల్ల మున్సిపాలిటీకి దాదాపు 100 కోట్ల నిధులు వచ్చాయని అన్నారు. ఇప్పటికే పదవులు తమ నేతను వరించాయని కొత్తగా ఆశించేది ఏమీ లేదన్నారు. స్థాయిని మరిచి కేంద్ర మంత్రిని విమర్శిస్తున్నారని, భవిష్యత్తులో తమ నాయకుడు బండి సంజయ్ ని విమర్శిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

# రాజన్నను దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు

సిరిసిల్ల, మార్చి 26(తెలంగాణ పత్రిక)రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఈఓ వినోద్ ప్రసాదం అందజేశారు. అనంతరం చైర్మన్, సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వచనం ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# లలితకళా సమితి అధ్యక్షులుగా గోధుర్ మురళి

### - ప్రధాన కార్యదర్శిగా కోటగిరి చైతన్య

మెట్ పల్లి, మార్చి , 26 ( తెలంగాణ పత్రిక )లలితకళా సమితి నూతన అధ్యక్షులుగా గోధుర్ మురళి, ప్రధాన కార్యదర్శిగా కోటగిరి చైతన్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం లలితకళాసమితి భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లుగా ప్రస్తుత అధ్యక్షులు మట్టెల గంగాధర్, లలితకళాసమితి కన్వీనర్, న్యాయ సలహాదారులు మరియు జగిత్యాల జిల్లా రంగస్థల కళాకారుల సమాఖ్య కన్వీనర్ కోటగిరి వెంకటస్వామి లు ప్రకటించారు. నూతన కార్యవర్గంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గా మట్టెల గంగాధర్, ఉపాధ్యక్షులుగా తిరుక్కోవేల లక్ష్మణస్వామి, దేశిరాజు అంజయ్య, బండారి గంగారాం, కోశాధికారిగా తంగళ్లపల్లి నవీన్ కుమార్, సహాయ కార్యదర్శులుగా మహేందర్, సొప్పరి శ్రీనివాస్, జగదీశ్వర్, మర్రి భాస్కర్, సలహాదారులుగా సౌడాల కమలాకర్, మాన్కల గంగాధర్, అందె మారుతి, ఇల్లేందుల అరుణ్ కుమార్, పరాంకుశం నర్సయ్య,





నాట్యాచార్యులుగా భూపతి గౌడ్, పిన్నమ్ శెట్టి మధు, బండి చంద్రశేఖర్, అనిల్, మీడియా ఇంచార్జ్ లు గా ఎలిగేటి కృష్ణ, గంగా శ్రీనివాస్, సంజీవ్, దుంపేట స్వామిగౌడ్, తరి రాజశేఖర్, కార్యవర్గ సభ్యులుగా రాజారామ్, యస్. ఏ. రాజు, పి.ఎల్.రెడ్డి, ఎం.డి. షాబీర్, ఎం.విజయ్,దినేష్, నాగభూషణ్, బండి రవి, బి. భూమయ్య లను ఎన్నుకున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు.

# బీసీ కులాల స్థితిగతులు తెలుసుకునేందుకు పర్యటన

### - బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, సభ్యులు

వేములవాడ, మార్చి26(తెలంగాణ పత్రిక)బీసీ కులాలలోని పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి, తమ్మల కులాల స్థితిగతులను తెలుసుకునేందుకు తాము ఇక్కడికి వచ్చామని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ చైర్మెన్ గెస్ట్ హౌస్ ఆవరణలో మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సోషియో, ఎకనామిక్ కుల గణన సర్వే నిర్వహించి, అసెంబ్లీ లో బీసీల రిజర్వేషన్ పెంపు బిల్లు ఆమోదించిందని వెల్లడించారు. తమ కులం పేరు విద్యాలయాలు, ఉద్యోగ స్థలాల్లో పిలుచు కునేందుకు ఇబ్బంది పడుతున్నామని, ప్రత్యామ్నాయ పేరు ఇవ్వాలని పిచ్చగుంట్ల, బుడబుక్కల, దొమ్మరి వారు విజ్ఞప్తులు అందజేశారని వివరించారు. వారి కులాల పేరు మార్పు కోసం ఇప్పటికే



ఆయా కులాల ప్రతినిధులతో చర్చించామని తెలిపారు. విజ్ఞప్తులు అందజేసిన వారి స్థితిగతులు నేరుగా తెలుసుకునేందుకు జిల్లా పర్యటనకు తాము వచ్చామని చైర్మెన్ పేర్కొన్నారు. పరిశీలన అనంతరం ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. జిల్లాలోని వేములవాడ, సిరిసిల్ల లోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోతారంలో సిసి రోడ్ పనుల ప్రారంభం

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 26 కథలాపూర్ మండలం పోతారం గ్రామంలోని శుక్రవారం మర్రవ దేవాలయం వద్ద కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో మంజూరు అయినటువంటి సిసి రోడ్ పనులను ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బండ అంజయ్య, లోక్య నాయక్, బండ రాజం, మాజీ సర్పంచ్ ధర్మపురి జలంధర్, గ్రామ శాఖ అధ్యక్షులు గొల్లపల్లి రాజ మల్లయ్య, పాలెపు నరేష్, బూత్ కమిటీ అధ్యక్షులు యాటకర్ల నరేందర్, పడకంటి శ్రీధర్, యాటకర్లఅశోక్ , నక్క దేవయ్య బిజెపి నాయకులు పాల్గొన్నారు



# ఘనంగా గ్రామ గ్రామాన పోచమ్మ బోనాలు..

### - ఉగాదిని పురస్కరించుకుని బోనాలతో కదిలిన మహిళలు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 26.వీణవంక మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని, బుధవారం పోచమ్మ బోనాలను గ్రామ గ్రామాన హిందూ భక్తులు ఘనంగా జరుపుకున్నారు. పోచమ్మ బోనాల ఉత్సవాలను వీణవంకలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గ్రామ దేవతలైన పోచమ్మ తల్లికి మహిళలు నైవేద్యాలు తయారు చేసుకుని , బోనాలను అలంకరించుకుని, అమ్మవారికి పసుపు, కుంకుమ, ధూపం వేస్తూ, యాట పిల్లలను, బెల్లం పానకం,కల్లు,నైవేద్యం సమర్పించి, టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. కోరిన కోరికలు తీర్చే పోచమ్మ తల్లులకు వారి రూపమైన బట్ట పిలికలతో తయారుచేసిన చిలుకలను కట్టి దేవతను ప్రార్థించారు. భక్తులు మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో,సుభిక్షంగా, పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో తులతూగాలని, ప్రతి సంవత్సరం పోచమ్మ తల్లికి బోనాల సమర్పించి, యాట



పిల్లలతో మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుందన్నారు. ఈ ఉత్సవాలలో యాదవ కుల పెద్దలు దడ శ్రీనివాస్,మల్లెత్తుల సదానందం, దడ యాదగిరి, వేణు, మధు, అఖిల్, భద్రయ్య, దడ రాజైలు, దడ కొమురయ్య,దడ రవీందర్, దడ చంద్రయ్య,దడ ఎలయ్య, మహిళా భక్తులు సునీత, అరుణ, సరోజన, రమ,రజిత, లావణ్య, మమత, రాధ, కుల బంధువులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఫోటో కొట్టు... పౌష్టికాహారం పట్టు..

కథనాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 26 కథలాపూర్ మండలంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీ పారదర్శకంగా ఉండాలని ప్రభుత్వం ప్రత్యేకంగా యాప్ ఏర్పాటు చేసింది యాప్ లో లబ్ధిదారులు ఫోటో కొట్టి వారి వివరాలను నమోదు చేసి పౌష్టికాహారం పంపించేస్తున్నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ హైమద్ బేగం బుధవారం తెలిపారు మండలంలోని 19 గ్రామాల్లో అంగన్వాడి కేంద్రాల్లో ఇదేవిధంగా పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు



# ప్రభుత్వాలు మారిన పూర్తికాని గొల్లపల్లి బ్రిడ్జి నిర్మాణం..

### - ఏండ్లుగా ఎదురుచూస్తున్న ప్రయాణికులు..

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 26.వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామ పరిధిలోని గొల్లపల్లి బ్రిడ్జి నిర్మాణం ఏండ్లు గడుస్తున్న పూర్తి కావడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం వస్తున్నారు. వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రయాణికులు, ఈసారి వర్షాకాలం వరకు బ్రిడ్జి పనులు పూర్తవుతాయని ఆశతో ఎదురుచూస్తున్నారు. గత వర్షాకాలంలో బ్రిడ్జి పనులు ప్రారంభం కాక, తాత్కాలిక రోడ్డు వేయగా, చెరువు నుండి వచ్చే అధిక నీటి ప్రవాహానికి తాత్కాలిక రోడ్డు తెగిపోవడంతో, కరీంనగర్ కి వెళ్లే బస్సులను ఊటూరు మీదుగా రూట్ మ్యాప్ మార్చడం జరిగింది. పచ్చునూర్ - గొల్లపల్లి మధ్య రోడ్డు తెగిపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మళ్లీ తాత్కలిక రోడ్డు వేసి మార్గాన్ని పునః ప్రారంభించారు. కానీ, మట్టి రోడ్డు అవడంతో దుమ్ము ధూళితో ప్రయాణికులు, వాహనదారులు ప్రమాదాలను చవిచూస్తున్నారు. జమ్మికుంట- కరీంనగర్ పట్టణాలను కలిపే రోడ్డు మార్గంలో రోడ్డు



విస్తరణ పనులు, వెంటనే పూర్తిచేసి, ప్రమాదాలను అరికట్టాలని, ఏండ్లు గడుపుతున్న సంబంధిత కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, రవాణా శాఖ అధికారులు వెంటనే స్పందించి, బ్రిడ్జి నిర్మాణ పనులను పునః ప్రారంభించాలని మండల వాహనదారులు, ప్రయాణికులు, ప్రజా ప్రతినిధులను, జిల్లా అధికారులను, మండల అధికారులను వేడుకుంటున్నారు

# నవోదయ స్కూల్లో సీట్లు సాధించిన ఇద్దరు విద్యార్థులు

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 26 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలానికి చెందిన శంభోజి శశాంక్, దుంపేట గ్రామానికి చెందిన గుండేటి తనుశ్రీ అనే విద్యార్థులు నవోదయ స్కూల్ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చాటి సీటు సాధించారని గ్రామస్తులు బుధవారం తెలిపారు శశాంక్ కథలాపూర్ లోని ఓ ప్రైవేట్ స్కూల్లో, తనుశ్రీ స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్నారువ్ నవోదయ సీటు సాధించిన ఇద్దరు విద్యార్థులను గ్రామస్తులు అభినందించారు



# ప్రభుత్వ స్థలాలు అక్రమనకు గురికాకుండా చర్యలు తీసుకుంటాం

మార్చి 26 (తెలంగాణ పత్రిక) జగిత్యాల మండలం బుధవారం రోజున జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో అక్రమనకు గురైన 90 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని సంబంధిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో సర్వే నెంబర్ 251, 437,సర్వే నెంబర్ కు సంబంధించి దాదాపు 90 ఎకరాల్లో ప్రభుత్వ అసైన్ ల్యాండ్ కు సంబంధించిన సర్వే చేపట్టడం జరిగింది. సర్వే తర్వాత ఏవైతే ఆక్రమించిన భూములు ఉన్నాయో అవి అన్నీ కూడా పి ఓ టి యాక్ట్ క్రింద క్యాన్సల్ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ స్థలంలోని సర్వేనెంబర్ 437,251, లో ఆన్ రికార్డు పరంగా ప్రభుత్వం భూమి అని అన్నారు. ఇట్టి భూములలో ఇటుక బట్టి వ్యాపారం చేయడం అంతా కూడా ప్రత్యక్షంగా చూడడం జరిగింది వాళ్లకి ప్రభుత్వం పరంగా ఇదివరకే వార్నింగ్ ఇవ్వడం అనేది జరిగింది. కావున చివరి సారీ గా వార్నింగ్ ఇచ్చి వారందరికీ 48 గంటల లోపు



ప్రభుత్వ స్థలంలో ఉన్న అంతా కూడా కాలి చేయమని ఆదేశాలు జారీ చేయనైనది .లేనియెడల ప్రభుత్వ పి ఓ టి యాక్ట్ ప్రకారం ప్రభుత్వ స్థలంలో వ్యాపారాలు చేసుకున్నందుకు గాను వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేస్తూ సీజు చేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని తెలిపారు.కలెక్టర్ వెంట ఆర్డీవో శ్రీనివాస్ ఎమ్మార్వో , సర్వేయర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జి.డి.కె 11 ఇంక్లయిన్ రికార్డ్ బ్రేక్...

**- అధికారులను,ఉద్యోగులను అభినందించిన జి ఎం లలిత్ కుమార్.**



గోదావరిఖని :మార్చి26( తెలంగా ణ పత్రిక ప్రతినిధి).అర్జీ 1 ఏరియా జిడికె 11 ఇంక్లైన్ లో 65,100 టన్నుల బోగ్గు డిస్పాచ్ టార్గెట్ ఉండగా కార్మికులు 6రోజుల ముందుగానే .66,901.82 టన్నుల బొగ్గును డిస్పాచ్ చేశారు. ఇది 103 శాతంగా జరిగింది.ఈ సందర్భంలో గని అధికారులను, ఉద్యోగులను సింగరేణి ఉ న్నతాధికారులను అర్జీ.1 జిఎం డి.లలిత్ కుమార్ అభినందించారు..

# అత్యంత ప్రతిభావంతమైన విద్యార్థుల జాబితా లో పెంబట్ల విద్యార్థి



సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) మార్చి 26 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ,పాఠశాలలో 2025 సంవత్సరం 6వ తరగతుల (జె.ఎన్.వి)కి 80 మంది అత్యంత ప్రతిభావంతులైన ఉత్తీర్ణులైన విద్యార్థుల జాబితాలో పెంబట్ల గ్రామానికి చెందిన మైదం ప్రభాకర్–లావణ్య దంపతుల ప్రథమ పుత్రుడు ప్రణవ్ మేఘశ్యామ్ ఉత్తీర్ణ సాధించి జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించిన విద్యార్థిని ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు అభినందించారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన జిల్లా అడిషనల్ డిఆర్ డిఓ



కథనాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 26 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలం పోసానిపేట గ్రామంలో ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీలు చేస్తున్న పనులను జిల్లా అడిషనల్ డిఆర్ డిఓ మదన్మోహన్ బుధవారం పరిశీలించారు గ్రామ శివారు తవ్వే పనులను కూలీలు చేస్తున్నారు కూలీలకు ఏమైనా సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆయన వెంట ఎంపీడీవో శంకర్, ఏపీవో రాజేందర్, కార్యదర్శి సులోచన, నరేష్ ఉన్నారు

# ముంపు గ్రామాల ప్రజలకు నష్టపరిహారం ఇచ్చి ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి


**- మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్**

వేములవాడ మార్చి 26 తెలంగాణ దినపత్రిక వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో మిడ్ మానేరు ముంపు గ్రామ నిర్వాసితులకు ప్రభుత్వం ఇస్తానన్న 504000 రూపాయలు వెంటనే ఇవ్వాలని, ముంపు గ్రామాలలో ఇంకా పెండింగ్ లో ఉన్న ఇండ్ల నష్టపరిహారం, పట్టాలు, ప్యాకేజీ ఇచ్చి ముంపు గ్రామ నిర్వాసితులకు ఉపాధి చూపించగలరని స్థానిక %వీ=ా% కార్యాలయంలో డిప్యూటీ %వీ=ా% గారి ద్వారా ప్రభుత్వం దృష్టికి చేరే విధంగా వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్, సీనియర్ నాయకులు లింగపల్లి శంకర్, ఏరెడ్డి రాజిరెడ్డి,ప్రధాన కార్యదర్శులు చంద్రగిరి ప్రశాంత్,నర్సింగోజు



శంకర్, ఉపాధ్యక్షులు బిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ఎరుగోక్కుల రమేష్,తిప్పారవేని రాజు, జింక శ్రీనివాస్, కార్యదర్శి కొలునురి సంజీవ్ రెడ్డి,కోశాధికారి సోలంకి అరవింద్, అధికార ప్రతినిదులు కర్రె పవన్, విశ్వనాధం శ్రీధర్ ,తదితరులులి

# రాజన్నను దర్శించుకున్న బీసీ కమిషన్ చైర్మన్, సభ్యులు





వేములవాడ,మార్చి,26, తెలంగాణ పత్రిక. రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, శ్రీమతి రంగు బాలలక్ష్మి బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కమిషన్ చైర్మన్, సభ్యులకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఈఓ వినోద్ లడ్డు ప్రసాదం అందజేశారు. అనంతరం చైర్మన్, సభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వచనం, ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన కుటుంబాలకు వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరామర్శ...

గోదావరిఖని:మార్చి 26(తెలంగాణ పత్రిక ప్రతినిధిరామగుండం నియోజకవర్గం అంతర్గాం మండల పరిధిలోని పెద్దంపేట గ్రామంలో బండి ప్రసాద్ గౌడ్, మేరుగు కుమార్ గౌడ్, అనే ఇద్దరు గ్రామస్తులు, ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఇంటి పెద్దను కోల్పోయిన రెండు కుటుంబాల సభ్యులను కలిసి పరామర్శించి, వీహెచ్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్గాం మండల మాజీ జడ్పిటిసి ఆముల నారాయణ చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. వాళ్ళ కుటుంబానికి భవిష్యత్తులో పూర్తి భరోసాను అందిస్తామని వీహెచ్ఆర్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఆముల నారాయణ మాట్లాడుతూ విషయాన్ని విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డికి తెలుపగానే వెంటనే స్పందించి, వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయంని అందించాల్సిందిగా తెలిపారని, వారికి పెద్దంపేట గ్రామ ప్రజలందరికీ తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నానీ, భవిష్యత్తులో



బాధిత కుటుంబాలకు పూర్తి భరోసాను వీహెచ్ఆర్ ఫౌండేషన్ అందిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దంపేట్ మాజీ సర్పంచ్ మేరుగు గురువయ్య, బీఆర్ఎస్ నాయకులు మధుకర్ రెడ్డి, పెద్దంపేట్, ఫౌండేషన్ సభ్యులు కోడిపుంజుల గురువేష్ తో పాటు, స్థానిక గ్రామ ప్రజలు, రామగుండం నియోజకవర్గ వివిధ డివిజన్ల వేహెచ్చర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు,

# బీసీ కమిషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన రాష్ట్ర రజక సంఘం కన్వీనర్ మైలారం రాము

**- చట్టసభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై బీసీ కమిషన్ నేతలకు కృతజ్ఞతలు.**

వేములవాడ,మార్చి,26, తెలంగాణ పత్రిక.ఈ మధ్య కాలంలో చారిత్రాత్మక మైనటువంటి బీసీ రిజర్వేషన్ బిల్లు చట్టసభల్లో ఆమోదం పొందిన శుభ సందర్భంగా నేడు వేములవాడలో పర్యటిస్తున్న రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వారి బృందానికి రాష్ట్ర రజక సంఘం కన్వీనర్, వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైలారం రాము ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాజన్న ఆలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిసి రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మధ్యకాలంలో వీరనారి చాకలి ఐలమ్మ పేరును కోటిలోని మహిళా యూనివర్సిటీకి ప్రతిపాదించడం చాలా గొప్ప విషయమని ఇది యావత్ రజక కులానికి గర్వకారణమని కొనియాడారు. అనేకమంది బీసీ కులాలు ఇప్పటికి కూడా చేతివృత్తులపైనే ఆధారపడుతున్నారని వారి ఆర్థిక సామాజిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం బీసీ కమిషన్ ద్వారా మరింతగా



తోడ్పాటు అందిస్తే బీసీ కులాలు అభివృద్ధి దిశగా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని ఆయన ఆకాంక్షించారు. బీసీల అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు తెలియజేశారు. వారి వెంట స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతలు బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మడేలేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి

వేములవాడ,మార్చి,26, తెలంగాణ పత్రిక. వేములవాడ నియోజకవర్గంలోని వేములవాడ అర్బన్ మండలం చింతల్ ఠాన గ్రామంలో జరుగుతున్న "శ్రీ మడేలేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం"లో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు %ఆ% బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి %ఆ% రాఘవ రెడ్డి, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, మాజీ జెడ్పీటీసీ మ్యాక రవి, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ ఆర్.సీ రావు, బూర బాబు,ఛ్టైర్ల మురళి, లింగంపల్లి రాజయ్య, లింగారావు, అభిమన్యు, ముత్త మహేష్, ప్రమోద్, రజక సంఘం సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# పోరుకంటి ఓ ఫోర్ ట్వంటీ...

**- యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కుడిదెల శివ**

**- రామగుండం అభివృద్ధిని బొందల పెట్టి దొంగ పాదయాత్రలా..**

**- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ చేసే అభివృద్ధి ని చూసి జీర్ణించుకోలేని బిఆర్ఎస్ నాయకులు.**

గోదావరిఖని:మార్చి 26( తెలంగాణ పత్రిక ప్రతినిధి) గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ నాయకుల పై యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కుడుదెల శివ కన్నెర చేశాడు రామగుండం పేరిట అవినీతిని ప్రోత్సహించిన టిఆర్ఎస్ నాయకులకు ప్రజాక్షేత్రంలో తిరిగే అర్హత లేదని అందుకే కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక పోరుకంటి 420 అంటూ దుయ్యబట్టారు. పాదయాత్ర పేరిట ఎర్రవెల్లి కి కెసిఆర్ మన్నలను పొందడానికి రాబోవు కాలంలో ఎలాగూ గెలిచే అవకాశం లేదని రామగుండం ప్రజలను మోసం చేసి కెసిఆర్ దగ్గరికి వెళ్లి ప్రభుత్వానికి ఇవ్వాల్సిన వినతి పత్రాలను అధికారంలో లేని కేసీఆర్



కు ఇవ్వడం ఏందని అక్కడే బీఆర్ఎస్ వాల్ల దొంగబుద్ధి బయటపడిందని దానిని రామగుండం ప్రజలందరూ గమనిస్తున్న విషయము మర్చిపోవద్దని తెలియజేశారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ రామగుండాన్ని అభివృద్ధి చేస్తుంటే జీర్ణించుకోలేక కాంగ్రెస్ పార్టీపై వ్యక్తిగత విమర్శలకు దిగితే ఊరుకునేది లేదంటూ ప్రెస్ క్లబ్ వేదికగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యువజన పట్టణ అధ్యక్షుడు కుడిదెల శివ, %చీూఖ×% రామగుండం నియోజకవర్గం అధ్యక్షుడు దాసరి విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# అర్జీ-2 ఓసిపి ఆఫీసర్ కు హార్ట్ స్ట్రోక్...

గోదావరిఖని :మార్చి 26(తెలంగాణ పత్రిక ప్రతినిధి ) ఈరోజు ఉదయం తెల్లవారుజామున సుమారు మూడు గంటల సమయంలో అర్జీ టు ఓసిపి త్రీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజు గుండెపోటుతో గోదావరిఖని ఏరియా హాస్పిటల్ కి తరలించే లోపు చనిపోవడం జరిగింది ఆఫీసర్ రాజు డెడ్ బాడీని గోదావరిఖని ఏరియాస్పత్రిలో ఉంచడం జరిగింది. అర్జీ టు ఓసిపి అధికారులు ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి ని తెలియజేశారు.



# మానవత్వం చాటుకున్న ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు

బోయినిపల్లి (తెలంగాణ పత్రిక, మార్చి,26) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో ఇటీవల ప్రమాదవశాత్తు మరణించిన సురకాని మల్లేశం,కుటుంబానికి అతని కుమారుడు గౌతమ్, తో చదువుకునే ఆనంద్ విద్యనికేతన్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తమతో చదువుకునే స్నేహితుడి తండ్రి ప్రమాదవశాత్తు చనిపోయాడని విద్యార్థులు తమ వంతు 2800 రూపాయలు ఆర్థిక సహాయం చేసి పిల్లలు దేవుళ్ళతో సమానం అనే మాట నిజమని నిరూపించుకున్నారు చిన్న పిల్లలు అయినా పెద్ద మనసుతో వీళ్ళు చేసిన పనికి ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలిపారు, అలాగే ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ టీచర్స్ యాజమాన్యం కలిసి 8900 రూపాయలు సురకాని మల్లేశం కుటుంబానికి ఆర్థిక సహాయంగా అందజేశారు ఈ కార్యక్రమంలో ఆనంద్ విద్యానికేతన్ హై స్కూల్ ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు స్కూల్ టీచర్స్ స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు



## వేములవాడ ఏరియా ఆసుపత్రికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెత్త బుట్టలు అందజేత




వేములవాడ,మార్చి,26, తెలంగాణ పత్రిక వేములవాడ ఏరియా ఆసుపత్రికి, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెత్త బుట్టలు, తదితర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కటుకం శ్రీనివాస్, సెక్రటరీ బాశెట్టి శ్రీనివాస్, పర్యవేక్షకులు డాక్టర్ పెంచలయ్య, ఆనంద రెడ్డి, నాగ రమేష్, తీగల వెంకటేశ్వరావు, ఎరవెల్లి రాజశేఖర్, తదితరులు ఉన్నారు.

# ప్రవచన శిరోమణి - బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు శిష్యుడు శ్రీనివాస్ గురువు గర్శకుర్తి గ్రామాన్ని మార్చేస్తాడా?

### - మహాభారతం140 రోజుల ప్రవచనాలతో గర్షకుర్తిని భక్తులతో ముంచేస్తాడు అంటున్న జనం

గంగాధర మండలం (తెలంగాణ పత్రిక మార్చి 26)గర్శకుర్తి గ్రామంలో మహాభారతం ప్రవచనాలు వింటున్న భక్తుల మాటలు గురువు ప్రవచనాలు మొదలుపెట్టి 25 రోజులు అవుతుంది కానీ ఇప్పటివరకు గర్శకుర్తి లో భక్తులు హృదయాలు నిండిపోయిన శ్రీనివాస గురువు ప్రవచనాలువృత్తి ధర్మం నిర్వర్తిస్తూ, ప్రవృత్తి ఎంత బాగా నిర్వర్తించ వచ్చో శ్రీ చాగంటి కోటేశ్వర రావు గురువును మించిన శిష్యుడు అనిపించేలా గర్శకుర్తి ప్రజల గుండెల్లో నిలిచిపోయేలా ప్రవచనాలు శ్రీనివాస గురు గారిని చూసి నేర్చుకోవచ్చు అంటే అతిశయోక్తి కాదు.ఆయన మాట్లాడితే వృద్ధులు,యువతీ యువకులు మైమరచిపోయి వొళ్ళంతా చెవులు కోసుకునేలా వింటారు. ఆయన పద్యంచదివితే శ్రవణాలలోఅమృతధార కురిసినట్టు ఉంటుంది. సనాతనధర్మం గురించి అలవోకగా చెబుతుంటే, ఆయన మాట తడబడగా విన్నవాళ్ళు లేరు. మార్కండే ఆలయంలో, సభలోనో మాట్లాడితే గ్రామంలో పెట్టిన మైకులకు వారి మాటలకు నీలమై పోతున్న భక్తులు, టీవీలు స్విచ్ ఆఫ్ చేసి మరియు చేనేత కార్మికులు సాంచెలు బంద్ చేసి వింటున్నా భక్తులు జనాలకి బయట ఎన్నిపనులున్నా ముగించుకొని సాయంత్రం 6:00 నుండి 9:00 వరకు వారు చెప్పే ప్రవచనాలు ఆఘమేఘాలమీద ఇంటికిచేరిపోయి, మనసునిండా హిందూ ధర్మం నింపుకొనేలా చెయ్యగల మహిమ ఆయన మాటలకే ఉంది. కేవలం మాటకి మనుషులు మారతారా? అంటే - ఆయన చెపితే మారతారు అంటున్నారు రామాయణం, భారతం, భాగవతం, తెలుగుభాషలో వివరించి చెప్పడం ఆయన పని అందుకే గురువుల అవసరం నేటికాలంలో చాలా ఉంది, అప్పుడే ప్రజలలో నేరప్రవృత్తి తగ్గుతుంది అని నొక్కి చెప్తున్నారు. అందుకే తనవంతుగా విస్తృతంగా ధర్మప్రచారం చేస్తున్నారు. ఇప్పటివరకూ ఆయన ప్రవచనములకు మా గర్షకుర్తిలో దేవుని రూపంలో వచ్చిన శ్రీనివాస గురువు గారికి మరియు వీరిని గ్రామానికి తెచ్చి మైకులు పెట్టి కష్టపడి నా ప్రతి



ఒక్కరికి పేరుపేరునా రుణపడి ఉంటామని చెప్తున్న గ్రామ ప్రజలు

# రేపటి మహిళా బీడీ కార్మికుల ధర్నాను విజయవంతం చేయండి

### - మహిళా బీడీ కార్మికులకు మండల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పిలుపు

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,26)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా బీడీ కార్మికులకు, 4000 రూపాయలు, సాధారణ మహిళలకు 2500, సబ్సిడీ సిలిండర్ పథకాన్ని అమలు చేస్తామని, అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తికావస్తున్న కూడా అమలు చేయడం లేదు. ఈ పథకాలన్నీ అమలు చేయాలని బోయినిపల్లి మండల రెవెన్యూ అధికారి కార్యాలయం కి ధర్నా రూపంలో నిరసన తెలియజేసి, వినతిపత్రం అందజేసే కార్యక్రమం ఉంటుంది కాబట్టి ఈ మండల గ్రామాల మహిళా కార్మికులు పెద్ద ఎత్తున ఉదయం 11 గంటల వరకు రావాలని భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు,(సి పి



ఐ ఎం) మండల కన్వీనర్ గురజాల శ్రీధర్, పత్రికాముఖంగా తెలియజేయడం జరుగుతుంది.

# భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గా షేక్ అస్లాం..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,మార్చ్ 26, (తెలంగాణ పత్రిక) శేరిలింగంపల్లి నియోజక వర్గం కి చెందిన ప్రముఖ మైనారిటీ నాయకుడు షేక్ అస్లాం భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వనం మహేందర్ చేతుల మీదుగా శేరిలింగంపల్లి పార్టీ ఇంచార్జ్ గా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం షేక్ ఇస్లాం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జి గా నియమించినందుకు సోదరులు వనం మహేందర్ కు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలో భీమ్ ఆర్మీ ఆజాద్ సమాజ్ పార్టీని బలోపేతం చేయడానికి యువత భాగస్వామ్యంతో ప్రణాళిక ప్రకారం పనిచేస్తాం అని తెలిపారు. అలాగే సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్నా తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేశా అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ అధ్యక్షులు



ఎండీ రఫీక్, వైస్ ప్రెసిడెంట్ ఇస్మాయిల్, ఆజం అలీ, అఖిల్, సాజిత్, శ్రీనివాస్, జంగిర్ తదితరులు పాల్గొనీ అస్లాం కి శుభాకాంక్షలు,అభినందనలు తెలిపారు..

# పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ జరపాలి

### -క్రైస్తవ హక్కుల రక్షణ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. బెన్నీ



జగిత్యాల జిల్లా, మార్చి 26 (తెలంగాణ పత్రిక) :క్రైస్తవ నాయకులు, దేవుని సేవకులు పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణం తీవ్ర బాధాకరమని, క్రైస్తవ లోకానికి తీరనిలోటని క్రైస్తవ హక్కుల రక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఎం. బెన్నీ ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న మంగళవారం ఆంధ్రప్రదేశ్ లోని రాజమండ్రి దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించడం పట్ల పలు అనుమాలకు దారి తీస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోని న్యాయం చేయాలని కోరారు. ప్రస్తుతం క్రైస్తవులకు రక్షణ కరువైన పరిస్థితి నేలకొందని, ఇక ముందు రాష్ట్రంలో క్రైస్తవులపై ఎలాంటి దాడులు జరుగకుండా ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని, రక్షణ కల్పించాలని ఈ సందర్భంగా కోరారు.

# ప్రాపర్టీ టాక్స్ వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ జిహెచ్ఎంసి అధికారులకు. మౌలిక వసతులపై లేదు సిపిఐ రామకృష్ణ..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం,మార్చ్ 26,(తెలంగాణ పత్రిక)జిహెచ్ఎంసి చందానగర్ సర్కిల్ 21. ఈగలు దోమలు రోడ్లపై చెత్త బస్తీల లో.రోడ్లను ఊడవడం లేదు శానిటేషన్ వాళ్లు. శానిటేషన్ సూపర్వైజర్లను అడుగుతే మెయిన్ రోడ్లను ఉడవాలని మా ఆఫీసర్లు చెప్పారని అంటున్నారు. కనీసం వారనికొకసారి అయినా రోడ్లను ఉడవడం లేదని ప్రజలు అంటున్నారు. రోడ్లన్నీ చెత్త చెదారంతో నిండి ఉన్నాయని వాటికి తోడు దోమలు కాటు వేయడంతో మలేరియా డెంగు విష జ్వరాలు ప్రభావిలే ప్రమాదం ఉందని ప్రజలు మా గోడు ఎవరు వింటారని. ఎవరికి చెప్పుకోవాలని అర్థం కాని స్థితిలో ఉన్నామని వాపోతున్నారు దయచేసి దోమల పొగను కొట్టాలని. బస్తిలలో రోడ్లను ఉ డిపించి శుభ్రపరచాలని చెత్తను వెంట వెంటనే తొలగించాలని . వీధిదీపాలను ఏర్పాటు . బస్తీలలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని కోరినారు.సిపిఐ శేర్లింగంపల్లి నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో. జిహెచ్ఎంసి కమిషనర్ గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ




కార్యక్రమంలో సిపిఐ రామకృష్ణ. నియోజకవర్గ కార్యదర్శి. జిల్లా కౌన్సిల్ సభ్యులు కే చందు యాదవ్. మండల ఏఐటియుసి అధ్యక్షులు తుపాకుల రాములు జట్టి.శ్రీనివాస్. బి నారాయణ. రఘు. ఎస్.కొండలయ్య. అంజి తదితరులు పాల్గొన్నారు

# జమ్మికుంట మండల బీఎస్పీ పార్టీ అధ్యక్షునిగా మహేందర్

హుజురాబాద్ మార్చి 26 (తెలంగాణ పత్రిక) బహుజన్ సమాజ్ పార్టీ జమ్మికుంట మండల అధ్యక్షులు గా తనుగుల గ్రామానికి చెందిన దాసరపు మహేందర్ ఎన్నికయ్యారు.బీఎస్పీ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు మంద సమ్మయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో మహేందర్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జోనల్ కోఆర్డినేటర్ మారేపల్లి మొగిలయ్య గారు, జిల్లా ఉపాధ్యక్షులు పల్లె ప్రశాంత్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఈదునూరి రమేష్, అసెంబ్లీ ఉపాధ్యక్షుడు పెరుక శ్రీనివాస్, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి మంతెన సంపత్, కార్యదర్శి రేణిగుంట్ల రంజిత్,



కోశాధికారి రాచపల్లి రమేష్, సీనియర్ నాయకులు గిన్నారపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేందర్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి-మార్చి 26:- బోథ్,నేరడిగొండ మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో బి ఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చిలుకూరి నరేందర్ అలాగే బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు గంగాధర్ లను కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలుతెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులకు ఆకర్షించులైనా కాంగ్రెస్ పార్టీ లో చేరడానికి మగ్గు చూపిస్తున్నారని,బోథ్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ నియోజకవర్గాన్ని అభివృద్ధి మార్గంలో నడిపిస్తున్న తీరు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నమని తెలియజేశారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల పోతన్న, అమృతరావ్ పాటిల్, చట్లపల్లిఅనిల్, పాలశంకర్, నాయుడు రవి సద్దాం



,విద్యాసాగర్ రెడ్డి, శివాజీ తదితరులు ఉన్నారు.

# ఇఫ్తార్ విందు కోసం బోథ్ నియోజకవర్గనికి 3 లక్షల రూపాయలు ఆడే గజేందర్

- రంజాన్ పర్వదినాన సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందులు ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి- మార్చి26:-బోథ్ అసెంబ్లీ నియోజకవర్గనికి రూ.3 లక్షలు నిధులు మంజూరు చేశారని బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఆడే గజేందర్ తెలిపారు. ఈ సంధ్భంగా వారు మాట్లాడుతూ మత సమారాస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందులని తెలిపారు. నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , జిల్లా ఇంఛార్జి మంత్రి సీతక్క , బోథ్ నియోజకవర్గ మైనారిటీల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో పాఠశాల తనిఖీ..

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-మార్చి 26:- ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ మరియు కన్వీనర్ దిద్దీ సుధాకర్ ఆదేశానుసారం ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ హైదర్ గారి ఆధ్వర్యంలో నర్సాపూర్(జి) మండల కేంద్రంలోని ఎస్టీ బాలుర (హాస్టల్) వసతి గృహం ని బుధవారం రోజున సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థుల సౌకర్యాలను అడిగి తెల్సుకున్నారు, పిల్లలు అన్ని సౌకర్యం గానే ఉన్నాయని కాని మాకు డైనింగ్ హాల్ టేబుల్ లేదు అని హైదర్ తో చెప్పడం జరిగింది, అనంతరం హాస్టల్ వార్డెన్ తో మాట్లాడి కూడా సమస్యలను అడిగి తెల్సుకున్నారు, పిల్లల ఆరోగ్యాల గురించి ఏఎన్ఎం ని అడిగి తెలుసుకున్నారు, ఈ కార్యక్రమంలొ పార్టీ నాయకులతోపాటు, సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ వినోద్ కుమార్ , తదితరులు పాల్గొన్నారు.



# దళితులకు లేని వైకుంఠధామం...

( నిర్మల్ ఆర్సీ ) లక్ష్మణచందామండలం మార్చి 26( తెలంగాణ పత్రిక)లక్ష్మణ్ చందా మండల కేంద్రంలోని దళితులకు నేటి వరకు నిర్మించని స్మశాన వాటిక కొన్ని దశాబ్దాలుగా వీడని సమస్య గా మారిన దళితుల స్మశాన వాటిక సమస్య ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన తాతల కాలం నుండి మనుమల వరకు అనగా నేటి వరకు పట్టించుకోని ప్రభుత్వ అధికారులు పలుమార్లు విషయం చెప్పిన చూసి చూడనట్లు వదిలేస్తున్న అధికారులు మండల కేంద్రంలో రెండు వైకుంఠ దామాలకు అనుమతులు వచ్చిన నిధులు వచ్చిన స్థలం లేదని చేయలేని గత ప్రభుత్వాలు రాజకీయ విమర్శలతో ఒకరిపై ఒకరు అబండాలు వేసుకుంటూ కాలం వెళ్లదీస్తున్న గత ప్రభుత్వ మరియు ప్రస్తుత ప్రభుత్వ యంత్రాంగం, లక్ష్మణ చందా గ్రామ అభివృద్ధి కమిటీ దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన పట్టించుకోని గ్రామ అభివృద్ధి కమిటీ దళితులను



చులకనగా చూస్తున్న అటు అధికారులు ఇటు లక్ష్మణచందా గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు

# మహేంద్ర బొలెరో టైర్ పలికి వాహనం బోల్తా



తెలంగాణ పత్రిక- బోథ్ ఆర్సి-మార్చ్ 26:- బోథ్,గుడిహత్నూర్ మండల కేంద్రంలోని మంగళవారం రోజున రోడ్డు ప్రమాదం జరిగిందని ఎస్సై మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం మహేంద్ర బొలెరో అదిలాబాద్ వైపు నుండి ఇచ్చోడ వైపుగా ఫ్రీడమ్ ఆయిల్ లోడ్ తో వస్తున్న క్రమంలో గుడిహత్నూర్ ఎక్స్ రోడ్ జాతీయ రహదారి పైన మహేంద్ర మ్యాక్స్ వాహనం యొక్క వెనుక భాగంగా టైరు హఠాత్తుగా పేలడంతో బొలెరో వాహనం బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణానిష్టం జరగలేదని అయితే ఈ ప్రమాదంలో ఎంత నష్టం జరిగిందో తెలియాల్సి ఉ ఒదని ఎస్సై మహేందర్ తెలిపారు. ఈ క్రమంలో పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ జామ్ కాకుండా వాహనాలు కు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ న్యూ క్లియర్ చేయడం జరిగింది.

# పంచాయతీ ఎన్నికలపై కొనసాగుతున్న సస్పెన్స్..!!

## - నెలలు గడుడుతున్నా సమావేశాలతో ఊరిస్తూ..!! - సంక్షేమ పథకాలపై అనుమానం..!!

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-మార్చి 26:- రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. గత ప్రభుత్వం చేసిన అప్పులకు ప్రతినెలా వడ్డీలు కట్టడానికే కోట్లాది రూపాయలు చెల్లించాల్సి వస్తుందని ఓ వైపు ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు.మరోవైపు గ్రామాల్లో పంచాయతీ ఎన్నికలు వస్తే పోటీ చేద్దామని ఆశించిన వారికి నిరాశే మిగులుతుంది. గత సర్పంచులకు ఒక్కొక్కరికి దాదాపుగా 20 నుంచి 50 లక్షల వరకు బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయన్న ప్రచారం నేపథ్యంలో ప్రస్తుతం లక్షలు ఖర్చు చేసి పోటీ చేయడానికి అభ్యర్థులు వెనుకంజ వేస్తున్నారన్న టాక్ రాజకీయ వర్గాల్లో కొనసాగుతోంది. ఈ క్రమంలో పంచాయతీ ఎన్నికల్లో పోటీకి ముందుకు వస్తారా.. లేక వెనుకంజ వేస్తారా అనే సందిగ్ధం నెలకొంది.

### ఇదిగో.. అదిగో అంటూ ఊరిస్తున్న పంచాయతీ ఎన్నికలు...

పంచాయతీల్లో పాలన ముగిసిన 13 నెలలు పూర్తవుతున్నా ఇప్పటికీ గ్రామ పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడం తో పోటీలో ఉ ఒటామని ఆశలు పెట్టుకున్న ఆశావహులు ఆలస్యం అవుతుండడం, ప్రస్తుత పరిస్థితులను బట్టి కాస్త వెనుకంజ వేస్తున్నట్లుగా అర్థమవుతుంది. అంతేకాకుండా గతంలో పనిచేసిన సర్పంచులు




ఆయా గ్రామాల్లో చేసిన పనులకు ఇప్పటివరకు బిల్లులు రాకపోవడంతో అప్పుల పాలై ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారు. దీనికి తోడు ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీగా ఉండటంతో రానున్న నూతన పంచాయతీ పాలకవర్గాలకు కూడా నిధులు వచ్చే పరిస్థితి లేకపోవడంతో పోటీకి వెనుకంజ వేయడానికి ఇదో కారణంగా కూడా అనుకుంటున్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి పోటీ చేసి తీరా గెలిచాక ప్రభుత్వం నిధులు ఇవ్వకపోతే తమ పరిస్థితి ఏంటి..? అని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికే ఒక్కో సర్పంచ్ సుమారు 20 లక్షల నుంచి కోటి రూపాయల వరకు పనులు చేసి బిల్లుల కోసం కార్యాలయాలు చుట్టూ తిరుగుతున్నారు. బిల్లుల కోసం అధికారులను, ప్రజాప్రతినిధులను అడిగితే ప్రభుత్వ ఖజానా ఖాళీగా ఉందని, ప్రస్తుతం బిల్లులు ఇచ్చే పరిస్థితి లేదని ముఖం ముందే చెబుతుండడంతో మాజీ సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయడానికి చాలామంది వెనకడుగు వేస్తున్నట్లుగా తెలుస్తోంది.

### గ్రామాల్లో పడకేసిన పాలన...

గ్రామ పంచాయతీల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలతో పాటు ప్రభుత్వ పథకాలను ప్రజల దరికి చేర్చడంలో ముందుండే సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు సభ్యులు లేకపోవడంతో గ్రామాల్లో పాలన పడకేసింది. ప్రజలు ఏదైనా తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలంటే స్థానికంగా ఉ ఒడే ప్రజాప్రతినిధుల అవసరం చాలా ఉంటుంది. అయితే వార్డు సభ్యుల నుంచి మొదలుకొని జడ్పీ చైర్మన్ వరకు కూడా ఎవరు ప్రజాప్రతినిధులు లేకపోవడంతో వారు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### పట్టించుకునే వారే లేరని ఆవేదన..

పంచాయతీ ఎన్నికల్లో పోటీ విషయం పక్కన పెడితే అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు క్యాడర్ కు దూరంగా ఉంటున్నారని కార్యకర్తలు ఆందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ కార్యకర్తలు తీవ్ర వేదనకు గురవుతున్నారన్న ప్రచారం సాగుతోంది. గత ఎన్నికల్లో ఓటమి పాలైనా బీఆర్ఎస్ కార్యకర్తలు పార్టీని విడిచి వెళ్ళలేదు. అయినా వారిని ఏకతాటిపైకి తెచ్చి దూరం కాకుండా చేసుకోవడంలో ముఖ్య నాయకులు విఫలమవుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీలో కూడా ఇదే పరిస్థితి ఉందని, బయటకు చెప్పుకోలేని స్థితిలో ఉన్నామని కిందిస్థాయి క్యాడర్ చెప్పుకుంటున్నారు. ఈ క్రమంలో ధైర్యంగా పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేయలేని పరిస్థితి ఉ ఒదన్న భావన కిందిస్థాయి క్యాడర్ లో ఉందన్న ప్రచారం సాగుతోంది.

### అభివృద్ధికి నిధులు వచ్చేనా...

ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీగా ఉండటంతో రానున్న పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి గెలుపొందిన ప్పటికీ గ్రామాల అభివృద్ధికి నిధులు వస్తాయో... రావో.. అనే సందిగ్ధంలో ఆశావాహులు ఉన్నారు. పోటీ చేసి గెలుపొందాక తీరా ప్రభుత్వం నుంచి నిధులు రాకపోతే ప్రజల వద్ద తమ పరిస్థితి ఏమిటని చర్చించుకుంటున్నారు. ఇప్పుడున్న పరిస్థితులే ప్రభుత్వం వద్ద ఉంటే నిధులు వస్తాయనే గ్యారెంటీ లేదని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# వ్యవసాయ భూములకు దారిలేని దళిత రైతన్నలు



నిర్మల్ (అర్సి ) లక్ష్మణ మండలం మార్చి 26 ( తెలంగాణ పత్రిక ) లక్ష్మణ చందా మండల కేంద్రంలోని దళితులు వెళ్లే వ్యవసాయ భూములకు వెళ్లెందుకు దారి గత 50 ఏళ్లుగా తీరని సమస్య పదిసార్లు ప్రభుత్వాలు మారిన వాళ్ళు ఇచ్చిన హామీలే తప్ప లక్ష్మణ చందా మండలంలోని మైసమ్మ కుంట కట్ట కింద గల వ్యవసాయ భూములలోకి వెళ్లే దారి వాగు వాగు దాటలేని పరిస్థితి ఆ యొక్క వాగు వర్షాకాలం చాలా ఉద్రిక్తంగా భయంకరంగా ప్రవహిస్తుంది అటువైపు వెళితే రైతులు తిరిగి ఇంటికి రాలేని పరిస్థితి అలాగే ఇంటి నుండ్జ్ నుండి అటువైపు వెళ్లేందుకు వెళ్లలేని పరిస్థితి చాలా రాజకీయ నాయకులు ఆశలు చెప్పడం తప్ప చేసిన పని ఇసుక రేణువుంతా కూడా లేదు ఒకరేమో వంతెన కట్టిస్తామని మరొకరేమో పైపులతో రోడ్డు వేయిస్తామని హామీలు ఇచ్చి ప్రతిసారి వారి ఓట్ల కోసం దళితులను వాడుకుంటున్న రాజకీయ నాయకులు చెప్పేది కొండంత చేసేది మాత్రం ఏమీ లేదు కావున ఇకనైనా ఈ యొక్క ప్రభుత్వం ఆ యొక్క దారిపై దృష్టి సాధించి దళితులకు వారి వ్యవసాయ భూములకు వెళ్లే విధంగా వంతెన వేసి రోడ్డు మరమ్మతు చేసి ఇవ్వగలరని దళిత రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# ఇండ్ల స్థలలు, హైల్త్, కార్డులు ,ఇన్సూరెన్స్ జర్నలిస్టులకు అందజేయాలి

## - ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ - టీయూడబ్ల్యూజే ఐజేయు నిర్మల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-మార్చి 26:- గత ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి జర్నలిస్టులకి హెల్త్ కార్డ్స్, ఇన్సూరెన్స్ ఇచ్చిన హామీని అమలు చేసే విధంగా జిల్లా కలెక్టర్లకు నియోజవర్గ ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామని టియూడబ్ల్యూజే ఐజేయూ నిర్మల్ జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు కొండూరు రవీందర్, వెంక గారి భూమయ్య అన్నారు. బుధవారం రోజు ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంతో పాటు మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇందిరమ్మ ఇళ్లల్లో అవకాశాలు ఇవ్వాలని, నియోజవర్గ ఎమ్మెల్యేగా గెలిస్తే ఇండ్ల స్థలాలు ఇళ్లు కట్టిస్తామన్న ఎమ్మెల్యేల మాటలు కూడా నిలబెట్టుకోవాలని అన్నారు. నిర్మల్ ముధోల్ ఖానాపూర్ నియోజకవర్గం పరిధిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇండ్లు నిర్మాణం చేసే విధంగా స్థానిక ఎమ్మెల్యేలు సహకరించాలని కోరారు. నిరంతరం అనేక వృత్తిపరమైన ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ మండలాలలో జర్నలిస్టులు గా పనిచేస్తు, మండలంలోని వేరువేరు గ్రామాలకు చెందిన వారై ఉంటారని, అందరికీ ఒకే దగ్గరగా మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు. గ్రామానికి వచ్చే ఇందిరమ్మ ఇళ్లల్లో ఒకటి రెండు గృహాలను జర్నలిస్టుకు అందజేయడం ప్రజా ప్రతినిధులకు అధికారులకు పెద్ద సమస్య కాకూడదని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు కావాలని వారి సొంత గ్రామాలలో జర్నలిస్టు దరఖాస్తు చేసుకుంటే వాటిని ప్రత్యేకంగా భావించి కచ్చితంగా మంజూరు చేసే విధంగా చర్యలు



చేపట్టాలన్నారు. జిల్లాలోని ఎమ్మెల్యేలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాలకై స్థానిక ఇన్చార్జి మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ తో చర్చించి ఇళ్లస్థలాల పై సానుకూల నిర్ణయం తీసుకోవాలని, జర్నలిస్టు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చ విధంగా కృషి చేయాలన్నారు.

# వివాహావేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు ఏలేటి అశ్విన్ రెడ్డి



తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సి- మార్చ్ 26 :- బోథ్ మండలంలో పిప్పల్దరి గ్రామానికి చెందిన మండల అధ్యక్షులు మల్యాల అంజయ్య మేనకోడలి వివాహావేడుకలో పాల్గొన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామస్తులు అలాగే వివిధ మండలాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పరిశీలన

## - ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలి -జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)-తెలంగాణ పత్రిక-మార్చి-26:- బుధవారం సాయంత్రం ఖానాపూర్ ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటిని కలెక్టర్ సందర్శించి, నిర్మాణ పనులను పరిశీలించారు. హౌస్ డిజైన్, ప్రజలకు అందుబాటులో ఉ ఒడే సౌకర్యాలపై అధికారులకు కీలక సూచనలను చేసారు. నిర్మాణ నాణ్యతను మెరుగుపరచాలని, పనులను వేగంగా పూర్తి చేయాలని, లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇండ్లు లేని పేదవారికి ఇండ్లను అందించాలన్న ఉ ద్దేశంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకువచ్చిందన్నారు. అన్ని మండలాల్లో నిర్మించ తలపెట్టిన నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుదారుల సర్వే కొనసాగుతోందని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ నిబంధనల మేరకు ఇంటి నిర్మాణాలు చేపట్టేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం ఎంపీడివో కార్యాలయంలో అధికారులతో కలెక్టర్ సమీక్షిస్తూ, పట్టణ పరిధిలో ఆస్తిపన్ను వసులును వందశాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ ను కలెక్టర్ ఆదేశించారు.ఎల్ ఆర్ ఎస్ కు ఈనెల 31 వరకు గడవు ఉన్నందున దస్తుదారులు 25 శాతం లబ్ధి పొందేలా ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వాగులు, నది పరివాహక ప్రాంతాలలో ఇసుక రీచ్ లను గుర్తించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, రెవెన్యూ, పోలీస్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పిడి రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ జాదవ్ కృష్ణ, తహసిల్దార్ సుజాత, ఎంపీడీవో సునీత, ఎంపీఓ రత్నాకర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# భారీ వాహనం బోల్తా...

సోన్ మండలం మార్చి 26 (తెలంగాణ పత్రిక) ఢిల్లీ నుండి హైదరాబాద్ వెళు _న్న ఒక భారీ గూడ్స్ వాహనం డ్రైవర్ అజాగ్రత్త వలన గంజాల్ గ్రామ పరిసరాల్లో రోడ్డు పక్కన బోల్తా పడింది డ్రైవరు నిద్రమత్తు కారణంగా ప్రమాదం చోటుచేసుకుందని సోన్ పోలీసులు తెలియజేశారు. ప్రమాద సమయంలో వాహనం లో డ్రైవర్ ఒక్కరే ఉన్నారని అదృష్టవశాత్తు అతనికి కూడా పెద్ద అపాయమేమి జరగలేదని



కొద్దిపాటి గాయాలతో బయటపడ్డాడని అతడిని నిర్మల్ ఏరియా హాస్పిటల్ కు చికిత్స నిమిత్తం తరలించామని వారు వివరించారు.

# మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ

మందమర్రి టౌన్ మార్చి 26 (తెలంగాణ పత్రిక) ఈ రోజు ఉదయం శ్రీకృష్ణ ఫంక్షన్ హాల్ (పాత సినిమా హాల్ లో) మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో,మందమర్రి మున్సిపల్ ఎన్నికలను వెంటనే నిర్వహించే దిశగా పలు కార్యక్రమాలు కోసం మాట్లాడుకోవడం జరిగింది అందులో భాగంగా తేదీ 29-03-2025 శనివారం ఉదయం 09బీ గంటలకు మందమర్రి పాత బస్టాండ్ ఏరియాలోని మున్సిపాలిటీ ఆఫీస్ ఎదురుగా ఒక్కరోజు రిలే నిరాహార దీక్ష చేయడం జరుగుతుంది.



కావున ఈ కార్యక్రమానికి మందమర్రి లోని అన్ని రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ట్రేడ్ యూనియన్, స్వచ్ఛంద సంస్థలు, అందరూ హాజరు కావాల్సిందిగా కోరడం జరుగుతుంది.

# క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

## మంత్రి పదవులపై పలువురు ఆశావహుల ఆశలు..!











మొదటి పేజీ తరువాయి

ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కీలక నేతలతో ఢిల్లీలో సుదీర్ఘ సమావేశం ఇటీవల జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధిష్టానంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారు తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు రాష్ట్ర క్యాబినెట్ విస్తరణపై కూడా సుదీర్ఘ చర్చ జరిగిందని, క్యాబినెట్ విస్తరణ కొలిక్కి వచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. మార్పు నినాదంతో కాంగ్రెస్ పార్టీ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నర సమయం కావస్తోంది. అప్పటినుండి అదిగో ఇదిగో అంటూ క్యాబినెట్ విస్తరణ ఆశావాహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంది మంత్రులు క్యాబినెట్లో ఉన్నారు. లెక్క ప్రకారం క్యాబినెట్లో మరో ఆరుగురికి చోటు కల్పించాల్సి ఉంటుంది. ఐదు బెర్తులను ఖరారు చేసి, ఒక బెర్త్ ను పెండింగ్లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్లు చర్చ జరుగుతోంది. ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఐదుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారింది. సామాజిక సామీకరణాల ప్రకారం మంత్రి పదవులను భర్తీ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. రెండు మంత్రి పదవులను రెడ్లకు, మరో రెండు మంత్రి పదవులను బీసీలకు, మరో మంత్రి పదవిని ఎస్సీలకు కేటాయించినట్లు తెలుస్తోంది. రెడ్డిల విషయానికి వస్తే ఉమ్మడి నల్గొండ జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి అవకాశం దక్కనున్నట్లు తెలిసింది. రాజగోపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరే సమయంలోనే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాష్ట్రంలో వస్తే మంత్రి పదవి తప్పకుండా ఇస్తామని ఆయనకు హైకమాండ్ మాట ఇచ్చి నట్లు తెలిసింది. మరో రెడ్డి మంత్రి పదవి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని వరించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు రాష్ట్ర మంత్రి వర్గంలో స్థానం ఇప్పటివరకు లేనందున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డితో ఆ బెర్తును భర్తీ చేయనున్నట్లు తెలిసింది. ఇక ఎస్సీ మంత్రి పదవి విషయానికి వస్తే ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి ఎస్సీ కోటాలో మంత్రి కాబోతున్నారని కాంగ్రెస్ పార్టీలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్ పార్టీలో చేరే సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మంత్రి పదవిని ఇస్తామని కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ హామీ ఇచ్చినట్లు తెలిసింది. ఇచ్చిన మాట ప్రకారం ఆయనను మంత్రిని చేసేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. మరో రెండు బిసి మంత్రి పదవులు భర్తీ విషయానికి వస్తే మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నేతగా ఉన్నారు. వాకిటి శ్రీహరికి మంత్రి పదవిని కట్టబెట్టి బీసీ వర్గాలలో ముఖ్యంగా ముదిరాజ్ కమ్యూనిటీలో కాంగ్రెస్ పార్టీపై నమ్మకం కలిగేలా కేంద్ర, రాష్ట్ర పార్టీ ముఖ్య నేతలు పావులు కదుపుతున్నట్లు సమాచారం. మరో బిసి మంత్రి పదవిని భర్తీ చేసేందుకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఉమ్మడి నల్గొండ జిల్లా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలలో ఎవరికి ఇవ్వాలనే విషయంపై రాష్ట్ర కాంగ్రెస్ తో పాటు అధిష్టానం కూడా తీవ్ర కసరత్తును చేసినట్లు తెలిసింది. రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర నేతలతో పార్టీ హైకమాండ్ ఈ ఇద్దరు నేతల విషయంలో సుదీర్ఘంగా చర్చించి ఆదిశ్రీనివాస్ వైపు మొగ్గు చూపినట్లు విశ్వసనీయ సమాచారం. ఉగాదికి తెలంగాణ క్యాబినెట్ విస్తరణ ఖాయమని సంకేతాలు అయితే వచ్చేసాయి.

ఉగాది వేల మంత్రి పదవులకు సంబంధించి తీపి కబురు ఎవరికీ, టఫ్ కాంపిటీషన్ నేపథ్యంలో రాజపూజ్యం,అవమానాలు, అసంతృప్తులు, సంతృప్తులు ఏరేంజ్ లో ఉంటాయో అనేదానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ అయితే బాగానే మొదలైంది.

# రాజీవ్ యువ వికాసం.. కొత్త రూల్స్ రిలీజ్..

## డబ్బులు ఎవరికి ఇస్తారు..? ఎలా ఇస్తారు..?




(తెలంగాణ పత్రిక బ్యూరో) మార్చి26: తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన ?రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను ఎస్సీ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ రిలీజ్ చేశారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆర్థిక సాయం అందించి, స్వయం ఉపాధిని ప్రోత్సహించడం

ఈ పథకం ఉద్దేశం.ఈ పథకం కింద జిల్లాల్లో ఆయా వర్గాల జనాభా ప్రాతిపదికన యూనిట్లు ఖరారు చేయనున్నారు. జిల్లాలకు కేటాయించిన లక్ష్యాలను కలెక్టర్లు మంజూరు చేస్తారు. అలాగే, మున్సిపాలిటీల్లో సంక్షేమ వర్గాల జనాభా ఆధారంగా వీటి మంజూరు ఉంటుంది. 50 వేల రూపాయల యూనిట్‌కు 100% రాయితీ ఇస్తారు.

అర్హులైన యువత తెలంగాణ ఓబీఎంఎంఎస్ వెబ్‌సైట్‌లో దరఖాస్తులు సమర్పించవచ్చు. వారి ఎంపిక మండల స్థాయిలో ఎంపీడీవోల ద్వారా, జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆధ్వర్యంలోని కమిటీల ద్వారా జరుగుతుంది.ఇక ఈబీసీ వర్గాలకు ఈ పథకం ఆన్‌లైన్ దరఖాస్తును సంక్షేమ శాఖలు అందుబాటులో ఉంచాయి.ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు వచ్చేనెల 5 వరకు చేసుకోవచ్చు.మే 20లోపు మండల కమిటీలు దరఖాస్తులను పరిశీలిస్తాయి. అనంతరం అర్హులను ఎంపిక చేసి,ఆ లిస్టులను జిల్లా కమిటీలకు ఇస్తాయి.మే 21-31 మధ్య జిల్లా కమిటీలు ఆయా లిస్టులను పరిశీలిస్తాయి.జూన్ 2 - 9 మధ్య లబ్ధిదారులకు మంజూరు పత్రాలు ఇస్తారు. వ్యవసాయేతర స్కీమ్స్‌కు 2025, జులై 1నాటికి 21-55 మధ్య వయసు ఉండాలి. వ్యవసాయంతో పాటు దాని ఆధారిత స్కీమ్స్‌కి 21-60 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. ఇందుకోసం గ్రామీణ ప్రాంతాల్లో ఫ్యామిలీ వార్షిక ఆదాయం రూ. 1.5 లక్షలు ఉండొచ్చు. ఇక పట్టణాల్లో రూ. 2 లక్షలుగా దీన్ని నిర్ణయించారు. ఈ పథకం కింద ఆరు కేటగిరీల్లో రాయితీలను అందిస్తారు. వాటిలో మూడింటికి బ్యాంకు రుణం అనుసంధానం ఉంటుంది.మరో మూడింటికి సర్కారు కొంత రాయితీ ఇస్తుంది,మిగిలిన డబ్బును లబ్ధిదారు పెట్టుకోవాలి.

### సమర్పించవలసిన పత్రాలు

**ఆధార్, రేషన్‌కార్డు లేదా ఐటీ సర్టిఫికెట్**
**కుల ధ్రువీకరణ సర్టిఫికెట్**
**డ్రైవింగ్ లైసెన్సును రవాణా**
**పథకాల కోసం సమర్పించాలి**
**పట్టాదారు పాసుపుస్తకం నకలును వ్యవసాయ పథకాల కోసం సమర్పించాలి**
**సదరం సర్టిఫికెట్‌ను దివ్యాంగులు సమర్పించాలి**
**అలాగే, దరఖాస్తుదారులు పాస్‌పోర్టుసైజు ఫొటోను అప్‌లోడ్ చేయాలి**
**రాయితీ డీటెయిల్స్**
**రూ.50 వేల వరకు యూనిట్ విలువకు రాయితీ 100% ఉంటుంది. బ్యాంకు రుణం ఉండదు.**
**రూ 50 వేల నుండి రూ. ఒక లక్ష మధ్య యూనిట్ విలువకు రాయితీ 90%, బ్యాంకు రుణం 10%.**
**రూ. ఒక లక్షా నుండి రూ. రెండు లక్షలు మధ్య యూనిట్ విలువకు రాయితీ 80%, బ్యాంకు రుణం 20%.**
**రూ. రెండు లక్షల నుండి రూ. నాలుగు లక్షల మధ్య యూనిట్ విలువకు రాయితీ 70%, బ్యాంకు రుణం 30%**

# సీఎంకి క్రైస్తవుల సమస్యలపై నాయకుల వినతిపత్రం

## పాల్గొన్న ప్రభుత్వ విప్ లక్ష్మణ్, క్రైస్తవ నాయకులు..




తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ అండ్ పాస్టర్స్ అసోసియేషన్ (టీయూసిపిఏ)కమిటీ సభ్యులు గోనె సోలమన్ రాజ్ నేతృత్వంలో ధర్మపురి ఎమ్మెల్యే,ప్రభుత్వ విప్ ఎ.లక్ష్మణ్ కుమార్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌కలిసి పాస్టర్ల నెలవారీ సహాయం, శ్మశాన వాటికలు, చర్చిలకు యూనిట్‌కు 5 రూపాయల విద్యుత్ బిల్లు, బీసీ బిల్లులో బీసీ సిని చేర్చడం, ప్రొటెస్టంట్ క్రైస్తవులకు నామినేటెడ్ పదవుల గురించీ అభ్యర్థన చేసారు. ముఖ్యమంత్రి, వేం నరేందర్ రెడ్డి సానుకూలంగా స్పందించి,హామీ ఇచ్చి మన కమ్యూనిటీ పనిని ఇద్దరు ఎమ్మెల్యేలకు ఎ.లక్ష్మణ్ కుమార్, డాక్టర్ కవంపల్లె సత్యనారాయణ లకు అప్పగించి, వివరాల కోసం టీయూసిపిఏ కమిటీతో సమన్వయం చేసుకోమని తెలిపినట్లు తెలియజేశారు. త్వరలోనే మన సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని గొనె సల్మాన్ ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సి. బెనోనిరిచర్డ్ (కోశాధికారి) రెవ.పి.మెన్నో జోయెల్ (విపి), రెవ.పి.జయ ప్రకాష్ (వీసి) రెవ.ఎం.పురుషోత్తం, జిడి జయపాల్, దానికల్, కోటా అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్ బాగుందా లేదా అనేది ఎన్నికల్లో ప్రజల తీర్పుతో స్పష్టమైంది: మంత్రి పొంగులేటి



**(తెలంగాణ పత్రిక బ్యూరో) మార్చి26** తెలంగాణ అసెంబ్లీలో రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ రిలీఫ్,హౌసింగ్, ఇన్ఫర్మేషన్‌అండ్ పబ్లిక్ రిలేషన్ శాఖల పద్దులపై చర్చ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,ధరణి పోర్టల్‌పై ప్రజలు తీర్పు ఇచ్చారు,మా సభ్యులే కాదు,మీ వైపు ఉన్న సభ్యులు కూడా ఇబ్బంది పడ్డారు, ధరణిలో ఏర్పడిన సమస్యలతో తమ భూముల సమస్యలు పరిష్కారం కోసం నా దగ్గరికి పలువురు ఎమ్మెల్యేలు వస్తున్నారు వెల్లడించారు. మేము వచ్చే ఎన్నికల్లో భూభారతి గురించి చెప్పి ఎన్నికలకు పోతాం,బీఆర్ఎస్ ధరణి పేరుతో ఎన్నికలకు వెళ్తారా? అని ప్రశ్నించారు.

మీకుమాట్లాడే నైతిక హక్కు లేదు,ధరణి తెచ్చిరూ ల్స్ అసలు ఫ్రేమ్ చేయలేదు, మేము చట్టం తెచ్చిరూల్స్ సిద్ధం చేస్తున్నాం, మీరు మాకు చెప్పడంఎందుకు అని క్వశ్చన్ చేశారు. బీఆర్ఎస్‌నేతలు కట్టుకథలు చెప్పి, ప్రజల్ని మోసం చేసే పనిలో ఉన్నారు అని మంత్రి పొంగులేటి విమర్శించారు.

# ఉగాదినాడు సన్నబియ్యం పథకం ప్రారంభం: మంత్రి ఉత్తమ్



(తెలంగాణ పత్రిక బ్యూరో) మార్చి26: సన్న బియ్యం పై తెలంగాణ అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, రేషన్ బియ్యంతో ఒక మాఫీయా నడిపిస్తున్నారు అని కేబినెట్ నిర్ణయం మేరకు రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం ఇవ్వబోతున్నాం ఉగాది రోజు సన్న బియ్యంపథకం ప్రారంభం అవుతుంది అని పేర్కొన్నారు.

దేశంలో ఎక్కడ లేని విధంగా రేషన్ కార్డు హోల్డర్లకు 6 కిలోల సన్న బియ్యంఫ్రీగాఅందజేస్తాం అని సన్నబియ్యంపై సభ్యులు ఏమైనా సలహాలు,సూచనలు చేస్తే తీసుకుంటాం అని ఏప్రిల్ మాసంలో కొత్త రేషన్ బియ్యం వస్తుంది. ఈ పథకంతో 84శాతం మంది పేద ప్రజలకు లబ్ధి చేకూ రుతుంది కాబట్టి సన్న బియ్యంతో పాటు నిత్యవసర వస్తువులు కూడా త్వరలో ఇస్తామని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు.

# అలహాబాద్ హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టు చీవాట్లు



(తెలంగాణ పత్రిక బ్యూరో) మార్చి26: మైనర్ బాలిక వక్షోజాలను పట్టుకోవడం,పైజామాను కిందకి లాగడం,ఆమెను కల్వర్టు కిందకు లాగడానికి ప్రయత్నించడం అత్యాచారం లేదా అత్యాచారప్రయత్నం కిందకు రాదంటూ అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం ధర్మాసనం చీవాట్లు పెట్టింది. ఈతీర్పు పూర్తి అసమర్థత కూడినదంటూ సర్వోన్నత న్యాయస్థానం అభిప్రాయపడింది.దీంతో అలహాబాద్ హైకోర్టు తీర్పుపై బుధవారం సుప్రీంకోర్టు స్టే విధించింది.ఇది తీవ్రమైన విషయమని,తీర్పు ఇచ్చిన న్యాయమూర్తి వైపు పూర్తి అసమర్థత కనిపిస్తుందని జస్టిస్ బీఆర్.గవాయ్ నేతృత్వంలోని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.ఇది పూర్తి సున్నితత్వంతో కూడిందని,ఈ విషయాన్ని చెప్పడానికే తమకు బాధగా ఉందని సుప్రీంకోర్టు తెలిపింది.ఈ విషయంపై కేంద్రం,ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాల నుంచి సమాధానాలను కోరింది.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# నిర్మల్ జిల్లాలోని ముస్లిమ్ సోదరులకు వారి కుటుంబ సభ్యులకు పవిత్ర "రంజాన్" (ఈద్-ఉల్-ఫితర్) పండుగ సందర్భంగా ముందస్తుగా హృదయపూర్వక శుభాకాంక్షలు

## ఘనంగా నారాయణ పాఠశాలలో ఫ్యామిలీ బ్లిస్ కార్యక్రమం




సిరిసిల్ల ప్రతినిధి, (తెలంగాణ పత్రిక) సిరిసిల్ల పట్టణంలోని నారాయణ పాఠశాలలో ఫ్యామిలీ బ్లిస్ అనే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపల్ జీమోల్ గారు తెలిపారు . ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు తమ తమ తల్లిదండ్రులకు పాదాభివందనం చేసి వారి గొప్పతనాన్ని వివరించారు. నారాయణ విద్యాసంస్థలు చదువుతోపాటు తల్లిదండ్రుల ప్రాముఖ్యతను తెలిపే విధంగా ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్నందుకు విద్యార్థులు తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. జిఎం గోపాల్ రెడ్డి గారు, డిజిఎం వెంకటరమణారెడ్డి గారు ఆదేశాలు మేరకు పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని ఏజీఎం చైతన్య రావు తెలిపారు . ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన విద్యార్థుల తల్లిదండ్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ సత్యం రావు గారు కోఆర్డినేటర్స్ ప్రవీణ్ అకాడమిక్ డీన్ మహేష్ ఏవో రాజేశం పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**- నిర్మల్ జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు**

**- కలిసిమెలిసి చేసుకునే పండగలే మానవత్వపు పరిమళాన్ని ఆస్వాదించగలం**

**- జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపిఎస్**









నిర్మల్ జిల్లా (ప్రతినిధి)–తెలంగాణ పత్రిక–మార్చి 26: బుధవారం నిర్మల్ పట్టణంలో పనిచేస్తున్న ముస్లిం సోదరులకు రంజాన్ మాస ఉపవాసాల సందర్భంగా జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. 30 రోజులు నమాజ్ మరియు ఉపవాస దీక్షలు పూర్తి చేసుకొంటూ మరియు తమ విదులకు ఎటువంటి ఆటంకం కలుగకుండా పోలీస్ అధికారులు అందరూ సహకరించినందుకు ధన్యవాదలు. రంజాన్ ఉపవాస దీక్షలు మార్చి 02 నుండి ప్రారంబం అయ్యాయి , ఒక నెల పాటు ఉపవాసం ఉంది అల్లాను ప్రార్దిస్తారు. రంజాన్ మాసం లో ముస్లిం సోదరులు ఎక్కువ సమయం ప్రార్ధనలు చేస్తారు. ఇస్లాం యొక్క అయిదు సూత్రాలలో ఉపవాసం ఒకటి. కుటుంబం మరియు స్నేహితులతో కలసి భోజనం చేస్తారు. ఏదయినా తప్పులు జరిగితే క్షమించమని అల్లాహ్ ను ప్రార్దిస్తారు. సాయత్రం ఉపవసనికి ముగించటానికి చేసేది ఇఫ్తార్. ఈ ఇఫ్తార్ విందులో పోల్గోన్నదుకు అందరికి కృతజ్ఞతలు. ఈ కార్యక్రమలో అదనపు ఎస్పీ ఉపేందర్ రెడ్డి, అవినాష్ కుమార్ ఐపిఎస్, రాజేష్ మీన ఐపిఎస్, ఏ.ఒ యునుస్ అలి, ఇన్స్పెక్టర్ లు అజయ్ కుమార్, గోవర్ధన్ రెడ్డి, నైలు, గోపినాథ్, ప్రేమ్ కుమార్, ప్రవీణ్ కుమార్, కృష్ణ, మల్లేష్, సమ్మయ్య, ఆర్ ఐ లు రాం నిరంజన్, శేఖర్, రామకృష్ణ, రమేష్, అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్.ఎచ్.ఓ లు ఆర్.ఎస్ఐ లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. పలువురికి గాయాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-26 నిజామాబాద్ లో ఓ ఆటో బోల్తా కొట్టింది. ఈ ఘటన మంగళవారం రాత్రి పోలీస్ కార్యాలయం ఎదుట చోటుచేసుకుంది. కంటేశ్వర్ నుంచి ఎన్టీఆర్ చౌరస్తా వైపు ప్యాసింజర్లను ఎక్కించుకొని వెళ్తున్న ఓ ఆటో సీపీ కార్యాలయం ఎదుట ఒకసారిగా బోల్తా కొట్టింది. ఘటనలో ఆటోలో ఉన్న ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్న పిల్లలు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. మరో ఆటోలో వారు వెళ్లిపోయారు.

## భైంసా పట్టణంలో భరోసా సెంటర్ ఏర్పాటు..

**- ప్రతి బుధవారం భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో**

**-జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**

నిర్మల్ జిల్లా (ప్రతినిధి)–తెలంగాణ పత్రిక–మార్చి 26:- భరోసా సెంటర్ లో అనుభజ్ఞులైన కౌన్సిలర్స్ చేత కౌన్సెలింగ్ ప్రారంభం. కొన్ని కేసులలో క్షణికావేశంలో దూరంగా ఉంటున్న వారికి కౌన్సెలింగ్ ఇచ్చి వారి మనస్పర్ధలు దూరం చేయటం కోసం భరోసా సెంటర్ ను ప్రారంభించి ఈ రోజు కొంత మంది కి కౌన్సెలింగ్ ఇవ్వటం జరిగింది. ప్రతి బుదవారం భరోసా సిబ్బంది భైంసా పట్టణం లోని క్యాంప్ కార్యాలయం లో అందుబాటులో ఉంటారు. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి బుధవారం భైంసా పట్టణం లోని ఎస్పి క్యాంప్ కార్యాలయం లో ఈ రోజు గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బుధవారం నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి భైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి బుధవారం భరోసా సెంటర్ సిబ్బంది అందుబాటులో ఉంటారు కాబట్టి అనుభవజ్ఞులైన కౌన్సిలర్ ల యొక్క సేవలు వినియోగించుకోవాలని తెలియజేసారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో అవినాష్ కుమార్ ఐపిఎస్, ఇన్స్పెక్టర్ లు నైలు, గోపినాథ్, మల్లేష్, భరోసా సెంటర్ సిబ్బంది జ్యోతి, శిరీష, క్యాంప్ ఇన్చార్జి రఘువీర్ పాల్గొన్నారు.






## కాకతీయ ఒలంపియాడ్ లో టెట్రోనిక రోబోటిక్స్ ఎక్స్ పో



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక మార్చ్:-26నగరంలోనికాకతీయ ఒలంపియాడ్ స్కూల్లో మంగళవారం టెట్రోనిక రోబోటిక్స్ ఎక్స్ పో –2025 నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ విద్యార్థులు అనేక రకాల ప్రాజెక్ట్ లు తయారు చేసి రోబోటిక్స్ ఎక్స్ పో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టు వివరాలను వివరించారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ కుమార్ హాజరై విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్ వివరాలను వాటి ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ భవిష్యత్తులో ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి విద్యను కాకతీయ ఒలంపియాడ్ విద్యార్థులకు విద్యను అందించడం గర్వకారణం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు జిల్లా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల డైరెక్టర్లు సీహెచ్. తేజస్విని, సీహెచ్.రాజ, సీహెచ్.రామోజీ రావు, ప్రిన్సిపాల్ పీవీ నటరాజ్, కో ఆర్డినేటర్ శ్రీలత, రోబోటిక్స్ హెచ్డీ సదానంద్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రుల పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ధన్ పాల్ వ్యాఖ్యలకు స్పందించిన రాష్ట్ర ప్రభుత్వం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-26ఆస్థిపన్ను వడ్డీ పై రాయితీ 90% కల్పించాలని చేసిన సూచనకు మరుసటి రోజే స్పందించి జీవో విడుదల చేసిన రాష్ట్ర ప్రభుత్వం.ఎట్టకేలకు ఆస్తి పన్నుపై వెసులుబాటు...90% వడ్డీ మాఫీ పై రాయితీ ఇస్తామంటూ బల్దియా ప్రకటన విడుదలనిజామాబాద్ ప్రజా సమస్యల పై 24 తారీఖున అసెంబ్లీ సమావేశాలలో నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడినఆస్థి పన్ను బకాయిల పై గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (వన్ టైం సెటిల్మెంట్) ద్వారా ఆస్తిపన్ను బకాయిలపై 90% వడ్డీ మాఫీ కల్పిస్తూ, ఇచ్చిన వెసులుబాటు తెలంగాణలో ఉన్న 13 మునిసిపల్ కార్పొరేషన్లకు కూడా ఇలాంటి వెసులుబాటు కల్పించాలని డిమాండ్ చేసారు.దీని ద్వారా మున్సిపాల్ కార్పొరేషన్లు ఆదాయాన్ని పెంచుకోవచ్చు అని సూచించిన డిమాండ్ కు రాష్ట్ర ప్రభుత్వం స్పందిస్తూ మునిసిపల్ కార్పొరేషన్లకు వన్ టైం సెటిల్మెంట్ కింద ఆస్థి పన్ను బకాయిల పై 90% వడ్డీ మీద రాయితీ ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని 25 తారీఖున రాత్రి ఒక జీఓ విడుదల చేసింది.ఇందూర్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ దిలీప్ కుమార్ రాష్ట్ర ఉత్తర్వుల మేరకు 31 తారీకు లోపు కట్టే వారికీ ఆస్థి పన్ను వడ్డీ పై 90% వడ్డీ రాయితీ ఉంటుందని ప్రకటన విడుదల చేసారు.రాష్ట్రంలో మున్సిపల్ కార్పొరేషన్లో ప్రజలందరు ఎదురుకుంటున్న సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించి సమస్య పరిష్కారం అయ్యేల గళం వినిపించిన ఎమ్మెల్యే పట్ల హర్షం వ్యక్తం చేసారు.

## 'మానవతా సదన్' చిన్నారులు ఉన్నత స్థానాలకు ఎదగాలి





**- ఆకాంక్షించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-26 డిచ్ పల్లిలోని మానవతా సదన్ చిన్నారులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆకాంక్షించారు. డిచ్పల్లి టోల్ వే (అథాంగ్) ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణలో భాగంగా సుమారు 45 లక్షల రూపాయలను వెచ్చిస్తూ మానవతా సదన్ లో నూతనంగా వివిధ సదుపాయాలను సమకూర్చడం జరిగింది. స్టడీ రూమ్, రెండు టాయిలెట్లు, ఫ్రిడ్జ్, భారీ స్క్రీన్ తో కూడిన టెలివిజన్, సదన్ ఆవరణలో ఆర్.సి.సి సిట్టింగ్ బెంచీలు, వంట పాత్రలు, ఇతర సామాగ్రిని సదన్ కు వితరణ చేశారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బుధవారం మానవతా సదన్ ను సందర్శించి, నూతన నిర్మాణాలు, వస్తువులకు లాంఛనంగా ప్రారంభోత్సవాలు చేశారు. సదన్ లోని కిచెన్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్, డార్మెటరీ, ప్లే గ్రౌండ్, లైబ్రరీ తదితర వాటిని కలెక్టర్ సందర్శించి, అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలించారు. సదన్ కు చెందిన బాలికలు ఎంతో అందంగా కుండలపై, గాజు సీసాలపై రూపొందించిన కళాకృతులను, ఆకట్టుకునే రీతిలో చిత్రించిన పెయింటింగ్ లను పరిశీలించి అభినందించారు. సదన్ నిర్వహణ తీరుతెన్నుల గురించి ఎంతో ఆసక్తితో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అనాధ బాలలను అన్నివిధాలుగా ఆదుకునేందుకు వీలుగా ఇదివరకు జిల్లాలో కలెక్టర్ గా కొనసాగిన ప్రస్తుత రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి యోగితారాణా తన హయాంలో 2016లో నెలకొల్పిన మానవతా సదన్ రాష్ట్రంలోనే కాకుండా జాతీయ స్థాయిలో ప్రత్యేకతను చాటుకుంటోందని అన్నారు. సదన్ లోని బాలలను సిబ్బంది తమ సొంత బిడ్డలుగా చూసుకుంటూ వారి అభ్యున్నతికి పాటుపడుతుండడం వల్ల అనేకమంది ఇంజినీరింగ్ వంటి ఉన్నత చదువులు చదువుతున్నారని అన్నారు. అందుబాటులో ఉన్న వనరులను, జిల్లా యంత్రాంగం తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ భవిష్యత్తులో ఐ.ఏ.ఎస్, ఐ.పీ.ఎస్ లుగా కూడా రాణించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, క్రమశిక్షణ, అంకిత భావం, ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని సూచించారు. తాము అనాథలం, తమకు తల్లితండ్రులు లేరు అనే భావన పిల్లల దరి చేరకుండా వారికి అవసరమైన అన్ని రకాల సదుపాయాలు సమకూర్చేందుకు జిల్లా యంత్రాంగం చొరవ చూపుతోందని, ఈ దిశగా డిచ్పల్లి టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ కూడా ముందుకు వచ్చి తోడ్పాటును అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థిని, విద్యార్థులు చక్కగా చదువుకుని ఉన్నత స్థానాలకు చేరినప్పుడే మానవతా సదన్ ఆశయాలు, లక్ష్యాలు పూర్తి స్థాయిలో నెరవేరినట్లు అవుతాయని అన్నారు. అన్ని రంగాల్లో సత్తా చాటుతూ, ఇతరులకు ఆదర్శంగా నిలువాలని సూచించారు. సదన్ నిర్వహణకు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు ఉన్నా, వాటిని పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం తరపున కృషి చేస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సదన్ చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమం ఆహుతులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో మానవతా సదన్ లైజనింగ్ ఇంచార్జ్ సుధాకర్, కేర్ టేకర్ రమేష్, టోల్ వే ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రాజెక్ట్ మేనేజర్ అనిల్, రిషా, రోడ్ సేఫ్టీ విభాగం అధికారి హర్ష, స్థానిక అధికారులు పాల్గొన్నారు.



## పాల్వంచలో కన్నుల పండువలా వేంకటేశ్వరస్వామి కల్యాణం



కొత్తగూడెం ఆర్ సి మార్చి 26 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని. శ్రీనివాస కాలనీ నందు. త్వరలోనే శ్రీనివాస్ కాలనీ వేంకటేశ్వర స్వామి శ్రీనివాసగిరి(గుట్ట) అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు శ్రీకారంచుట్టనున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె, సాబీర్ పాషా. సీపీఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, సహాయ కార్యదర్శి ఉప్పుశెట్టి రాహుల్, అన్నారపు వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, బీవీ సత్యనారాయణ, కృష్ణ, సురేష్, సత్యనారాయణ, ఎస్.కె.లాల్ పాషా, నరేందర్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంతోమందికి బొమ్మగని ధర్మభిక్షం ఆదర్శం

**కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని. సాంబశివరావు.**



కొత్తగూడెం ఆర్ సి మార్చి 26 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:– సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దుమ్ భవన్ నందు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన బొమ్మగాని ధర్మభిక్షం 14వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు గారు, వారితోపాటు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం , గిరిజన సమైక్య ప్రధాన కార్యదర్శి అంజయ్య నాయక్, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ముదుపు ప్రభాకర్ రెడ్డి, డిహెచ్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమన్, ప్రజానాట్యమండలి కొండలరావు, గోవింద్, దశరథ్ హరీష్ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### కొత్తగూడెం కార్పొరేషన్ ఏర్పాటు బిల్లు అసెంబ్లీలో ఆమోదం హర్షం వ్యక్తం చేసిన పట్టుబట్టి కార్పొరేషన్ సాధించిన కూనంనేని కి ధన్యవాదాలు తెలిపిన మైనార్టీ నాయకులునయీామ్ ఖురేషి.



కొత్తగూడెం ఆర్ సి మార్చి 27 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. కొత్తగూడెం మున్సిపాలిటీ పాల్వంచ మునిసిపాలిటీ తో పాటు సుజాతనగర్ మండల పరిధిలో ని ఏడు గ్రామపంచాయతీలు కలుపుతూ కొత్తగూడం మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుకు ఆమోదం లభించిన సందర్భంగా పట్టుబట్టి నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పంతోనే కార్పొరేషన్ ఏర్పాటుకు శక్తి వంచన లేకుండా కృషిచేసి కార్పొరేషన్ సాధించిన కొత్తగూడెం శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి గౌరవనీయులు కూనంనేని సాంబశివరావు కి ,రాష్ట్ర ప్రభుత్వానికి కొత్తగూడెం పాల్వంచ సుజాతనగర్ ముస్లిం మైనార్టీల తరుపున కృతజ్ఞతలు. తెలిపినారు?

## నవోదయ ప్రవేశ పరీక్షలో సత్తా చాటిన ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థి

పినపాక, మార్చి 26(తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రభుత్వం ఉమ్మడి జిల్లా లో జనవరి లో నిర్వహించిన నవోదయ ప్రవేశ పరీక్షలో పినపాక మండలం ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్ లో గల ఎక్సలెంట్ భాషా హై స్కూల్ విద్యార్థి సాలేంద్ర ప్రీతమ్ యాదవ్ 6 వ తరగతి కి నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించడం జరిగిందని ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ తెలిపారు. సీటు సాధించినందుకు విద్యార్థిని పాఠశాల యాజమాన్యం , ఉపాధ్యాయులు అభినందిస్తూ సత్కరించారు. ఎక్సలెంట్ విద్యాసంస్థల చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్ మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఇంతటి ఘన విజయాన్ని సాధించారని విద్యార్థి మరింత గా కృషి చేసి ఉన్నత శిఖరాలకు ఎదగాలని విద్యార్థిని సత్కరించారు. విద్యార్థి తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సలెంట్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఎండి యూసఫ్ షరీఫ్, కరస్పాండెంట్ ఎండి ఖాదర్, డైరెక్టర్లు ఎండి యాకుబ్ షరీఫ్, ముక్కు నర్సారెడ్డి , బండారు నరేంద్ర, ప్రిన్సిపాల్ అంకం సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు మరిచిన కాంగ్రెస్

**- సీపీఎం జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు**




పెనుబల్లి, మార్చి 26, (తెలంగాణ పత్రిక),
ఎన్నికలకు ముందు తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అధికారం చేపట్టిన తరువాయి మరిచారని సీపీఐ (ఎం) జిల్లా కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు ఆరోపించారు. బుధవారం పెనుబల్లి మండల పరిధిలోని వి.ఎమ్.బంజర పట్టణంలో గల చలమాల సూర్యనారాయణ భవనంలో సీపీఐ (ఎం) మండల కమిటి సభ్యులు చిమట విశ్వనాథం అధ్యక్షతన జరిగిన మండల కమిటి సమావేశంలో పాల్గొన్న విఠల్ రావు మాట్లాడుతూ గద్దె నెక్కి ఏడాది దాటినా ఆరు గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయడంలో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తిగా విఫలమైందన్నారు. హామీలపై స్పష్టమైన హామీ ఇవ్వకుండా అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తుంటే తమకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని చట్టబద్ధంగా, శాంతియుతంగా హైదారాబాద్ లో ఆందోళనలు చేస్తున్న ఆశాలను, వి.ఓ.ఏ.లను అడ్డుకొని మహిళలని చూడకుండా ఈడ్చుకెళ్లి అరెస్టు లు చేయడం హేయమైన చర్య అని తక్షణమే రేవంత్ రెడ్డి సర్కారు క్షమాపణ చెప్పాలని విఠల్ డిమాండ్ చేశారు. అంతే కాకుండా అసంఘటిత రంగంలో పని చేస్తున్న ఆల్ హమాలీ, బిల్డింగ్, ఫుట్ పాత్, టైలరింగ్, రవాణా కార్మికుల సమస్యలపై, వి.ఆర్.ఏ.ల సమస్యలపై చలో ఇందిరా పార్క్ కు వెళ్లకుండా అన్ని మండలాల్లో అరెస్టులు చేసి ఉద్యమాలను అడ్డుకోవాలని చూస్తే అంతకన్నా బలంగా ఆందోళనలు చేసి కార్మికులు తమ సత్తా చూపించారని అయినా ప్రభుత్వంలో చలనం లేదన్నారు. అనునిత్యం బాధిత ప్రజలను చైతన్యం చేసి ప్రజా సంఘాల నాయకత్వంలో పోరాటాలు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎం) మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, డివిజన్ కమిటీ సభ్యురాలు మిట్టపల్లి నాగమణి, మండల కమిటీ సభ్యులు కండే సత్యం, తడికమళ్ళ చిరంజీవి, భూక్యా ప్రసాద్, చిలకా రామచంద్రుడు, నల్లమల్ల అరుణ్ ప్రతాప్, చలమాల నరసింహారావు, గుడిమెట్ల బాబు పాల్గొన్నారు.

# నేటి ఆడపిల్లలే మా బంగారు తల్లులు

**కల్లూరు మండల స్పెషల్ ఆఫీసర్ సునీత**



కల్లూరు, మార్చి 26 (తెలంగాణ పత్రిక):రానున్న రోజుల్లో ఆడపిల్లలదే బంగారు భవిష్యత్తు అని, పుట్టబోయే ఆడపిల్లలందరూ మా బంగారు తల్లులని కల్లూరు మండల స్పెషల్ ఆఫీసర్ సునీత అన్నారు. ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించిన కల్లూరు జిపి పరిధిలో డబల్ బెడ్ రూమ్ గృహాల వద్ద ఆడపిల్లకు జన్మనిచ్చిన కంద్రాతి అశ్విని బాలింత గృహంలో నిర్వహించిన బేటి జన్మోత్సవ్ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సునీత పాల్గొని అశ్విని కుటుంబాన్ని, అభినందించి, భర్త అత్త మామలను శాలువాలతో సన్మానించి స్వీట్ బాక్స్ ను, ప్రశంసా పత్రాన్ని అందించారు. సిడిపిఓ నిర్మల జ్యోతి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మార్చి నెలలో పుట్టిన ఆడపిల్లల కుటుంబాలను న్యూ బోర్న్ బేబీ సెలబ్రేషన్ ప్రోగ్రాం లో భాగంగా సన్మానించామన్నారు. సమాజంలో ఆడపిల్లల పట్ల ఉన్న వివక్షతను తొలగించి పుట్టిన ఆడపిల్లలను ప్రోత్సహించాలని ప్రాజెక్ట్ పరిధిలో పుట్టిన ఆడపిల్లల తల్లిదండ్రులను కుటుంబాన్ని ప్రతి బుధవారం వారి ఇంటి వద్దకు వెళ్లి సన్మాన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏ సి డి పి ఓ రత్తమ్మ, పంచాయతీ ఈవో నాగేశ్వరరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు సంధ్యారాణి, సుజాత, భవాని, వెంకటమ్మ, అంగన్వాడి టీచర్ జమున తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పార్టీని బలోపేతం చేస్తున్నాం

**-రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుంది - ప్రభుత్వం ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలి - - తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు**



పినపాక, మార్చి 26(తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ గ్రామాన తెలంగాణ జన సమితిని బలోపేతం చేస్తున్నామని, పూర్తిస్థాయిలో మండల కమిటీతోపాటు గ్రామ కమిటీని నియమిస్తున్నట్లుగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి గోపగాని శంకర్రావు అన్నారు. బుధవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండల కేంద్రంలో టీజేఎస్ మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. డిసెంబర్ మూడో తేదీ నుండి తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ రాక్షసి రాక్షస పాలన అంతమైందని, మిత్రపక్షాలతో కలుపుకుని కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రారంభమైందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల రైతు రుణమాఫీ చేసి రికార్డు సృష్టించిదన్నారు. నాలుగు ఎకరాల లోపు ఉన్న రైతులకు రైతుబంధు డబ్బులు కూడా జమ అయ్యాయన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి జిల్లాలో గల రైతు ప్రాజెక్టుల గురించి వివరించామని తెలిపారు. ముఖ్యంగా పినపాక నియోజకవర్గం కరకగూడెంలో గల పులుసువంత ప్రాజెక్టు ను పూర్తిచేసి రైతులకు సాగునీటి సమస్య తీర్చాలని కోరినట్లుగా తెలిపారు. పార్టీలకతీతంగా అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లులు కాంగ్రెస్ ప్రభుత్వం అందించాలని కోరారు. బలమైన మిత్రపక్షంగా ఉన్న తెలంగాణ జన సమితి మద్దతుతో మరోసారి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ప్రొఫెసర్, ఎమ్మెల్సీ కోదండరాం నాయకత్వంలో రోజురోజుకు పార్టీ గ్రామాల్లో బలోపేతం అవుతుంది అని తెలిపారు. పార్టీ నిర్ణయానికి లోబడి పంచాయతీ ఎన్నికలకు సైతం సంసిద్ధమవుతున్నట్లుగా తెలిపారు. టీజేఎస్ జిల్లా నాయకులు కొమరం కాంతారావు సారథ్యంలో మండల కమిటీలు సైతం ఏజెన్సీ ప్రాంతంలో త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లుగా తెలిపారు. రైతులకు పూర్తిస్థాయిలో తెలంగాణ జన సమితి పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్ రెడ్డి కృషిని కొనియాడారు.

# ఇఫ్తార్ విందు లో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్



కల్లూరు, మార్చి 26 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి పట్టణం, వెంగళరావు కాలనీ మసీద్ లో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్ పాల్గొని ముస్లీమ్ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భగా డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మాట్లాడుతూ ఈ రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు మరియు సోదరీమణులు ఉపవాసాలు ఉండి నిరంతరం ఐదు పూట్లు నమాజ్ చేస్తూ, ఆ అల్లాను స్మరించుకుంటూ ఉండటం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, మండల కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజాల రాణి, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ కమల్ పాషా, మాజీ కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, ముస్లిం పెద్దలు, ముస్లిం సోదరులు సోదరీమణులు పాల్గొన్నారు.

## ఆ కాన్సెప్ట్‌తో వచ్చే

# ఎన్నికలకు వెళ్తాం.. మంత్రి పొంగులేటి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 26): తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ఇవాళ సభలో ధరణి భూభారతి పై చర్చ ఆసక్తికంగా కొనసాగుతోంది. అధికార, విపక్ష నేతల పరస్పర ఆరోపణలతో సభ దద్దరిల్లింది. ఈ క్రమంలనే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ధరణి' బాగుందో.. లేదో అన్న విషయంపై ఇప్పటికే ఇటీవల జరిగిన ఎన్నికల్లో పూర్తి స్పష్టత వచ్చిందని అన్నారు.

వచ్చే ఎన్నికల్లో ధరణిని అజెండాగా తీసుకుని ముందుకు వెళ్తానే.. భూభారతి కాన్సెప్ట్‌తో ప్రజల్లోకి వెళ్తామని స్పష్టం చేశారు. ధరణిలో జరిగిన అక్రమాలు, అన్యాయాలను పల్లా రాజేశ్వర్ రెడ్డి కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టే.. ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోబెట్టారని కామెంట్ చేశారు. అదేవిధంగా వీఆర్ఏ , వీఆర్వో లపై గత సర్కార్ ఎలా ప్రేమ చూపించిందో అందరికీ తెలుసని..

కొత్తగా వాళ్ల భవిష్యత్తు, అభ్యున్నతిపై బీఆర్ఎస్ పార్టీ మాట్లాడటం హస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. వీఆర్ఏ లు కావాలని ప్రజలే అడుగుతున్నారని.. ఆ వ్యవస్థను మళ్లీ త్వరలోనే తీసుకురాబోతున్నామని తెలిపారు. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు కట్టుకథలు చెబుతున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో వీఆర్ఏ, వీఆర్వోలకు ప్రత్యేక గౌరవం ఇస్తామని మంత్రి పొంగులేటి అన్నారు.

## ట్రైబల్ మ్యూజియం పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా



సత్తుపల్లి,ఆర్ సి,మార్చి26,(తెలంగాణ పత్రిక):–బుధవారం ఉదయం హైదరాబాద్ లో ఉమ్మడి ఖమ్మంజిల్లా – భద్రాచలంలో " ట్రైబల్ మ్యూజియం" అనే పోస్టర్ ను తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,శ్రీధర్ బాబు,పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు.పోస్టర్ ఆవిష్కరణ వేడుకలో సత్తుపల్లి మహిళా తొలి ఎమ్మెల్యే,జనహృదయ నాయకురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,భద్రాచలం ఐటిడిఏ పి.ఓ,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో



కల్లూరు, మార్చి 26 (తెలంగాణ పత్రిక),తెలంగాణ ప్రభుత్వం పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో నియోజకవర్గానికి ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేయగా సత్తుపల్లి నియోజకవర్గానికి మంజూరైన పాఠశాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రేమతో కల్లూరు కీ కేటాయించడంతో స్థల అన్వేషణలో చెన్నూరు రైతులు తమ గ్రామానికి చెందిన భూమిని పాఠశాలకు వితరణ చేస్తామని చెప్పగా కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ బుధవారం కల్లూరు మండల అధికారులు, సర్వేయర్లతో క్షేత్రస్థాయిలోకి వెళ్లి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు తహశీల్దార్ పులి సాంబశివుడు, సర్వేయర్, ఆర్ ఐ లు, వివిధ పార్టీల నాయకులు, చెన్నూరు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థుల కడుపు నింపే దానికి బియ్యం వితరణ!



సత్తుపల్లి, ఆర్ సి,మార్చి26, (తెలంగాణ పత్రిక):–ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో (జేవిఆర్) విద్యార్థుల కడుపు నింపడానికి నిర్వహిస్తున్న మధ్యాహ్నభోజన కార్యక్రమానికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ లు బుధవారం 05 క్వింటాల సన్నబియ్యాన్ని వితరణ చేశారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్ గోపి మరియు మధ్యాహ్న భోజన కమిటి సభ్యులకు అందజేశారు.మట్టా దంపతులకు కళాశాల ప్రిన్సిపాల్ కమిటి కృతజ్ఞతలు తెలిపారు.

## ఏరియా ఆసుపత్రిలో వైద్యుల నియామకం హర్షనీయం

పినపాక, మార్చి 26(తెలంగాణ పత్రిక):గత పది సంవత్సరాల పరిపాలనలో బీఆర్ఎస్ పార్టీ అన్ని రకాల వ్యవస్థలను సర్వనాశనం చేసిందని పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం విమర్శించారు. ముఖ్యంగా ప్రజా ఆరోగ్యాన్ని గాలికి వదిలేసారని, ఫలితంగా వైద్యఆరోగ్యాన్ని కేసీఆర్ భ్రష్టు పట్టించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే సంస్కరణ దిశగా ముందుకు సాగుతుందని, ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని అన్నారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మణుగూరు ఏరియా ఆసుపత్రిలో గల సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే, స్పందించిన రేవంత్ రెడ్డి తక్షణమే ఏడుగురు వైద్య సిబ్బందిని మనుగూరు ఆసుపత్రికి నియమించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, నియోజకవర్గ ప్రజలందరూ మణుగూరు ఏరియా ఆసుపత్రిలో వైద్య చికిత్సలు చేయించుకోవాలని కోరారు. ఆస్పత్రిలో వైద్యుల నియామకం కోసం అపర భగీరథుల్లా కృషిచేసిన పాయం వెంకటేశ్వర్లుకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ భషీరుద్దీన్, మదర్ సాహెబ్, బోడ లక్ష్మణరావు, గొగ్గల గేదరాజు, పాయం అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



## కట్టా బాబుని పరామర్శించిన సండ్ర



కల్లూరు, మార్చి 26 (తెలంగాణ పత్రిక)ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్నకల్లూరు మండల మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్ కుమార్ (బాబు) ని బుధవారం పోచారం లో వారి స్వగృహం నందు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సండ్ర.వెంకటవీరయ్య పరామర్శించి, ఆరోగ్య యోగక్షేమాలను, అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంటివద్ద ఉండి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. వారి వెంట ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కల్లూరు మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ బోబోలు లక్ష్మణరావు, చిన్న కోరుకొండి, పోచారం సొసైటీ చైర్మన్లు చావా వెంకటేశ్వరరావు, నర్వనేని అంజయ్య, మండల నాయకులు కాటంనేని వెంకటేశ్వరరావు, షేక్ కమ్లి, అజ్మీర జమలయ్య, సిహెచ్ కిరణ్ కుమార్, పిచ్చిరెడ్డి, బారిష్టర్, జేష్ట.వెంకటేశ్వరావు, మచ్చ హనుమంతరావు, ఖమ్మం పాటి రమేష్, మత్తి సత్యం తదితరులు పాల్గొన్నారు.

### బోడా.శారద ను పరామర్శించి,బియ్యం మరియు ఆర్థిక సహాయం అందించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 26): ,ఎదులాపురం మున్సిపాలిటీ, చిన్న తండా కి చెందిన బోడా.శారదా ఇటీవల అనారోగ్యం తో హైదరాబాద్ లోని నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స చేయించుకొని వారి ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి వారినీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బియ్యం మరియు 2000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ధైర్యంగా ఉండాలని వారికి కాంగ్రెస్ పార్టీ ఏళ్ల వేళలా అండగా ఉంటుందని మనోధైర్యం చెప్పి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు బానోత్.భాస్కర్, పూల్ సింగ్, కళ్లెం. శేశిరెడ్డి , భద్రు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

### సింగరేణి హెడ్ ఆఫీస్ క్యాంటీన్ కాంట్రాక్టు కార్మికులకు యూనిఫామ్ పంపిణీ చేసిన ఏఐటీయూసీ. నాయకులు. యా రా గాని కిష్టయ్య



కొత్తగూడెం ఆర్ సి మార్చి 26 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం హెడ్ ఆఫీస్ క్యాంటీన్ లో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టర్ శ్రీ వి ఎస్ సాయి ప్రసాద్.అందజేసిన యూనిఫామ్ ను సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్- ఏఐటీయూసీ. కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కృష్ణ ఫర్, ల చేతుల మీదుగా బుధవారం నాడు పంపిణీ చేశారు.

## తెల్లగా మారిన నల్లబెల్లం.. ఏడు నెలల్లో 3 టన్నుల పట్టివేత



ఖమ్మం :రంగు మార్చిన బెల్లం ముద్దలు గుడుంబా తయారీకి ఉపయోగించే నల్లబెల్లం రవాణాపై నిషేధం ఉంది. ఎక్కడ కనిపించినా కఠిన చర్యలు తీసుకుంటున్నా.. ఆబ్కారీ పోలీసులు. దీంతో తయారీదారులు 'రంగు' మార్చారు. కొత్త ఎత్తులతో అధికారులను ఏమార్చుతున్నారు. అదెలాగంటే.. ఖమ్మం జిల్లా సరిహద్దులోని మహబూబాబాద్, భద్రాచలం ఏజెన్సీలో కొన్నాళ్లుగా గుడుంబా తయారవుతోంది. అక్కడకు పలు మార్గాల్లో నల్లబెల్లం అక్రమంగా తరలుతోంది. మరోవైపు ఆబ్కారీ బృందాలు గాలింపులు కొనసాగుతున్నాయి. బెల్లం ఊటను పెద్ద ఎత్తున ధ్వంసం చేస్తున్నారు. అయినా తమ కళ్లుగప్పి నల్ల బెల్లాన్ని ఎలా తరలిస్తున్నారని పోలీసులు అవా క్కవుతున్నారు. లోతుగా పరిశీలిస్తే అసలు రంగు బయటపడింది. అదేమంటే.. ఇల్లెందు సమీపంలో ఇటీవల ఓ వాహనంలో తరలుతున్న 9 టన్నుల బెల్లం కొత్తగూడెం జిల్లా ఆబ్కారీ పోలీసులకు పట్టుబడింది. చూస్తే పైపైన మొత్తం తాజా తెల్ల బెల్లంలా కనిపించింది. కానీ పగలగొట్టి చూస్తే అంతా నల్లబెల్లమే! దాన్నంతా రసాయనాలు చల్లి రంగు మార్చినట్లు అధికారులు గుర్తించారు. సరకంతా నాలుగు రోజుల తర్వాత మళ్లీ నలుపు రంగులోకి యథాతథ స్థితికి వస్తుందట. ఇదిలా ఉంటే.. రంగు మార్చిన బెల్లాన్ని ఈ ఏడాది జూన్ నుంచి జులై వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలో 3,018 కిలోలు పట్టుకున్నారు. గుట్టుగా తరలించిన సరకు ఇంతకు ఐదు రెట్లు ఉంటుందని అంచనా. బెల్లం తయారీ కేంద్రాల్లో మిగిలిన వ్యర్థాలు, మగ్గిన పదార్థాలను కిలో రూ.20కి కొనుగోలు చేస్తున్నారు. దానిపై తెల్లటి రసాయనాలు చల్లి రంగు మార్చుతున్నారు. గుడుంబా తయారీదారులకు కిలో రూ.50 చొప్పున విక్రయిస్తున్నట్లు తనిఖీల్లో తేలింది.

## పేద ముస్లిం కుటుంబాలను సంతోషంగా ఉంచేందుకే 'తోఫా' పంపిణి

### - పేదల ఆకలిని గుర్తిస్తున్న టిఎన్ఆర్ ట్రస్టు, ఖాజీమ్ అలి అభినందనీయులు- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా- 225 పేద ముస్లీం కుటుంబాలకు తోఫా పంపిణి

సుజాతనగర్ మండలం మార్చి 26( తెలంగాణ పత్రిక):రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకునేందుకే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ పండుగ తోఫాను అందిస్తున్నామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, ముస్లీం మైనార్టీ రాష్ట్ర నాయకులు నయిం ఖురేషి అన్నారు. సుజాతనగర్ మండలంలో పరిధిలో 150 మంది, చుంచుపల్లి మండలం వుమ్మడి పెనగడప జీపీలోని 75 మంది పేద ముస్లీంలను గుర్తించి వారికి పండుగకు అవసరమయ్యే తోఫాను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో వారు మాట్లాడుతూ పేదల ఆకలిని గుర్తించి టీఎన్ఆర్ ట్రస్టు చైర్మన్ తాండ్ర వెంకటేశ్వర్రావు, ఆయన స్నేహితులు ఖాజీమ్ అలిలు తోఫా పంపిణికి తమ సహకారాన్ని అందించారని తెలిపారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రతి ఒక్కరు కులమతాలకతీతంగా అన్ని పండుగలను జరుపుకొని ఆదర్శంగా నిలవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తోఫాలతో సరిపెట్టుకోకుండా ముస్లీం పేద కుటుంబాలకు అన్ని విధాలా ఆదుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంతోపాటు నిరుద్యోగ యువతకు శాశ్వత ఉపాధి కల్పించాలని కోరారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు కులాలు, మతాల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెడుతూ రాజకీయ



పబ్బంగడుపుకునేందుకు కుట్ర చేస్తున్నారని, ఈ కుట్రలను ప్రజలు గమనించి వారి కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నరాటి ప్రసాద్, టీఎన్ఆర్ భాద్యులు తాండ్ర బుచ్చిబాబు, కోదుమూరి పుల్లారావు, సీపీఐ జిల్లా సమితి సభ్యులు భూక్యా దస్రు, కొమారి హనుమంత రావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వ రావు, హనీష్, అల్లాహ బక్షా, కృష్ణ, నీదాల సుధాకర్, తాజుద్దీన్, మన్నే సంబశివరావు, బద్ధరావు, ఉదయ్, భాస్కర్, రవి, శ్రీను, ఖాసీం ఖాన్, రహీమ్ జానీ, జయచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### 20 మందికి రూ. 5.25 లక్షల మేరకు లబ్ది

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 26): ఖమ్మం: ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటల్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి సిఫారసుతో ముఖ్యమంత్రి సహాయ నిధి ( సీఎంఆర్ఎఫ్) చెక్కులు మంజూరయ్యాయి. ఈ మేరకు బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో వైరా, మధిర నియోజకవర్గాలకు చెందిన 20 మందికి చెక్కులను కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు, నాయకులు అందజేశారు. రూ. 5.25 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ ప్రత్యేక చొరవతో వేగంగా చెక్కులు మంజూరు చేయిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సర్కార్ అని అన్నారు. టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, ఓబీసీ కార్పొరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు హారికా



నాయుడు, నాయకులు స్ఫూర్తి ఓం రాధాకృష్ణ, కన్నెబోయిన సీతారామయ్య, ఖమ్మం పాటి రమేష్, కృష్ణారెడ్డి, ఒంటికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఉత్తేజ్ నాయక్, తాళ్లూరి రాము, తిరుమలి రెడ్డి, చింతమల్ల గురుమూర్తి, ఎయిర్టెల్ నరసింహారావు, జింగిపల్లి ప్రసాద్, మొగిలిచర్ల సైదులు, మందడపు నాగేశ్వరరావు, భాగం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## శాసనమండలిలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీల నిరసన.. అసలు విషయం ఇదే!



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 26): శాసనమండలి ఆవరణలో ఇవాళ బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు ఆకస్మికంగా నిరసనకు దిగారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ప్లకార్డులు చేతబట్టుకుని నిరసన తెలిపారు. కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ కింద తులం బంగారం ఇవ్వాలంటూ.. బంగారం కడ్డీల నమూనాలను ప్రదర్శిస్తూ సర్కార్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. గత 15 నెలలుగా రాష్ట్రంలో కొత్తగా పెళ్లైన జంటలు తులం బంగారం కోసం ఎదురుచూస్తున్నారని ఎమ్మెల్సీలు కామెంట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నిరుపేదలు ఆడబిడ్డ పెళ్లి చేసేందుకు ఇబ్బందులు పడకూడదనే.. కేసీఆర్ కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.లక్షపైకు పైనే ఆర్థిక సాయం చేశారని గుర్తు చేశారు. రాష్ట్రంలో అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ నేతలు తులం బంగారం ఇస్తామని హామీ ఇచ్చారని.. నేడు అధికారంలోకి రాగానే ఆ విషయంపై విస్మరించారని ఫైర్ అయ్యారు. ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఖాతాల్లో జమ చేస్తామని మాయ మాటలు చెప్పారని ధ్వజమెత్తారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని.. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరసనలకు దిగుతామని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ హెచ్చరించారు

## కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను కార్యకర్తలు ప్రజలకు వివరించాలి

### - బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలి.- రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సత్తా చాటాలి -రాష్ట్ర మార్క్ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి మార్చి 26 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని,మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో, బుధవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశంలో,,కొత్వాల, మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ కార్యక్రమాలు, చేపట్టిందన్నారు. మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, 200 యూనిట్లలోపు ఉచిత కరెంటు, సబ్సిడీపై గ్యాస్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్న ధాన్యం కొనుగోలుపై క్వింటాలుకు 500 రూపాయల బోనస్,వంటి అనేక పథకాలు చేపడుతున్నదని, అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి ప్రచారం గావించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు తమ సత్తాలి చాటాలని,కొత్వాల,అన్నారు. బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలి. ఇటీవల బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వంపై గోబెల్స్ ప్రచారాలతో ఆరోపణలు చేస్తున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు వారి అసత్య ఆరోపణలను తిప్పికొట్టాలని,కొత్వాల, కోరారు. రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి, రాష్ట్ర ప్రజలను తాకట్టు పెట్టిన ఘనత బిఆర్ఎస్, ప్రభుత్వానిదే, అని అన్నారు.,తెలంగాణాను అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు బిఆర్ఎస్,



వారికీ లేదని కొత్వాల, అన్నారు. ఈ కార్యక్రమాల్లో,మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, ఎల్డిఎం. కోఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె. ఆచార్యులు, కాల్వ భాస్కర్ రావు, దేవీలాల్, మిరియాల కమలాకర్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, కొమర్రాజు విజయ్, డిష్ నాగేశ్వరరావు, సామా వెంకట రెడ్డి, పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, దారా చిరంజీవి, మస్నా శ్రీనివాస్, ఎస్.కె, బాషా, దప్పు రాము, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్, హెచ్. మధు, ఎండీ షఫి, గణేష్, కొత్తపల్లి రవి, ఉండేటి శాంతివర్ధన్, తదితరులుహాపాల్గొన్నారు.

## త్రిబులార్ భూ నిర్వాసితుల ధర్నా..

చౌటుప్పల్ :చౌటుప్పల్ మండల కేంద్రంలో త్రిబులార్ 3జి నోటిఫికెషన్ భూ నిర్వసితుల సమావేశాన్ని రైతులు బహిష్కరించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ..

త్రిబులార్ అలైన్మెంట్ మార్చాలని నినాదం చేస్తూ భూసేకరణకు ఒప్పుకోమని నార్త్ సైడ్ త్రిపల్ ఆర్ అలైన్మెంట్ నీ ఓఆర్ఆర్ నుండి 28 కిలోమీటర్ల కి పరిమితం చేశారని అన్నారు. దీని వలన చౌటుప్పల్ మున్సిపాలిటీ రెండు మూడు భాగాలుగా విడిపో తున్నవని అన్నారు. 40 కిలోమీటర్లకు అలైన్మెంట్ మార్చితే మున్సిపా లిటీ విడిపో కుండా గ్రామీణ ప్రాంతాలు కూడా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. మున్సిపాలిటీలోని భూముల బహిరంగ మార్కెట్ వాల్యూ సుమారుగా రూ.2-5 కోట్లు, హెచ్ఎండిఏ ప్లాట్లు గజానికి సుమారుగా రూ.20 వేలు ఉండగా. ప్రభుత్వం మాత్రం నష్టపరిహారము ఎకరాకి రూ.20 నుంచి 30 లక్షలు, హెచ్ఎండిఏ ప్లాట్లలో గజానికి రూ.5-6 వేలు వ రకే ఇస్తా మంటున్నారని వాపోయారు. గతంలో తమ భూము లను ప్రభుత్వ ప్రాజెక్టులు అయిన నేషనల్ హైవేల కోసం,విద్యుత్ స్తంభా ల కోసం మరియు నీటి కాలువల కోసం కోల్పోయామని ఇప్పు డతాసిల్దార్ నీ కలిసి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ నిర్వాసితులు సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి చౌటుప్పల్ మాజీ జెడ్పిటిసి పెద్దేటి బుచ్చిరెడ్డి బిజెపి మండల నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి రైతు సంఘం నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, సంత గళ్ళ మల్లేష్ గౌడ్ వందలాది భూ నిర్వాసి తులు, ప్లాట్ల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

### బంకా.బాబు ను పరామర్శించి ఆర్థిక సహాయం అందచేసిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 26): ఎదులాపురం మున్సిపాలిటీ, గుర్రాలపాడు కి చెందిన బాంకా.బాబు అనారోగ్యం తో ఖమ్మం లోని స్థంబాద్రి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి ఆస్పత్రికి వెళ్లి బంకా.బాబు ను పరామర్శించి వారి కి 3000 ఆర్థిక సహాయం అందించారు.అలాగే ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.వారికి మరియు వారి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ నాయకులు కొర్ని.సీతారాములు,కళ్లెం.శేష్ రెడ్డి, నవీన్,రవీందర్ తదితరులు పాల్గొన్నారు

### అనారోగ్యంతో బాధపడుతున్న బడేటి శీను మనవడును పరామర్శించిన కందాళ..



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 26): కూసుమంచి మండలం చేగొమ్మ పిఏసిఎస్ సోసైటీ చైర్మన్ బడేటి శ్రీను మనుమడు అనారోగ్యంతో బాధపడుతుండడంతో హైదరాబాద్ బసవతారకం హాస్పిటల్ నందు చిన్నారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య విషయం తెలుసుకొని వారి సభ్యులను పరామర్శించారు లిపాలేరు మాజీ ఎమ్మెల్యే కందళ ఉపేందర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న,మాజీ ఎంపీటీసీ భర్త ఉడుగు వెంకటేశ్వర్లు, చేగమ్మ %రాజూ% సొసైటీ చైర్మన్ బడేటి శీను హాస్పటల్ స్టాప్ స్థానికులు నాయకులు

### అనారోగ్యంతో బాధపడుతున్న బడేటి శీను మనవడును పరామర్శించిన కందాళ..



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 26): కూసుమంచి మండలం చేగొమ్మ పిఏసిఎస్ సోసైటీ చైర్మన్ బడేటి శ్రీను మనుమడు అనారోగ్యంతో బాధపడుతుండడంతో హైదరాబాద్ బసవతారకం హాస్పిటల్ నందు చిన్నారి కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య విషయం తెలుసుకొని వారి సభ్యులను పరామర్శించారు లిపాలేరు మాజీ ఎమ్మెల్యే కందళ ఉపేందర్ రెడ్డి .ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మల్లిడి వెంకన్న,మాజీ ఎంపీటీసీ భర్త ఉడుగు వెంకటేశ్వర్లు, చేగమ్మ %రాజూ% సొసైటీ చైర్మన్ బడేటి శీను హాస్పటల్ స్టాప్ స్థానికులు నాయకులు

### గురువారం డయల్ యువర్ డిఎం ప్రోగ్రాం:వనపర్తి ఆర్టీసీ డిఎం వేణుగోపాల్



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చ్ 26 తెలంగాణ పత్రిక: ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలుబీ అందించేందుకు గురువారం ఉదయం11గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు డయాల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వనపర్తి ఆర్టీసీ డిఎం వేణుగోపాల్ బుధవారం తెలిపారు. ప్రయాణికులు తమ సూచనలు, ఫిర్యాదులను, సలహాలు తెలియజేయడానికి 7382826289 కు ఫోన్ చేయవచ్చు అని సూచించారు.

## శిథిలావస్థకు రక్షణ గోడలు

అనంతగిరి, : ఎత్తయిన కొండలు.. పచ్చని చెట్లు.. ఆహ్లాదం కలిగించే ఘాట్‌రోడ్డు ప్రయాణం.. అది ఒకప్పటి మాట.. నేడు పరిస్థితి భిన్నంగా మారింది. ప్రస్తుతం అరకులోయ ఘాట్‌రోడ్డు ప్రయాణమంటే వాహనదారులు హడలిపోతున్నారు. ఎక్కడికక్కడ రక్షణ గోడలు శిథిలమై ప్రయాణానికి రక్షణ లేకుండా పోయింది. ఓహెచ్‌సీ కేబులు ఏర్పాటుకు రోడ్డును ఆనుకుని తవ్విన గోతుల కారణంగా రక్షణ గోడలు పూర్తిగా పడిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ఇరువైపులా రోడ్డు కోతకు గురైంది. దీంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. మన్యం అందాలను తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి పర్యాటకులు ఘాట్‌రోడ్డు మార్గంలోనే అరకులోయ చేరుకునేందుకు మొగ్గు చూపుతుంటారు. ఎస్.కోట నుంచి అరకు వరకు 60 కిలోమీటర్లు ఎత్తయిన కొండల నడుమ ఘాట్‌రోడ్డు ప్రయాణం సాగుతుంది. ఘాట్‌రోడ్డు అధ్వానంగా మారడంతో పర్యాటకులు భయాందోళన చెందుతున్నారు. గతంలో అరకు-విశాఖ ప్రధాన రహదారి ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో ఉండేది. ప్రస్తుతం జాతీయ రహదారుల సంస్థకు పరి?ధిలోకి మారింది. ఆర్అండ్‌బీ పరిధిలో ఉన్నప్పుడు ఈ రోడ్డు నిర్వహణను కాంట్రాక్టర్‌కు అప్పగించి ఆ శాఖ అధికారులు పర్యవేక్షణ చేసేవారు. ఆరేళ్ల క్రితం నేషనల్ హైవే సంస్థకు అప్పగించడంతో ఆర్అండ్‌బీ శాఖ పూర్తిగా పట్టించుకోవడం మానేసింది. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు, రక్షణ గోడలు పూర్తిగా అ?ధ్వానంగా తయారయ్యాయి. అనంతగిరి మండలం చిలకలగెడ్డ నుంచి అరకులోయ వరకు ఎనిమిది హెయిర్ పిన్‌బెండ్ ప్రమాదకరమైన మలుపులు ఉన్నాయి. మలుపుల వద్ద ఇటీవలే జరిగిన ప్రమాదాలకు రక్షణగోడలు పూర్తిగా పడిపోయాయి.

## జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధన 7వ రోజు నిరసన దీక్షకు సంపూర్ణ మద్దతు తెలిపి,వెంటనే వారికి ఇండ్ల స్థలాలు కేటాయించాలి ప్రభుత్వాన్ని కోరిన మాదిగ జే.ఏ.సి.

### రాష్ట్ర జనరల్ సెక్రటరీ: మోదుగు జోగారావు



కొత్తగూడెం ఆర్ సి మార్చి 26 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణం, గంగా హుస్సేన్ బస్తీ నందు, జర్నలిస్టులు తమ ఇండ్ల సాధన కోసం చేస్తున్న 7వ రోజు నిరసన దీక్ష శిభిరాన్ని మాదిగ జే.ఏ.సి.విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు నరాల రాజేష్ తో కలిసి సందర్శించిన మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు వారికి పూర్తి మద్దతు ప్రకటించినారు.మోదుగు జోగారావు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని,మా ఉద్యోగాలు మాకు,మా నీళ్లు మాకు,మా నిధులు మాకు కావాలని కొత్తగూడెం నుంచే మొదలు అయ్యిందని,మీడియా,జర్నలిస్టులు ద్వారానే తెలంగాణ ఏర్పాటు బావజాలం విశ్వ వ్యాప్తం అవ్వటం వలన ఆర్టికల్ 3 ప్రకారం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయ్యిందని,ఇందులో జర్నలిస్టుల పాత్ర చాలా గొప్పదని కొనియాడినారు.వారి కష్టాలను పంటి బిగువ కింద పెట్టుకొని సమాజాన్ని మేలుకొలేపే గురుతర బాధ్యతను మోస్తున్నారని,వారి న్యాయమైన డిమాండ్ ఇండ్ల స్థలాలు వారికి ప్రజా ప్రభుత్వం కేటాయించాలని కోరినారు.ప్రపంచం మొత్తం కరోనతో గడ,గడ లాడి పోతుంటే జర్నలిస్టులు వారి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజా శ్రేయస్సేకే అంకితం అయ్యి సంపూర్ణ సేవ చేసినారని గుర్తు చేసినారు.రోజు కూలికి కనీస వేతనం ఉంటుంది,కానీ ఎలాంటి జీత బత్యాలు లేకుండా సమాజ సేవ చేస్తున్న జర్నలిస్టులకు కేటాయించిన ఇండ్ల స్థలాలను వెంటనే కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరినారు. పేదల పక్షాన నిలబడే గొంతుక గౌ.శాసన సభ్యులు శ్రీ కూనంనేని సాంభశివరావు వెంటనే జర్నలిస్టుల సమస్యకు పరిస్కారం చూపి,అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్టలాలు ఇప్పించాలని కోరినారు.

## అప్పుడు అధికారంలో ఉంది ఎవరు నాడు అడ్డుపడ్డ వాళ్ళే నేడు నీతులు చెప్తున్నారు

### - పాత్రికేయ సోదరరులు అంతా గమనిస్తున్నారు-టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



కొత్తగూడెం టౌన్ మార్చి 26( తెలంగాణ పత్రిక):గత 10 ఏళ్ళు అధికారంలో ఉంది ఎవరో అందరికి తెలుసని, అవకాశం ఉన్నప్పుడు కావాలని ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా అడ్డుకున్న వాళ్లు జర్నలిస్టులను సభ్యసమాజాన్ని తప్పుదోవ పట్టించే విధంగా మాట్లాడడం వాళ్లకు హెూదాకు తగదని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు జిల్లా వ్యాప్తంగా ఉన్న అందరూ జర్నలిస్టులకు ఒకే చోట ఇళ్ల స్థలం ఇచ్చే ఆలోచన చేస్తే జర్నలిస్ట్ లకు ఇళ్ల స్థలం ఇచ్చిన క్రెడిట్ ఆయనకు దక్కుతుందని కొందరు అడ్డుకున్న విషయం జర్నలిస్ట్ లు గుర్తు చేసుకోవాలన్నారు. నియోజకవర్గంలో ఏ అభివృద్ధి జరిగినా అదంతా తన క్రెడిట్ అనే ఆలోచనతో నాడు విలేకరులకు తీవ్ర అన్యాయం చేశారని, సింగరేణి అధికారులతో మాట్లాడి వాళ్లకు ఇంటి స్థలం ఇప్పించే అవకాశం ఉన్నపటికీ అప్పుడు చప్పుడు చేయకుండా నేడు ముసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. అప్పుడే సింగరేణి సంస్థతో మాట్లాడి నామమాత్రపు ధరకు జర్నలిస్ట్ లకు ఇంటి స్థలం ఇచ్చేలా కృషి చేసి ఉంటే నేడు జర్నలిస్టు మిత్రులు ఇలా నిరసన తెలిపే అవసరం రాకపోయేదని, ఆనాడు అధికారంలో ఉండి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చే అవకాశం ఉన్నప్పటికీ కావాలనే తాత్సారం చేశారన్నారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు నిర్దిష్ట ప్రతిపాదనలు చేస్తూ ఎలాంటి అభ్యంతరాలు రాకుండా జర్నలిస్టులకు స్థలాలను ఇచ్చి జర్నలిస్ట్ లకు న్యాయం చేసేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కట్టుబడి ఉందని, గతంలో జర్నలిస్టులకు ఇళ్లను ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వబోయేది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. నిపుణుల సూచన మేరకు ముందుకెళ్దామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్న మాటలను గుర్తు చేసిన ఆయన ఇందిరమ్మ రాజ్యంలో ఖచ్చితంగా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వస్తాయని స్పష్టం చేశారు. 10 ఏళ్ళ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ విలేకరులకు ఎం చేయకుండా నేడు విలేకరులు చేస్తున్న దీక్షల వద్ద కావాలనే ఇందిరమ్మ ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని, అటువంటివాటిని జర్నలిస్ట్ మిత్రులు సభ్యసమాజం గమనిస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని భవిష్యత్ లో ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతిపాదనలు చేసి అర్హులైన అందరికి ఇళ్ల స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షలు కూడ ఇచ్చేలా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు దృష్టికి తీసుకెళ్తానన్నారు.

### మద్యం బెల్ట్ షాపులను మూసివేయాలని

## అశ్వరావుపేట ఎక్సైంజ్ సిఐకి వినతిపత్రం



దమ్మపేట తెలంగాణ పత్రిక మార్చి 26 అధికారులు స్పందించకపోతే మహిళా మండలి ఆధ్వర్యంలో బెల్ట్ షాపులను బద్దలు కొడతాం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో ఎక్సైంజ్ సిఐ గారికి వినతి పత్రం ఇచ్చిన పలు సంఘాల నాయకులు,మహిళ మండలి జిల్లా అధ్యక్షురాలు %౦ఎ% జాన్ బి గారు మాట్లాడుతూ అశ్వరావుపేట నియోజకవర్గంలో మద్యం బెల్ట్ షాపులు ప్రతి గ్రామంలో బజార్ కి నాలుగు చొప్పున ఉన్నవి అవి నిత్యం 24 గంటలు అందుబాటులో ఉంటున్నావి,గ్రామీణ ప్రాంతాలలో యువత అత్యధికంగా చిన్న వయసులోనే మద్యానికి బానిసై రోడ్డు ప్రమాధాలలో మరణించడం జరుగుతున్నది,చాలా కుటుంబాలు రోడ్డు పాలు అవుతున్నవి,అధికారులకు ఎన్నిసార్లు మద్యం బెల్టు షాపులు తీసివేయాలని వినతి పత్రాలు ఇచ్చినా కూడా స్పందన లేదు,కావున తక్షణమే పై స్థాయి ఉన్నతాధికారులు స్పందించి బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది,అధికారులు స్పందించక పోతే మహిళా మండలి ఆధ్వర్యంలో బెల్ట్ షాపులను బద్దలు కొట్టడం జరుగుతుందని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో మహిళా మండలి జిల్లా అధ్యక్షురాలు జాన్ బి,తుడుం దెబ్బ నాయకులు తంబళ్ల రవి, వాసం పోలయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు కోలిక పోగు కాంతారావు పాల్గొన్నారు.

## పాల్వంచలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న. రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల





కొత్తగూడెం ఆర్ సి మార్చి 26 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాస కాలనీలో సువ్వారపు వెంకటేశ్వరరావు సతీమణి మృతి చెందగా,కొత్వాల. పాల్గొని సంతాపం తెలిపారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని కరకావాగు నివాసి భట్టు రాందాస్ కుమారుని దశదిన కర్మల్లో,కొత్వాల,పాల్గొని సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మహేష్, కందుకూరి రాము, రమణమూర్తి నాయుడు ( డిష్ నాయుడు), భట్టు మురళి, దారా చిరంజీవి, ఉండేటి శాంతి వర్ధన్, భట్టు వీరు, పులి సత్యనారాయణలి పాల్గొన్నారు.

## తెలంగాణలో రాష్ట్ర వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులకు డైలీ వేజ్ కార్మికులకు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు క్యాటరింగ్ కార్మికులకు ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 26మార్చ్ ( తెలంగాణ పత్రిక) రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను రద్దుచేసి తెలంగాణ ప్రభుత్వమే కార్పొరేషన్ ఏర్పాటు చేసేలా కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర సామాజిక న్యాయం సాధికారికత శాఖ మంత్రి శ్రీ రామదాస్ అత్తవాళ్లే కి వినతి పత్రం అందించిన తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మరియు ఆర్పిఐ అత్తవాళ్లే పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా అధ్యక్షులు కోట శివశంకర్... తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేద ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువకులు పేద ప్రజలు చదువుకున్న పేద విద్యార్థులు ఉద్యోగులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సరియైన ఉద్యోగ అవకాశాలు సరియైన నోటిఫికేషన్లు లేక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలలో ఔట్సోర్సింగ్ వ్యవస్థను ఏర్పాటు చేయడం వలన చిన్నచిన్న ఉద్యో గాలకు కూడా ఔట్సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా నోటిఫికేషన్లు ప్రభుత్వమే కలెక్టర్లు ఇవ్వడం వలన ఔట్సోర్సింగ్ ఏజెన్సీ యాజమాన్యాలు చిన్న అటెండర్ ఉద్యోగం నుంచి కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగం వరకు స్కావెంజర్ స్లీపర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ తదితర ఉద్యోగాలకు కూడా మూడు నుంచి ఐదు లక్షల రూపాయల లంచం తీసుకొని ఉద్యోగాలను అమ్ముకుంటున్నారని కలెక్టర్లు కూడా ఏమి చేయలేని పరిస్థితిని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్లకు మంత్రులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా ఫలితం లేదని ఆఖరికి ఔట్సోర్సింగ్ ఏజెన్సీలను గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ కెసిఆర్ ప్రభుత్వంలో మంత్రులు బినాములుగా ఉండి నడిపించడం జరిగిందని ఈ ఔట్సోర్సింగ్ వ్యవస్థని ప్రశ్నిస్తే మాపైనే తప్పుడు కేసులు పెడుతున్నారని తప్పుడు రిపోర్టు కలెక్టర్లు జిల్లా అధికారులు నేషనల్ ఎస్సీ కమిషన్ కి నేషనల్ ఎస్టీ కమిషన్ కి పంపుతున్నారని ఈ ఔట్సోర్సింగ్ ఏజెన్సీ వ్యవస్థలు ప్రభుత్వం నుంచి ప్రతినెల జీతాలు మంజూరు చేసిన కమిషన్లకి కక్కృతి పడి నెలల తరబడి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కాంట్రాక్ట్ కార్మికులకు జీతాలు ఇవ్వడం లేదని ప్రభుత్వం చెల్లించే జీఎస్టీ ఈఎస్ఐ పిఎఫ్ సరియైన సమయంలో అవుట్సోర్సింగ్ ఏజెన్సీ యాజమాన్యాలే ప్రభుత్వం నుంచి నిధులు విడుదల కాకపోయినా ముందుగా ఔట్సోర్సింగ్ యాజమాన్యాల కార్మికుల ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తుల ఈఎస్ఐ పిఎఫ్ లు రెగ్యులర్గా కట్టాలని అలా కట్టకుండా చాలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం వలన ఎవరైనా కాంట్రాక్ట్ కార్మికులు డైలీ వేజ్ కార్మికులు ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులు ఎవరైనా చనిపోతే కనీసం వారికి పిఎఫ్ కూడా పెన్షన్ కూడా వారి కుటుంబాలకు రావడంలేదని ఈ వ్యవస్థ అంతా అంతం చేయాలంటే ఈ అవినీతి వ్యవస్థను రూపుమాపాలంటే కేంద్ర ప్రభుత్వమే నేరుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఔట్సోర్సింగ్ ఉద్యోగస్తులకు కాంట్రాక్ట్ కార్మికులకు డైలీ వెజ్ కార్మికులకు క్యాటరింగ్ కార్మికులకు ఒక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో కేంద్రమంత్రి సామాజిక సాధికారికత శాఖ మంత్రివర్యులు ఆర్.పి.ఐ పార్టీ జాతీయ అధ్యక్షులు రాందాస్ అత్తవాళ్లే కి వినతి పత్రం అందించి సమస్యను పరిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది అదేవిధంగా కొత్తగూడెంలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించడానికి కొత్తగూడెం కి రావాలని ఆర్.పి.ఐ జిల్లా పార్టీ పార్టీ ఆఫీసు ఓపెన్ చేయడానికి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ఈ అంశాలపై చర్చించడానికి కొత్తగూడెం కేంద్రంగా అన్ని డిపార్ట్మెంట్ల ప్రిన్సిపల్ సెక్రటరీలతో మీటింగ్ నిర్వహించడానికి అందులో మీరు ముఖ్య అతిథిగా రావాలని ఆహ్వానం పలకడం జరిగింది మంత్రి సమస్యలన్నీ విని కచ్చితంగా పరిష్కరిస్తానని కొత్తగూడెం కి వస్తానని హామీ ఇవ్వడం జరిగింది...

## నూతన టైలర్ షాప్ ను ప్రారంభించిన మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్



పెబ్బేరు మార్చ్ 26 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ కేంద్రంలో కార్తీక్ టైలర్ మేన్స్ షాప్ ను ప్రారంభించిన ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి పెబ్బేరు మార్కెట్ వైస్ చైర్మన్, కార్పాకుల వెంకటరాములు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, అక్కి శ్రీనివాస్ గౌడ్ వనపర్తి జిల్లా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షుడు, డాక్టర్ నాగరాజ్, సీనియర్ రిపోర్టర్ చింతకుంట బీసన్న, నేటి వార్త రీపోటర్ విభూది కుమార్, ఎం.గోపాలకృష్ణ ఎలక్ట్రిషన్ కురుమయ్య, బోరెలి జగదీశ్, ప్రదీప్ కుమార్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఘటన బాధాకరం-పంచాయితీ అధికారులపై క్రిమినల్ కేసు నమోదు చేసి తక్షణమే రిమాండ్ చేయాలి

### ఏజెన్సీ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు లాల్ సింగ్ నాయక్ డిమాండ్





కొత్తగూడెం ఆర్ సి మార్చి 206 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. భద్రాచలంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న 6 అంతస్తుల బిల్డింగు కుప్పకూలి కొందరు మరణించిన విషయం తెలుసుకొని, ఏజెన్సీ పరిరక్షణ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు లాల్ సింగ్ నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి గురయ్యారు,కొందరు అధికారుల నిర్లక్ష్యం వల్ల అమాయకులు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమని,గిరిజన ప్రాంతంలో ఇంత పెద్ద ఎత్తున ప్రమాదం జరగడం ఎందన్నో కలచి వేసింది, అని ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యం మరియు లోపం వలన జరిగిందని తెలిపారు, ఈరోజు భద్రాచలంలో జరిగిన దుర్ఘటన ఎన్నో జీవితాలు ఎందరో కుటుంబాలు శాశ్వతంగా నష్టపోయాయని,నిర్మిస్తున్న భవనంలో చిక్కుకొని మరణించిన వ్యక్తుల యొక్క కుటుంబాలకు న్యాయం చేసే వాళ్ళు ఎవరంటూ ప్రశ్నించారు, కచ్చితంగా ఈ పాపం విద్యావంతులైన ప్రభుత్వ అధికారులదే అని తెలిపారు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పూర్తిగా అమాయక గిరిజనులు నివసిస్తున్నటువంటి,ఏజెన్సీ ప్రాంతం ఇక్కడ 1/59,1/70 యాక్ట్ బలమైన కేంద్ర ప్రభుత్వ చట్టాలు ఉన్న ఈ చట్టాలను కాపాడుతూ ఎలాంటి అక్రమ కార్యకలాపాలు జరగకుండా, అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు అక్రమ వెంచర్లు అనధికార క్రయవిక్రాయలు నిర్వహించకుండా అడ్డుకోవాల్సిన పంచాయతీ మరియు రెవిన్యూ అధికారులు గత కొంతకాలంగా కార్పొరేట్ వ్యాపారులతో కుమ్మక్కై జిల్లావ్యాప్తంగా మండల కేంద్రాలలో అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేసి కార్పొరేట్ వ్యాపారులకు ఊడిగం చేస్తూ, ఎలాంటి అనుమతులు లేకున్నా ఇదేమిటని ప్రశ్నించినటువంటి గిరిజనులను టార్గెట్ చేస్తూ అనేక ఇబ్బందులు గురి చేస్తూ, కార్పొరేట్ వ్యాపారులకు పూర్తిస్థాయిలో మద్దతు తెలుపుతూ బహుళ అంతస్తులు సెల్లార్ నిర్మాణాలు లిఫ్ట్ నిర్మాణాలు విపరీతమైన లైటింగ్ తోటి అమాయక ప్రజలను దోచుకుంటూ పోతుంటే జిల్లా అధికారులు వారి యొక్క స్వార్థ ప్రయోజనాల కోసం కార్పొరేట్ వ్యాపారులతో కుమ్మక్కై, గిరిజనులను బానిసలుగా మార్చే ప్రయత్నం గత కొంతకాలంగా జరుగుతుంది అని అన్నారు, అదేవిధంగా గిరిజన ప్రాంతంలో తప్పుడు కోర్ట్ ఆర్డర్లు మంజూరు చేస్తూ తప్పుడు అనుమతులు మంజూరు చేస్తూ చట్టానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నారు. అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. ఆయన కోరుకుంటున్నారు.

## ఊరుకొండపేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు



ఊరుకొండ మార్చి 26 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో బుధవారం రోజున ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయ హుండీ లెక్కింపు నిర్వహించడం జరిగింది.దేవాలయ చైర్మన్ మరియు ధర్మకర్త మండలి,ఈవో,దేవాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో,ఆలయ అర్చకుల మరియు భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు చేయడం జరిగింది, తేదీ 20-01-2025 నుండి26-03-2025 సుమారు 2 నెలల 5 రోజుల ఆదాయం రూ.510977 (అక్షరాలలో ఐదు లక్షల పది వేల తొమ్మిది వందల డెబ్బై ఏడు) రూపాయలుగా ఆదాయం వచ్చిందని ఆలయ అధికారులు అన్నారు. ఈ కార్యక్రమములో ఎన్. సత్యనారాయణ రెడ్డి చైర్మన్ ధర్మకర్త ,మండలి సభ్యులు బొందయ్య గౌడ్, వెంకటమ్మ , ఆంజనేయులు , మల్లేష్ , రమేష్ , విజయేందర్, జి . వెంకటయ్య , బంగారయ్య పత్య నాయక్, భక్తులు మనోహర్ రెడ్డి, శ్రీశైలం,అలాగే ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు శారీరక, మానసికంగా ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం

### - కికెట్, సెటిల్ బ్యాడ్మింటన్ పోటీలను ప్రారంభించి, క్రీడాకారులను ఉత్సాహపరిచిన జిల్లా ఎస్పీ- క్రీడలు ఆడే స్ఫూర్తి చాలా గొప్పది- పతి ఒక్కరు క్రీడలను ఆడుతూ మనసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలి- క్రీడల్లో గెలుపు ఓటములు సహజం-వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 26 తెలంగాణ పత్రిక: బుధవారం రోజు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయం క్రీడ మైదానంలో మెడికల్ విద్యార్థులకు నిర్వహించిన వార్షిక క్రీడలకు ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ పాల్గొని టాస్ వేసి క్రికెట్ క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముందుగా క్రీడల్లో ఉత్సహంగా పాల్గొన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహకులను ఎస్పీ అభినందించారు క్రీడలు ఆడే స్ఫూర్తి చాలా గొప్పదని ప్రతి ఒక్కరు క్రీడలను ఆడుతూ మనసిక శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. ఇలాంటి క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, మీరు ఈ క్రీడల ద్వారా మీ శారీరక దేహ దారుఢ్యం మెరుగుపడుతుండటంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి, వైద్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పట్టణాలలో శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలి

**- జిల్లావ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను, మాదకద్రవ్యాలను పూర్తిగా అరికట్టాలి- జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యం సేవించడం జరగకుండా చూడాలి- జిల్లా పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం - బెట్టింగ్, లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలి- ఐపీఎల్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి**






వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్:వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చి 26 తెలంగాణ పత్రిక: శాంతి భద్రతలను పరిరక్షణ ప్రతి ఒక్క పోలీసు ప్రధాన లక్ష్యంగా పట్టణంలో మరింత ఉత్సాహంగా పనిచేయాలని జిల్లాఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బెట్టింగ్, లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నారని సమాచారం వస్తే చాలు వెంటనే దాడులు చేయాలని అధికారులకు ఆదేశించారు.

జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది ప్రజలతో మమేకంగా ఉంటూ సత్సంబంధాలను మెరుగుపరచుకోవాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలో మాదకద్రవేయులు పూర్తిగా రూపుమాపాలని వారిని అరికట్టే దిశగా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అదే విధంగా పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రతి ఒక్కరికి క్రమశిక్షణ తప్పనిసరి అని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు విధులలో ఉన్నప్పుడు యూనిఫామ్ ని ధరించి ఉండాలని తెలిపారు. సిబ్బంది ప్రతి ఒక్కరు అవినీతికి దూరంగా ఉంటూ, నిజాయితీగా ప్రజలకు సేవలందించాలని తెలిపారు. డయల్ 100ను విరివిగా వినియోగించుకుంటూ ప్రజలలో అవగాహన కల్పించాలని తెలిపారు. నూతన పోలీసు సిబ్బంది అందరు తమ తమ పోలీస్టేషన్ల పరిధిలో ఉండే విధంగా చూసుకోవాలని అదేవిధంగా సిబ్బంది అందరికీ అన్ని విధులకు పూర్తి పరిజ్ఞానాన్ని కల్పించి చైతన్య పరచాలని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సిసిటీవీ కెమెరాల ఏర్పాటను ప్రజలకు వివరించి ప్రతి గ్రామంలో ప్రజలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చైతన్యపరచాలన్నారు. ఎస్సైలు, సీఐలు, తమ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలకు ఉన్న సమస్యలపై, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, మూఢనమ్మకాలు, డయల్ హండ్రెడ్ పై అవగాహన కల్పించి చైతన్యపరచాలని తెలిపారు. కోర్టు డ్యూటీ అధికారులను ప్రతిరోజు సమీక్షిస్తూ నేరస్థులకు కఠినమైన శిక్షలు పడే విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా బహిరంగ మద్యం సేవించడం జరగకుండా చూడాలన్నారు. నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను అరికడుతూ ఉండాలన్నారు. ఇసుక అక్రమ రవాణ, ప్రభుత్వ రాయితీ బియ్యం అక్రమంగా తరలించకుండా చూడాలన్నారు. వ్యభిచారం, గంజాయి, మటక, పేకాట ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించకుండా చూడాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో బ్లూ కోర్ట్ విధులు, రిసెప్షన్ డ్యూటీ, కోర్టు డ్యూటీ అధికారులు కీలకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సత్వర న్యాయం అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ నేర సమీక్షా సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డిఎస్పి ఉమా మహేశ్వరరావు, వనపర్తి సిఐ క్రిష్ణ, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూర్ సిఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, డిసిఆర్బి సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఇవి తాగితే అనారోగ్యం'పాలు'



రఘునాథపాలెం:ఉదయం నిద్ర లేవగానే టీ తాగకపోతే కొంతమందికి పొద్దు గడవదు.. పిల్లలకు పాలు, అన్నంలోకి పెరుగు, మజ్జిగ తయారీకి పాలు నిత్యావసరంగా మారాయి. ఇటువంటి క్షీరాన్ని కొంతమంది ప్రబుద్ధులు కల్తీ చేస్తున్నారు. గతంలో చిక్కని పాలల్లో కాసిన్ని నీళ్లు కలిపేవారు. ఇప్పుడు ఏకంగా నకిలీ పాలను తయారు చేస్తున్నారు. కొంతమంది విషపూరిత డిటర్జెంట్, యూరియా వంటివి కలుపుతున్నారు. పాల కల్తీపై జిల్లాలో కేసులు నమోదవుతున్నాయి. నమ్మకమైన వ్యక్తుల/సంస్థల నుంచి కొనుగోలు చేయాలని, అనుమానం వస్తే పరీక్షించి చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలో పాల ఉత్పత్తి తగ్గుతోంది. డిమాండ్ పెరుగుతోంది. దీంతో కొంతమంది కల్తీకి పాల్పడుతున్నారు. అపరిశుభ్రమైన నీరు కలపడంతోపాటు విష రసాయనాలు మిళితం చేస్తున్నారు. కొన్ని రకాల పొడులు, నురగ వచ్చేలా సబ్బు పొడి, తెల్లదనం కోసం యూరియా కలుపుతున్నట్లు గతంలో పోలీసులు గుర్తించారు. కల్తీ పాలను వినియోగిస్తే అనారోగ్యం, దీర్ఘకాలిక సమస్యలు తలెత్తుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీళ్లు కలిపిన పాలు: ఓ చుక్క పాలను నున్నని, ఏటవాలు ప్రదేశంలో ఉంచినప్పుడు స్వచ్ఛమైనవి నెమ్మదిగా కదులుతూ అవి జారిన తలంపై తెల్లని మచ్చ ఏర్పడుతుంది. నీళ్లు కలిసినవి త్వరగా ప్రవహించి, ఎటువంటి మచ్చ జాడ కనిపించదు. పిండి పదార్థాల కల్తీ: పాలలో కొన్ని చుక్కల అయోడిన్ ద్రావణాన్ని కలిపి నప్పుడు నీలి రంగుకు మారితే పిండి పదార్థాల కల్తీ జరిగినట్లు. యూరియా కలిపితే..: టీస్పూను పాలకు అర చెంచా సోయాబీన్ పిండిని కలిపి మిశ్రమాన్ని బాగా కలియదిప్పి 5 నిమిషాల తరువాత ఆ పాలలో ఎర్ర లిట్మస్ కాగితాన్ని ముంచితే నీలి రంగుకు మారుతుంది. లిట్మస్ పేపర్లు అన్ని మందుల దుకాణాల్లో లభిస్తాయి. డిటర్జెంట్ కల్తీ: 5 మిలీ పాలు, 5 మిలీ నీళ్లు కలిపి బాగా కలియ తిప్పితే నురగ ఏర్పడితే డిటర్జెంట్ కల్తీ జరిగినట్లు. కృత్రిమ పాలు: చేదు రుచి కలిగి, వేళ్ల మధ్యలో తీసుకొని రుద్దినప్పుడు సబ్బు వంటి భావన కలుగుతుంది. వేడి చేసినప్పుడు పసుపు రంగుకు మారతాయి. కృత్రిమ పాల తయారీకి నీళ్లు, రంగులు, చౌక నూనెల, క్షార ద్రావణాలు, యూరియా, డిటర్జెంట్లు వాడతారు. పాల కల్తీతో ప్రజారోగ్యానికి తీవ్రమైన హాని కలుగుతుంది. సరైన పోషకాలు అందకపోతే పిల్లల ఎదుగుదల, మానసిక వికాసం జరగదు. పాల కల్తీ నేరం. అప్రమత్తంగా ఉంటూ, ప్రజలు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుని కల్తీ వినియోగాన్ని అడ్డుకోవచ్చు

# సొంత నైపుణ్యం.. వస్త్రాల్లో వైవిధ్యం



సిరిసిల్ల: ఒక ఆలోచన.. ఆ వృత్తిలో పని చేసేవారందరికీ ఉపయోగపడితే స్ఫూర్తిగా నిలుస్తుంది. బతుకమ్మ చీరల డిజైన్లపై పని చేసిన అనుభవంతో కాటన్ చీరలు నేస్తున్నారు. నెల రోజుల క్రితం సిరిసిల్లలో ఒకటి, రెండు మగ్గాలపై ప్రారంభమైన ఉత్పత్తులు, పలు రకాల డిజైన్లతో వంద మగ్గాలకు చేరుకున్నాయి. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా నేతన్నలు తమ నైపుణ్యాలకు పదును పెడుతున్నారు. సొంత ఉత్పత్తులతో మార్కెట్‌ను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు. జిల్లాలోని 30 వేల మరమగ్గాల్లో 14 వేల మగ్గాలకు డాబీ, జకార్డు పరికరాలు ఉన్నాయి. వీటికి కొద్దిపాటి మార్పులు చేసుకుంటే చాలు. పాలిస్టర్ నుంచి పట్టువస్త్రాల వరకు చాలా రకాలు ఉత్పత్తి చేయొచ్చు. సిరిసిల్లలో అలాంటి నైపుణ్యాలున్న నేతన్నలకు కొదువలేదు. ఏడాది క్రితం పాలిస్టర్ నూలుతో బతుకమ్మ చీరలు నేసిన మరమగ్గాలపై ప్రస్తుతం కాటన్ చీరలు నేస్తున్నారు. మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉంది. అందులోనూ వందశాతం కాటన్, సిల్కు నూలు, జరీ అంచులో డిజైన్లు ఉన్నవి మగువలను ఇట్టే ఆకర్షిస్తుంటాయి. గద్వాల, పోచంపల్లి, ధర్మవరం వంటి ప్రాంతాలు కాటన్ చీరల ఉత్పత్తులకు ప్రసిద్ధి. సిరిసిల్ల, తంగళ్లపల్లిలోని నేతన్నలు హైదరాబాద్, కర్ణాటక, చెన్నై, చీరాల, చిలకలూరిపేటలోని వస్త్ర వ్యాపార సంస్థల నుంచి ప్రత్యేకంగా చీరల ఆర్డర్లు తెచ్చుకుంటున్నారు. సుమారు 50 నుంచి 100 మగ్గాలపై వివిధ రకాల డిజైన్లతో వీటిని ఉత్పత్తి చేస్తున్నారు. డిజైన్ల కోసం డాబీ, జకార్డు అమర్చిన మరమగ్గాలకు కొద్దిపాటి మార్పులు చేసుకుంటున్నారు. ఎప్పుడూ ఒకే రకమైన వస్త్రోత్పత్తులతో మార్కెట్‌లో డిమాండ్ తగ్గి పరిశ్రమ సంక్షోభంలోకి వెళ్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఉత్పత్తిలో వైవిధ్యాన్ని చూపాలి. జిల్లా పరిశ్రమలో తొలుత బతుకమ్మ చీరలకు జరీ అంచులు, డిజైన్లు వచ్చినపుడు ఆసాములు, కార్మికులు ఉత్పత్తిలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇది పూర్తిగా కాటన్, సిల్కు నూలు కాబట్టి కార్మికుడు రెండు మగ్గాలపై మించి పని చేసే పరిస్థితి ఉండదు.

కార్మికుడు ఒక షిఫ్టులో మూడు చీరలు ఉత్పత్తి చేయగలడు. ఒక చీరకు రూ.250 చెల్లించేలా ధర నిర్ణయించారు. ఇలా రెండు మగ్గాలపై ఆరు చీరలు నేయగలడు. అంటే రోజుకు సుమారు రూ.1,500 వరకు కార్మికుడు కూలీ పొందవచ్చు. బతుకమ్మ చీరలకు గరిష్ఠంగా ఆరు మగ్గాలపై పని చేయాలి. దీనికి రూ.800 వరకు గిట్టుబాటు అవుతుండేది.సొంత ఉత్పత్తులతో మార్కెట్‌ను ఆకర్షించే ప్రయత్నాలు చేస్తున్నారు.జిల్లాలోని 30 వేల మరమగ్గాల్లో 14 వేల మగ్గాలకు డాబీ, జకార్డు పరికరాలు ఉన్నాయి. వీటికి కొద్దిపాటి మార్పులు చేసుకుంటే చాలు. పాలిస్టర్ నుంచి పట్టువస్త్రాల వరకు చాలా రకాలు ఉత్పత్తి చేయొచ్చు. సిరిసిల్లలో అలాంటి నైపుణ్యాలున్న నేతన్నలకు కొదువలేదు. ఏడాది క్రితం పాలిస్టర్ నూలుతో బతుకమ్మ చీరలు నేసిన మరమగ్గాలపై ప్రస్తుతం కాటన్ చీరలు నేస్తున్నారు. మార్కెట్‌లో వీటికి మంచి డిమాండ్ ఉంది. అందులోనూ వందశాతం కాటన్, సిల్కు నూలు, జరీ అంచులో డిజైన్లు ఉన్నవి మగువలను ఇట్టే ఆకర్షిస్తుంటాయి. గద్వాల, పోచంపల్లి, ధర్మవరం వంటి ప్రాంతాలు కాటన్ చీరల ఉత్పత్తులకు ప్రసిద్ధి. సిరిసిల్ల, తంగళ్లపల్లిలోని నేతన్నలు హైదరాబాద్, కర్ణాటక, చెన్నై, చీరాల, పరిస్థితుల్లో ఉత్పత్తిలో వైవిధ్యాన్ని చూపాలి. జిల్లా పరిశ్రమలో తొలుత బతుకమ్మ చీరలకు జరీ అంచులు, డిజైన్లు వచ్చినపుడు ఆసాములు, కార్మికులు ఉత్పత్తిలో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇది పూర్తిగా కాటన్, సిల్కు నూలు కాబట్టి కార్మికుడు రెండు మగ్గాలపై మించి పని చేసే పరిస్థితి ఉండదు.

కార్మికుడు ఒక షిఫ్టులో మూడు చీరలు ఉత్పత్తి చేయగలడు.

కేస్‌మెంట్, పాలిస్టర్ వస్త్రోత్పత్తులకు రోజుకు సగటున రూ.300 నుంచి రూ.400 కూలీ లభించడం గగనమవుతుంది.బతుకమ్మ చీరలు నేసిన మగ్గాలకే కొద్దిపాటి మార్పులు చేసుకుంటే చాలు మంచి డిజైన్లతో చీరలు నేయవచ్చు. వీటికి అవసరమైన ముడి సరకు స్థానికంగా లభ్యమవుతుంది. ఇక మార్కెట్ కోసం ఇతర ప్రాంతాలకు వెళ్తుంటే డిమాండ్ ఉన్న వస్త్రాలు తెలుస్తాయి. నైపుణ్యం, నాణ్యతను బట్టి ఆర్డర్లు పెరుగుతాయి. దీంతో ఉపాధి అవకాశాలు వెతుకుంటూ సిరిసిల్లకు వస్తాయి.

# చెత్త సేకరణలో ఆదాయ మార్గాలు

కరీంనగర్ :నివాసిత ఇళ్ల నుంచి గత కొన్నేళ్లుగా చెత్త సేకరణకు నెలవారీ రుసుము వసూలు చేస్తుండగా.. అదే తరహాలో వాణిజ్య సంస్థలు, దుకాణాల నుంచి చెత్త సేకరణను పూర్తిగా ప్రైవేటుకు అప్పగించాలని నిర్ణయించారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ మాదిరిగా ప్రధాన, అంతర్గత రహదారులలో ఉన్న దుకాణాల నుంచి చెత్త తీసుకెళ్లడానికి ప్రైవేటు ఏజెన్సీకి టెండర్ ద్వారా అప్పగించేందుకు కసరత్తు చేస్తున్నారు. నగర పాలికకు ఆదాయం పెరగడంతోపాటు బల్దియాపై భారం తప్పనుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. త్వరలోనే టెండర్ నిర్వహించి ఆదాయం పెంచుకుంటామని నగర మేయర్ వై.సునీల్‌రావు తెలిపారు. నగరంలోని దుకాణాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, మెస్‌లు, కిరాణ దుకాణాలు, గెస్ట్ హౌస్ తదితర వాణిజ్య సంస్థల ద్వారా వచ్చే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు టెండర్ నిర్వహించనున్నారు. వీటి కోసం ప్రస్తుతం నాలుగు ట్రాక్టర్లు, 16 మంది కార్మికులు పని చేస్తుండగా ఏడాదికి రూ.30 లక్షలు ఖర్చు అవుతుంది. ఆ మొత్తాన్ని యూజర్ ఛార్జీల చొప్పున వసూలు చేస్తున్నారు. పైగా ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇళ్ల తరహాలోనే వీటికి ప్రైవేటుగా అప్పగించేలా వివరాలు సేకరించారు. రూ.40 లక్షలకు తగ్గకుండా ఆదాయం వచ్చేలా కార్యాచరణ తీసుకుంటున్నారు. నగరపాలికకు సైతం కార్మికులు,




నాలుగు ట్రాక్టర్లు ఇతర డివిజన్ అవసరాలకు వినియోగించుకోవడానికి వెసులుబాటు కలుగుతుంది. ప్రతి దుకాణం నుంచి, సంస్థ నుంచి ప్రైవేటుగా చెత్త సేకరించనున్నారు. ప్రస్తుతం రాత్రి, ఉదయం చెత్తంతా రోడ్ల మీద పడేస్తున్నారు. పారిశుద్ధ్య పనులకు విఘాతం కలుగుతుంది. ప్రైవేటు ఏజెన్సీల ద్వారా చెత్తను సేకరించి యూజర్ ఛార్జీలు వసూలు చేయనున్నారు. చెత్త వేసినా, వేయకపోయినా ప్రతి దుకాణం నుంచి నిర్ణీత మొత్తాన్ని వసూలు చేస్తారు. రోడ్డుపై చెత్త వేయడం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. స్వచ్ఛ ఆటోలు కేవలం నివాసిత ఇళ్ల నుంచే చెత్తను క్రమం తప్పకుండా తీసుకెళ్లే అవకాశాలుంటాయి. ప్రస్తుతం కొన్ని డివిజన్లలో వాణిజ్య సంస్థలకే ప్రాధాన్యం ఇస్తూ ఇళ్ల నుంచి చెత్తను తీసుకేళ్లేందుకు మొండికేస్తున్నారు.

# కబ్జాదారుల ఆగడాలకు ముకుతాడు

పెద్దపల్లి కలెక్టరేట్: ప్రభుత్వ స్థలాలు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయి. రూ.కోట్ల విలువైన భూములు హారతికర్పూరంలా కరిగిపోతున్నాయి. చెరువు శిఖం భూములు కనుమరుగవుతున్నాయి. ఆయా అంశాలపై కలెక్టర్ కోయ శ్రీహర్ష దృష్టి సారించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు ప్రారంభించారు. ఇందులో రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, గనుల శాఖలను భాగస్వామ్యం చేశారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించారు. ఎక్కడ అడుగు స్థలం కబ్జాకు గురయినా అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోనున్నారు. జిల్లాలో ఇప్పటి వరకు భూముల కబ్జాపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారు. ఇక నుంచి ఎక్కడ చిన్న కబ్జా జరిగినా అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సత్వరం విచారణ చేపడతారు. శిథిలమైన ప్రభుత్వ భవనాలు, భూసేకరణ చేసిన భూములు, ప్రభుత్వ స్థలాల్లో అంగుళం కబ్జాకాకుండా నిరంతరం



పర్యవేక్షించనున్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో హద్దులు నిర్ణయిస్తారు. గత కొన్నాళ్లుగా చెరువులు, కుంటల శిఖం భూములు రీసర్వేకు నోచుకోవడంలేదు. ఆయకట్టు రైతులు మొరపెట్టుకున్నా. .అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి.

# అక్కరకు రాని అభివృద్ధి పనులు



గోదావరిఖని: అధికారులు, పాలకుల అనాలోచిత అభివృద్ధి పనులతో రామగుండం ప్రజలకు పాట్లు తప్పడం లేదు. అవసరమైన చోట పనులు చేపట్టకుండా.. అవసరం లేనిచోట చేపట్టడంతో ప్రజాధనం వృథా అవుతుంది. రామగుండం నగరపాలికలో గత రెండు దశాబ్దాల్లో ఇలా రూ.కోట్ల పనులు జరిగాయి. ఈ ప్రాంతాభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తే వాటిని సక్రమంగా వినియోగించి ప్రజలకు సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు స్థానిక అవసరాలను గుర్తించకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పూర్తి చేసిన నిర్మాణాలను వినియోగంలోకి తేవడంలో వారు నిర్లక్ష్యం చూపుతున్నారు. పలు నగరపాలిక భవనాలు వినియోగానికి నోచుకోకుండానే శిథిలమౌతున్నాయి. సుమారు ఏడేళ్ల క్రితం నగరపాలక కూరగాయల మార్కెట్పైన రాష్ట్ర ప్రభుత్వ నిధులు రూ.1.1 కోట్లతో రేకుల షెడ్లు నిర్మించారు. కూరగాయల వ్యాపారులు అభ్యంతరం వ్యక్తం చేసినా పట్టించుకోలేదు. శిథిల కూరగాయల మార్కెట్ భవనానికి అవసరమైన మరమ్మతులు చేసి వ్యాపారాలకు అనుగుణంగా తీర్చిదిద్దాలనే వినతులను ఏమాత్రం పట్టించుకోని పాలకవర్గం పై అంతస్తులో నిర్మాణాలు చేపట్టింది. ఇదేమంటే నగరంలో రోడ్లపైన అమ్మకాలు చేపట్టే చిరు వ్యాపారులను మార్కెట్ పైఅంతస్తులోకి తరలిస్తామని చెప్పిన ప్రజాప్రతినిధులు ఆ దిశగా ప్రయత్నాలు చేయలేదు. కింది అంతస్తులోనే వ్యాపారాలు లేక ఇబ్బంది పడుతుండగా పై అంతస్తులోకి వెళ్లి కొనుగోలు చేసే పరిస్థితుల్లేవు. నగరపాలిక ప్రాంతంలోనే అతి పెద్ద వారాంతపు సంత గోదావరిఖనిలో ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక నిధులు రూ.4 కోట్లతో నగరంలోని వారాంతపు సంతల్లో షెడ్లు నిర్మించారు. ఇందులో నగరంలోని వారాంతపు సంతల్లో దాదాపుగా సరిపోయే రీతిలో షెడ్లు నిర్మాణం చేపట్టగా గోదావరిఖనిలో మాత్రం అయిదో వంతు గద్దెలపైన మాత్రమే షెడ్లు వేశారు.

మిగతా గద్దెలపై వ్యాపారాలు చేసుకునే వారు ఎండ, వానలకు గొడుగులను రక్షణగా పెట్టుకుంటున్నారు. గోదావరిఖనిలోని కూరగాయల మార్కెట్ భవనంపై అంతస్తులో నిర్మించిన షెడ్లను వారాంతపు సంతలో నిర్మించి ఉంటే వ్యాపారులు,ప్రజల ఇక్కట్లు తప్పడంతో పాటు నిధులు సద్వినియోగమైన ట్లుగా ఉండేది. ఇప్పుడేమో మార్కెట్ పై అంతస్తులో నిర్మాణాలు నిరుపయోగమై నిధులు వృథా కాగా వారాంతపు సంతలో పాట్లు తప్పడం లేదు. నిరుపయోగ నిర్మాణాలను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తాం. నిధుల లభ్యత ప్రకారంగా అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జిల్లా మంత్రి, ఎమ్మెల్యే చొరవతో రామగుండం అభివృద్ధికి ప్రత్యేక నిధులు విడుదల చేస్తున్నారు. త్వరలోనే అభివృద్ధిలో రామగుండం ఆదర్శంగా నిలవనుంది.

# కాలుష్యం చెర.. వీడేదెన్నడు?

జగిత్యాల:నీటి వనరులు, భూగర్భ జలాలను మురుగు నీరు కలుషితం చేస్తోంది. మురుగునీటిని శుద్ధి చేయడం, రీసైకిల్ చేసిన జలాన్ని సమీపంలోని నీటి వనరుల్లోకి వదిలే దిశగా స్వచ్ఛ భారత్ మిషన్ 2.0 పథకం కింద రాష్ట్రంలోని అన్ని పురపాలికల పరిధిలో సీవరేజ్ ట్రీట్మెంటు ప్లాంటు(ఎస్‌టీపీ)లు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సంకల్పించింది. ఎస్‌టీపీల నిర్మాణం కోసం తమవంతు వాటాగా 50 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం కింద నిధులు కేటాయించేలా పథకానికి రూపకల్పన చేసింది. ఉమ్మడి జిల్లాలో సిరిసిల్లలో అప్పటికే పనులు ప్రారంభం కాగా మిగతా 13 మున్సిపాలిటీల పరిధిలో ఎస్‌టీపీలు ఏర్పాటు చేసేందుకు గత ప్రభుత్వ హయాంలో అంచనాలు రూపొందించారు. ప్రతిపాదనలు సిద్ధం చేసి రెండేళ్లు దాటుతున్నా కార్యరూపం దాల్చడం లేదు. పరిపాలన అనుమతులు, రాష్ట్ర వాటా కింద నిధులు కేటాయింపులో జాప్యం ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఎస్‌టీపీల ఏర్పాటు కోసం పట్టణ జనాభా ఆధారంగా రోజుకు సగటున వినియోగించిన నీటిని లెక్కిస్తారు. ఒక వ్యక్తి రోజుకు సగటున 135 లీటర్ల నీరు వినియోగిస్తారని అంచనా. వినియోగించిన నీరు కాలువల్లో ప్రవహిస్తూ శివారు ప్రాంతాలకు చేరేలోపు ఇంకిపోవడం, ఆవిరి అవుతుంటుంది. ఇదంతా 30 శాతం వరకు ఉంటుండగా, తక్కిన మురుగునీటి అంచనాకు అనుగుణంగా ఎంత సామర్థ్యంతో ఎస్‌టీపీ నిర్మించాలనేది ఖరారు చేస్తారు. ఇందుకోసం పట్టణంలో కాలువల ద్వారా మురుగునీరు ప్రవహిస్తున్న ప్రాంతాలను గుర్తిస్తారు. ఎస్‌టీపీ నిర్మించేందుకు, సామర్థ్యానికి అనుగుణంగా 2 నుంచి 3 ఎకరాల ప్రభుత్వ భూమిని సేకరిస్తారు. కాలువల ద్వారా వచ్చిన మురుగునీటిని ఎస్‌టీసీలోకి తరలించేందుకు వీలుగా అనుసంధాన( ఇంటర్‌సెప్షన్) పైపులైన్ నిర్మిస్తారు. పైపులైన్ ద్వారా తరలించిన మురుగునీటిని ఎస్‌టీపీలో శుద్ధి చేస్తారు. అనంతరం శుద్ధ జలాన్ని సమీపంలోని నీటి వనరుల్లోకి వదులుతారు. మురుగునీరు కారణంగా కాలుష్యమవుతన్న నదులపై జాతీయ స్థాయిలో చర్యలకు ఉపక్రమించిన జాతీయ హరిత ప్రత్యేక న్యాయస్థానం(నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్), రెండో ప్రాథమ్యంగా రాష్ట్రాల్లోని మున్సిపాలిటీలపై దృష్టిసారించింది. ఈ క్రమంలో సత్వరం సక్రమమైన చర్యలు తీసుకోకుంటే భారీ జరిమానా విధిస్తామని



కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించింది. దీంతో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఎస్‌బీఆర్( సీక్వెన్సింగ్ బ్యాచ్ రియాక్టర్) సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్‌టీపీలు నిర్మించేందుకు సన్నాహాలు చేసింది. ఈ మేరకు ఇంజినీరింగ్ అధికారులు సమగ్ర ప్రాజెక్టు రిపోర్టులు సైతం సిద్ధం చేశారు. ప్రజారోగ్యశాఖ పర్యవేక్షణలో చేపట్టే ఎస్‌టీపీల నిర్మాణాలు రెండేళ్లలో పూర్తి చేయాల్సి ఉంటుంది. కేంద్ర ప్రభుత్వం గతేడాదే ఆమోదం తెలిపినప్పటికీ పరిపాలన అనుమతులు, నిధుల కేటాయింపులో జాప్యం కారణంగా నిర్మాణానికి నోచుకోవడం లేదు. ఉమ్మడి జిల్లాలోని మున్సిపాలిటీల్లో ఎస్‌టీపీలు ఏర్పాటు చేసేందుకు రూ.145 కోట్లు అవసర మని అంచనాలు రూపొందించగా, ఇందులో కేంద్ర ప్రభుత్వం రూ.69 కోట్లు, రూ.77 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఇవి కాకుండా బల్దియాల పరిధిలో కాలువలు సక్రమంగా లేకపోవడం, రహదారులు వెడల్పుగా లేని ప్రాంతాల్లో భూగర్భ కాలువలు నిర్మించి ఎస్‌టీపీలకు అనుసంధానించాలని ప్రజాప్రతినిధుల నుంచి వినతులు వచ్చాయి. ఉమ్మడి జిల్లాలో 201 కి.మీ మేర భూగర్భ కాలువలు నిర్మిం చాల్సి ఉంటుందని నిర్ధారించారు. వీటికి ఒక్కో కి.మీ కనీసం రూ.70 లక్షల చొప్పున రూ.141 కోట్లు అవసరమని ఇంజినీరింగ్ అధికారులు అంచనాకు వచ్చారు. వీటికి కేంద్ర ప్రభుత్వం వాటా విషయంలో స్పష్టత లేదు.

# నిజామాబాద్ మార్కెట్ యార్డ్‌కు వరుస సెలవులు

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26ఆర్థిక సంవత్సరం(2024 - 25) ముగింపు నేపథ్యంలో నిజామాబాద్ మార్కెట్ యార్డుకు వరుసు సెలవులు ప్రకటించినట్లు ఏఎంసీ కార్యదర్శి తెలిపారు. ఆర్థిక సంవత్సరం వ్యాపార ముగింపు లెక్కల సందర్భంగా ఈనెల 28వ తేదీన ఎటువంటి వ్యాపార లావాదేవీలు జరగడవని,అలాగే 29న అమావాస్య,30న ఆదివారం, 31, ఏప్రిల్ 1న రంజాన్ సందర్భంగా మార్కెట్ యార్డుకు సెలవులు ఉంటాయని వివరించారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి మార్కెట్ యార్డులో క్రయవిక్రయాలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపారు.




# త్రిదండి దేవానాథ జీయరు స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ముగిసిన ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలు...

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26:మూల విరాట్టుకు ఉత్సవానంతర స్నపన సేవతో వేద పండితులు బుధవారం ఇందూరు తిరుమల బ్రహ్మోత్సవాలను ముగించారు.యజ్ఞాచార్యులు అర్చక స్వాములు వేద పండితులు 108 కళశాల్లో అభిషేక గంగను తీసుకొచ్చి స్వామి వారికి ఉత్సవానంతర అభిషేకం చేశారు.త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో త్రిదండి దేవానాథ జీయరు స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆచార్య గంగోత్రి రామానుజ దాస్ స్వామి ఆశీస్సులతో బ్రహ్మోత్సవాలు అద్భుతంగా పరిపూర్ణమయ్యాయని ఆలయ ధర్మకర్త నరసింహ రెడ్డి అన్నారు.గ్రామ ప్రజల సహకారం మరువలేనిదన్నారు. బ్రహ్మోత్సవాలకు జిల్లాలోని ప్రజలు భారీగా తరలివచ్చారన్నారు. వచ్చే సంవత్సరం (2026) లో 12వ బ్రహ్మోత్సవాలను పెద్ద వేడుకగా నిర్వహిస్తామని నరసింహ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమాల్లో గంగోత్రి రామానుజదాసు స్వామి, ఆలయ ధర్మకర్తలు దిల్ రాజు దంపతులు,నర్సింహారెడ్డి దంపతులు,విజయసింహ రెడ్డి



దంపతులు,నర్సారెడ్డి,నరాల సుధాకర్,పృథ్వీ,రమేష్, భాస్కర్,నరేందర్,మురళి, సురేశ్,రవి,చిన్నయ్య, సాయిలు, యాజ్ఞాచార్యులు శిఖామణి ఆచార్యులు, సత్యనారాయణాచార్యులు,రోహిత్ కుమారాచార్యులు,శ్రీకర్ కుమారాచార్యులు,విజయ్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# డ్రంకన్ డ్రైవ్ లో ఏడుగురు వ్యక్తులకు జైలు శిక్షా,10 మందికి జరిమానా

**- పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య వెల్లడి...**

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26: నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి లో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 17 మందికి ట్రాఫిక్ ఏ.సి.పి టి.నారాయణ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ 26 మార్చి 2025 , బుధవారం కౌన్సిలింగ్ నిర్వహించారు అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ ఎదుట హాజరుపరచగా 10 మందికి 14,000 /- రూపాయలు జరిమానా విధించి మరో ఏడుగురు వ్యక్తులు కాశ పోగు దాస్,ఓరుగంటి రాకేష్ ,సతీష్ గౌడ్, పల్లె



సత్తయ్య ,లింగయ్య లకు రెండు రోజుల జైలు శిక్ష మరియు గాదారి నవీన్,ఎండి జావిద్ లకు మూడు రోజుల జైలు శిక్ష విధించారు

# డిల్లి లో జరిగే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల సమావేశానికి వెళ్లిన మానాల మోహన్ రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26:ఢిల్లీలో గురువారం జరిగే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమావేశానికి పాల్గొనడానికి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూడా చైర్మన్ కేశ వేణు ఢిల్లీ కి బుధవారం వెళ్ళారు.తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తో కలిసిన మానాల మోహన్ రెడ్డి,కేశ వేణు.వీరితోపాటు కరీంనగర్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ఇన్చార్జి ని కలిశారు.



# కోటగిరి మాల సంఘం అధ్యక్షునిగా దండు భూమయ్య ఎన్నిక

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 26. మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ ఆదేశాల మేరకు బాన్స్ వాడ డివిజన్ మాల సంఘం అధ్యక్షులు మిర్జాపురం సాయన్న ఆధ్వర్యంలో కోటగిరి మండల కేంద్రంలో నూతనంగా కోటగిరి మండల మాల సంఘం కమిటీను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల మాల సంఘం అధ్యక్షులు దండు భూమయ్య, ఉపాధ్యక్షులు గైని శంకర్, దండు లాలు,ప్రధాన కార్యదర్శి పాల గంగారాం, సహాయ కార్యదర్శి గైని మారుతీ, శివ శంకర్, యువజన విభాగం అధ్యక్షులు బేగరి గంగాధర్, సోషల్ మీడియా అధ్యక్షులు సిద్దిని గారి సంజీవ్, కోశాధికారి మోరే జీవన్,సలహాదారులు గోపాల కృష్ణ, నీరడి సంతోష్, పులి లక్ష్మణ్,ఆవుల గంగారాం,సభ్యులు నీరడి శ్యామ్ రావ్, నీరడి సందీప్, గైని చిన్న సాయిలు, బేగరి బాలరాజ్, గైని గంగారాం



ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని డివిజన్ అధ్యక్షుడు మీర్జాపూర్ సాయన్న బ్యాగరి రాములు పాత్రికేయులతో తెలిపారు.

# 12వ సర్వసభ్య సమావేశములో నిజామబాద్ జిల్లా డిఆర్డిఓ డిఆర్డిఏ అధికారి శ్రీ సాయ గౌడ్ కు అవార్డు

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26:ఈ రోజున స్త్రీ నిధి యొక్క 12వ సర్వసభ్య సమావేశము హైదరాబాదులో నిర్వహించడం జరిగింది. అందులో నిజామబాద్ జిల్లా 2023 -24 సంవత్సరానికి సంబంధించి బెస్ట్ ఫర్ఫార్మెన్స్ గా అవార్డు గౌరవ పంచాయతీ రాజ్ శాఖ మినిస్టర్ శ్రీమతి ధనసరి అనసూయ సీతక్క మరియు శ్రీమతి దివ్య దేవరాజన్ - సేర్ప్ సీఈఓ




మరియు స్త్రీ నిధి ఎండి శ్రీ విద్యాసాగర్ చేతుల మీదుగా నిజామబాద్ జిల్లా డిఆర్డిఓ డిఆర్డిఏ అధికారి శ్రీ సాయ గౌడ్ అవార్డును అందుకోవడం జరిగింది. ఇందుకుగాను సమస్త జిల్లా సిబ్బంది అందరి కృషి వల్ల వరుసగా ప్రతి సంవత్సరము మంచి పెర్ఫార్మన్స్ కనబరుస్తూ అన్ని జిల్లాల కంటే ముందు వరుసలో ఉంటూ ప్రతి సంవత్సరం బెస్ట్ అవార్డు దక్కించుకోవడం జరుగుతుంది.

# ప్రాణం ఖరీదు రూ: 8 లక్షలు..

**- ఆర్మూర్ ప్రైవేట్ ఆసుపత్రిలో మహిళ మృతి**
**- ప్రాణానికి వెల కట్టిన వైనం**
**- ఆర్మూర్ లో ప్రైవేట్ ఆసుపత్రి నిర్వాకం..**

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26:నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ లో ప్రైవేట్ ఆసుపత్రి వైద్యం ఓ వివాహిత ప్రాణాలను బలిగోరింది. పిల్లలు పుట్టడం లేదని మహిళ వైద్య నిపుణుల వద్ద వైద్యం చేసుకుంటే పిల్లలు కలుగుతారని సర్జరీ చేయించుకున్న మహిళ ఆసుపత్రిలోనే కన్నుమూసింది. మహిళ మృతి చెందగా వైద్యులు ఆ నేపాన్ని తమపై రాకుండా కాసులకు వెల కట్టారు. చనిపోయిన మహిళ కుటుంబానికి రూ.8 లక్షల పరిహారం ఇస్తామని ఒప్పందం చేసుకోవడంతో వివాదాన్ని కప్పిపుచ్చారు. వివరాలు ఇలా ఉన్నాయి. పూర్వపు మోర్తాడ్ మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళను జగిత్యాల్ జిల్లా మెట్ పల్లి మండలానికి చెందిన వ్యక్తి వివాహం జరిగింది. వారికి పిల్లలు కలుగకపోతే ఆర్మూర్ లో భార్యభర్తలు ఆసుపత్రి నిర్వహిస్తున్న ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నారు. భార్య స్త్రీ వైద్య నిపుణురాలిగా, భర్త ల్యాప్రోస్కోపి సర్జన్ గా ఉండడంతో అక్కడ ఈ నెల 24న వైద్యం చేయించుకుంది. కానీ సదరు వివాహిత ఆపరేషన్



థియేటర్ లోనే (ఆన్ బెడ్) పై కన్నుమూసింది. ఎక్కడ తమ ఆసుపత్రి పేరు దెబ్బతింటుందోనని వైద్యులు కాళ్ళబేరానికి వచ్చారు. ఇటీవలనే ఆసుపత్రి వార్షికోత్సవం పేరిట కుటుంబ నియంత్రణ ఆపరేషన్ ల ప్యాకేజిని ప్రకటించగా వివాహిత మరణించడం చర్చనీయాంశంగా మారింది. మహిళ చనిపోగా ఆమె కుటుంబ సభ్యులతో రూ.8 లక్షలకు బేరం కుదుర్చుకుని సెటిల్ చేయడం విశేషం. చివరకు పోస్టుమార్టంను కార్డియాక్ అరెస్టుగా చెబుతున్నట్లు తెలిసింది. పేరుకు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని అన్ని హంగులతో పెట్టినప్పటికీ అనుభవ రాహిత్యమే మహిళ మృతికి కారణమనే తెలిసింది.

# ఎస్ఐ వేధింపులు తట్టుకోలేకపోతున్న ఎన్ కౌంటర్ చేయండి...

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26:ఎస్ఐ వేధింపులు తట్టుకోలేకపోతున్న నన్ను ఎన్ కౌంటర్ చేయండి అంటూ ఓ వ్యక్తి తన సెల్ఫీ వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం కలకలం రేపుతోంది.నాలుగు నెలల క్రితం నాగారంకు చెందిన షేక్ రసూల్ భూమిని కబ్జా చేశాడంటూ మాజీ మేయర్ నీతూ కిరణ్ భర్త శేఖర్ పై దాడికి పాల్పడ్డాడు. ఈ విషయంలో పోలీసులు రసూల్ పై కేసు నమోదుచేసి రిమాండ్ కు తరలించారుఅయితే నెల రోజుల క్రితం రసూల్ కండీషన్ బెయిల్ పై బయటకు వచ్చారు. బయటకు



వచ్చిన నాటి నుంచి నగరంలోని 5వ టౌన్ ఎస్ఐ బెదిరింపులకు గురి చేస్తున్నాడని సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో వైరల్ చేశాడు.తనని కస్టడీలో ఉన్నపుడు పోలీసులు కొట్టలేదని,ఇప్పుడు ఎస్ఐ అదే మనసులో పెట్టుకొని కొట్టాలని చూస్తున్నాడంటూ,ఎస్ఐ టిఆర్ఎస్ కార్యకర్తలా వ్యవహరిస్తున్నారని వీడియో లో తెలిపాడు.ఇలా బెదిరింపులు కాకుండా ఒక్కసారే ఎన్ కౌంటర్ చేయాలని,అందుకు రేపు 12 గంటల సమయంలో నిజామాబాద్ నగరంలోని నెహ్రూ పార్క్ చౌరస్తాకు వస్తానని అక్కడే ఎన్ కౌంటర్ చేయాలంటూ రసూల్ వీడియోలో తెలిపారు.

# గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ మరియు బ్యాక్ లాగ్ పరీక్షల ఫీజులను తగ్గించాలి: పి.డి.ఎస్.యూ...

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26:నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో రెగ్యులర్ మరియు బ్యాక్ లాగ్ పరీక్షల ఫీజులను తగ్గించాలని పి డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నిజామాబాద్ నగరంలో ప్రభుత్వ గిరిరాజ్ డిగ్రీ కళాశాలలో పరీక్షల విభాగం అధిపతి డా.భారత్ రాజ్,వైస్ ప్రిన్సిపాల్ డా.రంగారత్నం,అకాడమిక్ కోఆర్డినేటర్ డా.పురుషోత్తం లకు పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్) లో దాదాపు 90 శాతం మంది పేద మధ్య తరగతి విద్యార్థులు చదువుకుంటున్నారనిగతంలో కంటే రెండింతలు ఎక్కువగా ఫీజులు నిర్ణయించడం వలన విద్యార్థులు కొందరు అప్పులు చేసి కడుతున్నారని మరికొందరు కట్టలేని పరిస్థితిలో ఉన్నారనిఒక్కొక్క బ్యాక్ లాగ్ సబ్జెక్టుకు 700 రూపాయలు తీసుకుంటున్నారని,రెగ్యులర్ పరీక్షల సెమిస్టర్ ఫీజులు 1400 నుంచి 1600 వరకు వసూలు చేస్తున్నారని,ప్రైవేటు కళాశాలల మాదిరిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో తీసుకోవడం సరైంది కాదని,ఫీజుల నిర్ణయించే అధికారం గిరిరాజ్ కళాశాలకు ఉ



ందని,ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధిక మొత్తంలో ఫీజుల వసూలు చేయడం సరైనది కాదని,బ్యాక్ లాగ్ మరియు రెగ్యులర్ ఫీజులను వెంటనే తగ్గించాలని,పేద విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని ఫీజుల విషయంలో తగిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు. అదేవిధంగా ఎగ్జామ్ ఫీజు కట్టడానికి ఆరు రోజులు మాత్రమే అవకాశం ఇచ్చారని, ఇందులో రెండు రోజులు సెలవులే వస్తున్నాయని, కావున ఎగ్జామ్ ఫీజు డేట్ పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో దేవిక,సాయి కిరణ్,విజయ్,అరవింద్, ప్రవీణ్,జై,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు.. జై భీం.. జై సంవిధాన్ కార్యక్రమంతో ప్రజల్లోకి..

**-నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేశవేణు ఆదేశాలతో..**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-26 మాజీ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మరియు డివిజన్ 7,8,26,50 లలో కోఆర్డినేటర్ రామ్మూర్తి గోపి అధ్యక్షతన స్థానిక నాయకులు, ఇందిరమ్మ కమిటి సభ్యులతో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏప్రిల్ 02 తేది నుండి నిర్వహించే జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్.. యాత్ర రూట్ మ్యాప్ మరియు ఇతర విషయాల గురించి చర్చించడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు ఆర్మూర్ సునంద , గొండల నరేందర్ , నరేందర్ గౌడ్ , కాంటెస్టెడ్ కార్పొరేటర్లు తంబాకు చంద్రకళ , అవీన్ , జిల్లెల రమేష్ సీనియర్ నాయకులు రమేష్ , నర్సింగ్ రావు (పోటాష్) , ఇందిరమ్మ కమిట సభ్యులు స్వప్న ,



రమేష్ , గాజుల కిషోర్ , కిరణ్ , కొండల్ రెడ్డి , గోవర్ధన్ చారీ , యువజన కాంగ్రెస్ నగర ప్రధాన కార్యదర్శి ఆర్మూర్ సృజన్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అమరజీవి ధర్మ బిక్షం ఆశయ సాధనకై కృషి చేయాలి

**- తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం...**

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26:నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మాధవ్ నగర్ బి ఎల్ ఎన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర గీతా పనివారుల సంఘం వ్యవస్థాపకులు అమర జీవి ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.కల్లుగీత కార్మికుల ఆశాజ్యోతి కామ్రేడ్ ధర్మ బిక్షం 14వ వర్ధంతి సభ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతా పనివారల సంఘం రాష్ట్రకార్యదర్శి ఏ.విట్టల్ గౌడ్, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.సుధాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధులు కల్లు గీత కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసినమహనీయుడు కామ్రేడ్ ధర్మ బిక్షం అని,వారి చివరి ఊపిరిఉన్నంతవరకు ప్రజల కోసం గీత కార్మికుల కోసం పోరాడిన మహనీయుడు వారి పోరాట ఫలితంగానే కల్లు సొసైటీలుటిఎఫ్టీ కార్మికులు లైసెన్సులు ఏర్పడడం జరిగిందన్నారు.గీహేరికి చెట్టు దున్నేవారికి భూమి అనే నినాదంతో సంఘాన్ని ఏర్పాటు చేసి పోరాడిన మహనీయుడు కామ్రేడ్ ధర్మ బిక్షం ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం సూర్యపేట జిల్లాను ధర్మ



బిక్షం జిల్లాగా మార్చాలని,ధర్మ బిక్షం విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై నెలకొల్పాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలోఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓమయ్య,మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు రామమూర్తి, సంతోష్ గౌడ్,నవీన్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# తైబజార్ వేలంపాట వాయిదా..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-26 ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో వారాంతపు సంత తో పాటు ప్రతినిత్యం వసూలు చేసే తై బజార్ వేలంపాట మళ్లీ వాయిదా పడింది. బుధవారం ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు అధ్యక్షతన నిర్వహించిన తైబజార్ వేలంపాట రెండవసారి కూడా వాయిదా పడింది. మున్సిపల్ తై బజార్ వేలంపాటలో ప్రభుత్వం 29 లక్షల పైచిలుకు ధరలు నిర్ణయించింది. అని వేలంపాటలో పాల్గొన్న వారు ప్రభుత్వం నిర్ణయించిన బిట్ అమౌంట్ పై వేలంపాట లో పాల్గొనడానికి ఆసక్తి చూపలేదు.కమిషనర్ రెండవసారి నిర్వహించిన తైబజార్ వేలంపాటను వాయిదా వేస్తూ ఈనెల 28న తిరిగి వేలంపాటలు నిర్వహిస్తామని తెలిపారు. ఇంకో రెండు రోజులు గడువు ఉండడంతో ఆసక్తి ఉన్నవారు తై బజార్ వేలంపాటలో పాల్గొనడానికి దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ కోరారు. అని



ప్రభుత్వం నిర్ణయించిన బిట్ అమౌంట్ అధికంగా ఉండడంతో వేలంపాటలో పాల్గొనడానికి ఎవరు ఆసక్తి చూపడం లేదని తెలుస్తోంది

# అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు పోలీస్ కమిషనర్‌కు వినతి...

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26:నిజామాబాదు జిల్లా పోలీస్ కమీషనర్ పి.సాయి చైతన్య ను కలిసి బోధన్ మండలం భవాని పేట్ గ్రామం లో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కు సహకరించాలని వినతిపత్రం సమర్పించిన సోషల్ వర్కర్ సీనియర్ దళిత నాయకులు బంగారు సాయిలు,జామతే ఇస్లామి హింద్ నాయకులు షేక్ హుస్సేన్,జుబేర్ భాయ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సక్కి విజయ్ కుమార్,ప్రధాన కార్యదర్శి సక్కి ప్రభంజన్, రూపేష్ రెడ్డి,కోనేరు సాయి కుమార్,కేశ్ పల్లి రవి,భవాని పేట్ గ్రామ దళిత నాయకులు పాల్గొన్నారు...



# రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ సమానమే బంగారు సాయిలు సోషల్ వర్కర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-26 భారత రాజ్యాంగ నిర్మాత ఏదో ఒక కులానికో మతానికో కాదని అందరికీ సమానమని అభ్యుదయ సోషల్ వర్కర్ దళిత నాయకుడు బంగారు సాయిలు తెలిపారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. కొన్ని గ్రామాలలో ఇప్పటికీ అంబేద్కర్ విగ్రహ నిర్మాణాన్ని అడ్డుకోవడం ను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. బోధన్ మండలంలోని భవానిపేట గ్రామంలో కొందరు కులస్తులు విగ్రహాన్ని అడ్డుకోవడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. భవానిపేట గ్రామంలో 2015 సంవత్సరంలోనే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేశామని దీనికి అప్పటి సర్పంచ్ కమ్మ వ్యక్తి, వీడీసీ సభ్యుల ఆధ్వర్యంలో తీర్మానం కూడా చేయడం జరిగిందన్నారు. అయితే ప్రస్తుతం దీనిని అగ్రవర్ణాలకు చెందిన కమ్మ కులస్తులు కొందరు హైకోర్టు ను ఆశ్రయించి స్టే తీసుకువచ్చి అడ్డుపడడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. 2015లో అప్పటి గ్రామ సర్పంచ్ కమ్మ కులస్తుడు అని తెలిపారు. అంబేద్కర్ అందరివాడు దీనికి అందరు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు కమిషనర్ ఆఫ్ పోలీస్ కు పిటిషన్ ఇచ్చామని తెలిపారు ఆయన స్పందించి గ్రామానికి వచ్చి పరిశీలించి ఏర్పాటు చేసేలా కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ సోషల్ వర్కర్స్ నాయకులు భవానిపేట మాజీ సర్పంచ్ లాలయ్య మాల మహానాడు జిల్లా అధ్యక్షులు సఖి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాకు మంత్రి పదవిపై ఉత్కంఠ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-26 రెండవ విడత మంత్రివర్గ విస్తరణ పై ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో కేవలం ఆరు బెర్తులు మాత్రమే ఖాళీగా ఉన్నాయి. వాటిలో నాలుగు నుంచి ఐదుగురి మంత్రివర్గంలో చోటు కల్పిస్తారని ప్రచారం జోరుగా సాగుతుంది. అదేవిధంగా ఈ ఉగాదికి మంత్రివర్గం ప్రమాణస్వీకారం చేస్తారన్న సాంకేతాలు వెలువడ్డాయి. ఇప్పటికే మంత్రివర్గ విస్తరణ పై ఢిల్లీ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీనియర్ నేతలు వరుస భేటీల నేపథ్యంలో కసరత్తు కొలిక్కి వచ్చింది. వీరిలో ఎస్సీ, బీసీ, రెడ్డి, మైనార్టీ వర్గాల నుంచి క్యాబినెట్ విస్తరణలో చోటు కల్పించనున్నారు. అయితే రెడ్డి వర్గం నుండి నిజామాబాద్ జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బోధన్ శాసనసభ్యులు, మాజీమంత్రి సుదర్శన్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారు. సుదర్శన్ రెడ్డి తో పాటు అదే సామాజిక వర్గానికి చెందిన రాజగోపాల్ రెడ్డి మంత్రి వర్గంలో చోటు కోసం ఢిల్లీ స్థాయిలో పైరవీలు మొదలుపెట్టారు. ప్రస్తుతం వీరిద్దరి మధ్య మంత్రివర్గం కోసం తీవ్ర పోటీ నెలకొంది. అయితే నలుగురికి చోటు కల్పించే మంత్రివర్గ విస్తరణలో భోజనం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు పార్టీలో చర్చ మొదలైంది. నిజామాబాద్ ఉమ్మడి జిల్లా నుండి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం తో సుదర్శన్ రెడ్డికి ఈ అంశం కలిసి వస్తుందన్న ప్రచారం జరుగుతుంది. ఇప్పటికే సుదర్శన్ రెడ్డి వర్గీయుల్లో మంత్రి పదవి ఖాయమనే అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి. నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డిరాజగోపాల్ రెడ్డి సోదరుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాబినెట్ మంత్రిగా కొనసాగుతున్న విషయం తెలిసిందే. దీంతో ఆయనసోదరుడు మంత్రి పదవి కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తున్నరాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి వచ్చే అవకాశాలు తక్కువగాఉన్నట్లు తెలుస్తోంది. దీనిని సాకుగా చూపి సుదర్శన్ రెడ్డికిరెడ్డి సామాజిక వర్గం నుండి మంత్రి పదవి ఖాయమనేఅభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో వైయస్రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి హయంలో సుదర్శన్ రెడ్డి కీలకమంత్రి పదవులు నిర్వహించారు. దీంతోపాటు మంత్రిగా జిల్లపై పట్టు సాధించి తనకంటూ బలమైన వర్గాన్ని ఏర్పాటుచేసుకున్నారు. రాష్ట్రస్థాయి, ఢిల్లీ స్థాయిలోనూ కాంగ్రెస్పెద్దలతో ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈపరిచయాలతోనే రెండవ విడత జరగనున్న మంత్రివర్గవిస్తరణలో సుదర్శన్ రెడ్డి కి బెర్త్ ఖాయమైనట్లు తెలుస్తోంది.మరో రెండు మూడు రోజులలో తుది జాబితా ప్రకటించేఅవకాశాలు ఉండడంతో జాబితాపై ఉత్కంఠ నెలకొంది.సుదర్శన్ రెడ్డి తో పాటు ఉమ్మడి జిల్లా నుండి ఎల్లారెడ్డశాసనసభ్యులు మదన్మోహన్ రావు, జుక్కల్ శాసనసభ్యులులక్ష్మీకాంతరావు మంత్రి పదవి కోసం పోటీ పడుతున్నారు.ఇందుకోసం కొన్ని రోజులుగా వీరిద్దరూ మంత్రి పదవి కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. అయితే ఉమ్మడి జిల్లా నుండి ఈ ముగ్గురిలో ఎవరికి చోటు దక్కుతుందనేది సార్వత్ర ఉత్కంఠకు దారితీసింది.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న డిసిసి డెలిగేట్ కొట్టం మనోహర్

కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 26.కోటగిరి మండల కేంద్రంలోని వివిధ వివాహ వేడుకల్లో ముఖ్య అతిథులుగా నిజామాబాద్ కాంగ్రెస్ కమిటీ డెలిగేట్( మాజీ ఏంపిటిసి) కొట్టం మనోహర్ పాల్గొని వధూవరులకు ఆశీర్వదించి వివాహ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోటగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎస్.ఏ. ఖాదర్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తుల ఆహ్వానం



## -జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-26 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "రాజీవ్ యువ వికాసం" స్వయం ఉపాధి పథకాలకు నిజామాబాద్ జిల్లాలోని ఎస్సీ వర్గానికి చెందిన నిరుద్యోగ యువతి, యువకులు ఆన్ లైన్లో ధరఖాస్తు చేసుకోవాలని నిజామాబాదు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒక రేషన్ కార్డుకు ఒకరు మాత్రమే అర్హులని, ఈ పథకం ద్వారా గరిష్ఠంగా రూ.4 లక్షల వరకు ఋణం అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21 నుండి 55 ఏళ్ళ వయస్సు, వ్యవసాయ ఆధారిత పథకాలకు 21 నుండి 60 ఏళ్ళ వయసు ఉండాలని, గ్రామీణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయము రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.00 లక్షలు వారు అర్హులని బ్యాంక్ సమ్మతి తప్పనిసరిగా కావలని అన్నారు. దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను తప్పనిసరిగా జత చేయవలెను. ప్రభుత్వం నిర్ణయించిన ఏదో ఒక అంశాలలో ఎన్నుకొని స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తు చేసుకోవలెను. ఓబిఎంఎంఎస్ లో పూర్తి చేసిన ధరఖాస్తులను అర్జీదారు డౌన్ లోడ్ చేసుకొని దరఖాస్తుకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు, విద్యార్హతలు, బ్యాంక్ ఖాతా ప్రతులను జత చేసి సంబంధిత మండల ఎంపిడిఓ లకు, మున్సిపల్ కమీషనర్ల కార్యాలయములో అందజేయాలన్నారు. ఆసక్తి గల షెడ్యూల్డ్ కులాలకు చందిన నిరుద్యోగ యువతి యువకులు ఏప్రిల్ 5వ తేదీలోగా %ట్ట్రజూం://స్త్రశీఎఎం.ఎ్తస్త్ర.త్రశీజ.ఱఅ% నందు ధరఖాస్తు చేసుకోవాలని ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# ధాన్యం సేకరణ పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-26రైతుల ప్రయోజనార్ధం జిల్లాలో యాసంగి సీజన్ కు సంబంధించిన వరి ధాన్యం సేకరణ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షణ జరిపేందుకు వీలుగా జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయాలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు ఉంటే రైతులు కంట్రోల్ రూమ్ 08462-220183 నెంబర్ కు సంప్రదించి ఫిర్యాదులు, సలహాలు, సూచనలు అందించవచ్చని సూచించారు. ప్రతి రోజు ఉదయం 8.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు కంట్రోల్ రూమ్ పని చేస్తుందని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, నాణ్యతా ప్రమాణాలకు లోబడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి పూర్తి స్థాయి మద్దతు ధర పొందాలని



కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రైతులకు హితవు పలికారు. కాగా, రాష్ట్ర స్థాయిలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 180042500333 / 1967 లను కూడా సంప్రదించవచ్చని సూచించారు.

# పొతంగల్ మండల మాల సంఘం కార్యవర్గం ఎన్నిక

## - అధ్యక్షునిగా జ్యోతిపాల్ ఏకగ్రీవంగా ఎన్నిక.

పోతంగల్ తెలంగాణ పత్రిక మార్చ్ 26.మాల సంఘం తెలంగాణ వ్యవస్థాపకులు అయ్యాల సంతోష్ ఆదేశాల మేరకు బాన్సువాడ డివిజన్ మాల సంఘం అధ్యక్షులు మిర్జాపురం సాయన్న ఆధ్వర్యంలో పోతంగల్ మండల మాల సంఘం కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందిపోతంగల్ మండల మాల సంఘం అధ్యక్షులు జ్యోతి పాల్, గౌరవ అధ్యక్షులు నిమ్మల దిగంబర్,, ఉపాధ్యక్షులు వ్యాపారి లక్ష్మణ్, సుభాష్,ప్రధాన కార్యదర్శి కాలే సాయిలు , సహాయ కార్యదర్శి సోంపూర్ రాజేందర్, బేగరి కృష్ణ, యువజన విభాగం అధ్యక్షులు సొంకాంబ్లె యాదు,సోషల్ మీడియా అధ్యక్షులు భీమ్ రావు , కోశాధికారి నిమ్మల రమేష్ , సలహాదారులు కాంబ్లె ప్రకాష్, కాషావార్ భీమ్ రావు, హంస రాజ్, ప్రకాష్,సభ్యులు రామోజీ రాములు, వాగ్మరే రాజు, అర్జున్, రాంచంధర్, విలాస్ కాలే యాదవ్ రావు తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని డివిజన్ కార్యవర్గ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తెలిపారు.



# గిరిరాజ్ కళాశాలలో "తెలుగు సాహిత్యం-ప్రదర్శన కళలు" కార్యశాల

నిజామాబాద్ జిల్లా ( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26:నిజామాబాద్ లోని గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో కొరవి గోపరాజు తెలుగు విభాగం ఆధ్వర్యంలో బుధవారం "తెలుగు సాహిత్యం- ప్రదర్శన కళలు" అంశంపై కార్యశాలను నిర్వహించారు. కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ రంగరత్నం సభాధ్యక్షత వహించి మాట్లాడారు. విద్యార్థి మానసిక వికాసానికి కళలు ఎంతో సహకరిస్తాయని తెలుగు అధ్యాపకులందరికీ అభినందనలు తెలిపారు. ఇందూరులో ఎంతోమంది వ్యాఖ్యాతలు, కవులు, కళాకారులు ఉన్నారని, వారి సహకారంతో కళాశాల విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ అవగాహనను కల్పించి, వారిలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ కార్యశాలను ఏర్పాటు చేశామని కార్యశాల సమన్వయకర్త డా . ఏం. రామస్వామి అన్నారు. ఉపన్యాస కళ అనే అంశంపై ప్రముఖ వ్యాఖ్యాత వీపీ చందన్ రావు హాజరై వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రముఖ కవులు, రచయితల ఉపన్యాసాలను ఉదాహరించారు. ఈ సందర్భంగా చందన్ రావ్ విసిరిన ఛలోక్తులు అందరిని నవ్వించాయి. రెండవ సమావేశంలో రంగస్థల ప్రదర్శన కళలు అంశంపై ప్రముఖ రంగ స్థల నటుడు, దర్శకుడు చామకూర శ్రీనివాస్ రెడ్డి పాల్గొని రంగస్థలం, అభినయాల వైరుద్యాలను వివరించారు. గాంధీ జయంతి నాటకంలోని ఓ సన్నివేశాన్ని నటించి అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థులకు నటన గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హాజరైన వక్తలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ ఐ గంగాధర్ ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ రాజేష్ పిఆర్ఓ డాక్టర్ దండు స్వామి కార్యశాల సమన్వయకర్త డాక్టర్ ఎం. రామస్వామి, రమేష్ గౌడ్, కార్యనిర్వాహక కార్యదర్శి కే గంగాధర్ అధ్యాపకులు రాజేశ్వర్, రాధిక, అర్చన, సవిత, పద్మారావు, రాహుల్, సుభాషిణి దేవి, అనసూయ, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో జర్నలిస్టు మృతి ...

కామారెడ్డి, మార్చి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలానికి చెందిన వెలుగు పత్రిక విలేఖరి సత్యనారాయణ మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. సత్యం సొంత ఊరు నస్కల్ గ్రామం కాగా జర్నలిస్టుగా భిక్కనూరు మండల కేంద్రంలో స్థిరపడ్డారు. మృతుడికి భార్య ముగ్గురు కూతుర్లు ఉన్నారు ఆయన మృతి పట్ల మండలా జర్నలిస్టులు తీవ్ర సంతాపం తెలిపారు మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని జర్నలిస్టు సంఘం ప్రతినిధులు కోరారు.



# సమన్విత హాస్పిటల్ అక్రమాలపై అధికారుల తనిఖీ

కామారెడ్డి, మార్చి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి పట్టణంలో గల సమన్విత హాస్పిటల్ నందు జరుగుతున్న అక్రమ కార్యకలాపాల గురించి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి కామారెడ్డి గత రెండు సంవత్సరాలుగా ఇట్టి ఆసుపత్రికి హెచ్చరికలు జారీ చేస్తున్నప్పటికీ ఆసుపత్రిలో అక్రమ కార్యకలాపాలు నిర్వహించడం ఆగలేదు మరియు ఇట్టి ఆసుపత్రిలో చాలా

# రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని పొడిగించాలి



### -ఎంసిపిఐయు పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ డిమాండ్

కామారెడ్డి, మార్చి 26 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో నూతనంగా అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తు తేదీని పొడిగించి రేషన్ కార్డ్ తో సంబంధం లేకుండా లబ్ధిదారులకు దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని కామారెడ్డి జిల్లా ఎన్సీపీఐయు కార్యదర్శి జబ్బార్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు.ఏం సిపిఐ యు పార్టీ కార్యాలయంలో ఎం సి పి ఐ పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం బాగానే ఉంది కానీ తాసిల్ కార్యాలయాలలో క్యాస్ట్ ఇన్కమ్ సైట్ ప్రాబ్లమ్ వల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని రేషన్ కార్డుతో సంబంధం లేకుండ రాజు యువ వికాసం పథకానికి అర్హులు అయ్యే విధంగా ప్రభుత్వం చూడగలరని ఇదే అదునుగా తీసుకొని కొంతమంది నాయకులు ప్రజల దగ్గర డబ్బులు లాగాలనే ప్రయత్నాలు చేస్తా ఉన్నారు ప్రజలు మోసపోకుండా ప్రభుత్వ అధికారులు చొరవ తీసు కొని ఆఫీసులలో క్యాస్ట్ ఇన్కమ్ సర్టిఫికెట్లు తొందరగా జారీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జబ్బర్ కోరారు.

# ఆస్తి పన్ను బకాయిల చెల్లింపుల కోసం వన్ టైం సెటిల్మెంట్. ఒకే విడతలో చెల్లిస్తే 90 శాతం బకాయి వడ్డీ మాఫీ వర్తింపు...

### - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు వెల్లడి.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చ్:-26ఆస్తి పన్ను బకాయిల చెల్లింపులపై రాయితీ సదుపాయాన్ని వర్తింపజేస్తూ ప్రభుత్వం వన్ టైం సెటిల్మెంట్ ను అమలు చేస్తోందని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. ఆస్తి పన్ను బకాయి ఉన్న వారు నిర్ణీత గడువు లోపు ఒకే విడతలో బకాయిలు చెల్లిస్తే, 90 శాతం వడ్డీ మాఫీ వర్తిస్తుందని అన్నారు. నిజామాబాద్ నగర పాలక సంస్థతో పాటు జిల్లాలోని బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మాత్రమే వన్ టైం సెటిల్మెంట్ ను ప్రభుత్వం అమలు చేయగా, ప్రజల నుండి వచ్చిన అభ్యర్థన మేరకు రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో అమలు చేయాలని ప్రభుత్వం ఉత్తరాలు జారీ చేసిందని అన్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరం వరకు పెండింగ్ లో ఉన్న ఆస్తి పన్ను బకాయిలను ఈ ఏడాది ఆర్థిక సంవత్సరం ముగిసే లోపు ఏక కాలంలో, ఒకే విడత కింద చెల్లిస్తే 90శాతం వడ్డీ మాఫీ వర్తిస్తుందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఆస్తి పన్ను బకాయి పడిన వారు ఈ నెల 31వ తేదీ లోపు చెల్లించి వడ్డీ రాయితీ వడ్డీ రాయితీ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధి పొందాలని హితవు పలికారు. గడువులోపు వన్ టైం సెటిల్మెంట్ కింద ఆస్తి పన్ను బకాయిలు చెల్లించిన వారికే ఈ అవకాశం వర్తిస్తుందని



అన్నారు. సకాలంలో పన్నులు చెల్లించి అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్ ప్రజలను కోరారు. కాగా, వన్ టైం సెటిల్మెంట్ పథకం అమలులోకి రాకముందే, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే మార్చి 2025 వరకు వడ్డీ, జరిమానాలతో కలిపి మొత్తం ఆస్తి పన్ను బకాయిలను చెల్లించిన పన్ను చెల్లింపుదారులకు, వారి భవిష్యత్తులలో రాయితీని సర్దుబాటు చేస్తారని కలెక్టర్ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మార్కౌట్ ఇవ్వాలి

### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి, మార్చి 26, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)అర్హులైన నిరుపేద లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మార్కవుట్ ఇవ్వాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో గృహ నిర్మాణం, పంచాయతీ రాజ్, విద్యుత్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అర్హులైన నిరుపేద లబ్ధిదారుల జాబితాల ప్రతిపాదనల మేరకు మంజూరు ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని, అట్టి నిర్మాణాలకు సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు మార్క్ అవుట్ ఇవ్వాలని ఆదేశించడం జరిగిందని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలను త్వరగా చేపట్టాలని, బేస్ మెట్ వరకు ఇంటి నిర్మాణాలు జరిగిన వాటి వివరాలు యాప్ లో అప్ లోడ్ చేయాలని, అట్టి వాటికి ప్రభుత్వం నుండి లక్ష రూపాయలు మొదటి విడతలో ప్రభుత్వం నుండి నిధులు లబ్ధిదారునికి విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. ఇంకనూ ప్రారంభించని ఇండ్లను త్వరగా నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. లబ్ధిదారులను నిర్మాణాలకు ప్రోత్సహించాలని సూచించారు. ఇందిరమ్మ డేమో ఇళ్లను త్వరగా నిర్మాణాలు పూర్తిచేయాలని తెలిపారు. మండలాల వారీగా ఇంటి నిర్మాణాలపై పంచయటీకార్యదర్శులు, ఎంపీడీఓ లతో సమీక్షించారు. రెండు పడక గదుల నిర్మాణాల కాలనీల్లో నీటి సరఫరా, విద్యుత్ సరఫరా వంటి మౌలిక సదుపాయాలు




కల్పించాలని, ఆయా పనులు త్వరగా పూర్తిచేయాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చందర్, హౌసింగ్ పి.డి. విజయపల్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రావణ్ కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, పంచాయతీ రాజ్ ఈఈ దుర్గా ప్రసాద్, ఆంజనేయులు, మిషన్ భగీరథ ఇంజనీర్లు, డిప్యూటీ ఈ ఈ లు, ఎంపీడీఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# మాల్ ప్రాక్టీస్కు అవకాశం ఇవ్వకుండా ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించాలి



### - కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , మార్చి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దేవుని పల్లి కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పలు తరగతి గదులను, చీఫ్ సూపరింటెండెంట్ గదులను పరిశీలించారు. అనంతరం చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటు అధికారులతో మాట్లాడుతూ, పరీక్ష సమయానికి ముందే విద్యార్థులను నిశిత పరిశీలన చేసి కేంద్రం లోనికి పంపించాలని, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడకుండా పరిశీలించాలని తెలిపారు. కేంద్రంలో త్రాగునీరు, టాయిలెట్స్, మెడికల్ సదుపాయాలు, రవాణా వంటి వాటిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ సూపరింటెండెంట్ వెంకటరమణ, డిపార్టుమెంటు అధికారిని మేరీ వర్ధనం, కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# కోచింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలి



### -బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజ

కామారెడ్డి, మార్చి 26 (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :కామారెడ్డిజిల్లా కేంద్రంలో నీట్,ఎప్ సెట్,ఎంసెట్ కోచింగ్ సెంటర్ల పేరుతో అనుమతులు లేకున్నా ఇష్టారీతిన నడుపుతున్న సంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా నోడల్ అధికారికి బుధవారంవినతి పత్రం అందజేసినట్లు కామారెడ్డి జిల్లా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు తెలిపారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూఎలాంటి అనుమతులు లేకుండా హాస్టల్ వసతి కల్పిస్తామని,విషయ పరిజ్ఞానం లేని నిపుణుల తో నడిపిస్తూ కూడా,మంచి అనుభవం ఉన్న వారని మభ్యపెడుతూ విద్యార్థులని తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు.ఇంటర్మీడియట్ పూర్తి అయిన కళాశాలల్లోని విద్యార్థులని సర్టిఫికెట్ ల పేరుతో భయభ్రాంతులకు గురిచేస్తూ అదే కళాశాలల్లో ఇష్టారీతిన కోచింగ్ సెంటర్లు నిర్విహిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.లేని పక్షంలో మేమె వెళ్లి కోచింగ్ సెంటర్లని బంధు చేపిస్తామని హెచ్చరించడం జరిగిందికార్యక్రమంలో గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం స్కీం ను ప్రతి యువకుడికి వర్తింపచెయ్యాలి: బిసీ సంక్షేమ సంఘం..

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26:యువతను ఆర్థికంగా బలోపేతం చెయ్యడానికి తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాసం స్కీం పై హర్షం వ్యక్తం చేసిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు.నిజామాబాద్ నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో బిజీ సంక్షేమ సంఘం నాయకులు విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించారు. నరాల సుధాకర్ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొచ్చిన రాజీవ్ యువ వికాస్ స్కీంను ప్రతి బీసీ బిడ్డకు వర్తింపచెయ్యాలి.గతంలో బీసీ బంధు తీసుకొని ఉంటే ఆ డబ్బుల పూర్తి స్కీంలో నుండి మినహాయింపు ఇచ్చి రాజీవ్ యువ వికాసంలో అవకాశం కల్పించాలని,సహాయ బీసీ సంక్షేమ అధికారి నర్సయ్య ను కోరిన బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు



నరాల సుధాకర్ తో పాటు దర్శనం దేవేందర్, కొయ్యాడ శంకర్ మరియు చంద్రకాంత్ పాల్గొన్నారు.

# టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు




కామారెడ్డి, మార్చి 26,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి )ముస్లిం మతస్తుల పవిత్ర మాసమైన రంజాన్ మాసమును పురస్కరించుకొని కామారెడ్డి జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ టీఎన్జీవోస్ కామారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము నందు కామారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ , జిల్లా ఎస్పీ శ్రాజేష్ చంద్ర అదనపు కలెక్టర్లు శ్రీ శ్రీనివాస్ రెడ్డి విక్టర్ ముఖ్య అతిథులుగా కామారెడ్డి జిల్లా లోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్నటువంటి ముస్లిం ఉద్యోగ సోదరీ సోదరీమణులకు ఇఫ్తార్ విందు కార్యక్రమము నిర్వహించారు.మొదటిగా ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర గారు మాట్లాడుతూ ఈరోజు టీఎన్జీవోస్ టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు కార్యక్రమం చేపట్టడం సంతోషంగా అనిపించిందని ఈ కార్యక్రమానికి రావడానికి ఎంతో ఆనందం కలిగిందని తెలియజేశారుఅనంతరం ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్ గారు మాట్లాడుతూ కామారెడ్డి కలెక్టరేట్లో ఉద్యోగులందరూ కుల మతాలకు అతీతంగా సోదర భావంతో వుండటం గొప్ప విషయం అని, టీఎన్జీవో ఆద్వర్యంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం ఉద్యోగ సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేయడం అనేది చాలా గొప్ప విషయమని అదేవిధంగా ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన టిఎన్జీవోస్ సంఘానికి అభినందనలు తెలిపారు.అనంతరం జిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ముస్లిం ఉద్యోగ సోదరీ సోదరీమణుల కొరకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం టీఎన్జీవోస్ కామారెడ్డిజిల్లా శాఖ యొక్క ఆనవాయితీగా వస్తుందని..ఉద్యోగులందరం కులమత బేధాలు లేకుండా ఐకమత్యంతో సోదర భావంతో ఉండడం జరుగుతుందని తెలియజేశారుఇట్టి కార్యక్రమంలోజిల్లా అధ్యక్షులు నరాల వెంకట్ రెడ్డికార్యదర్శి ఎం నాగరాజుసహాధ్యక్షులు ఎం చక్రధర్కోశాధికారి ఎం దేవరాజుఉపాధ్యక్షులు యు సాయిలు, జె. శ్రావణ్ కుమార్ బి లక్ష్మణ్జాయింట్ సెక్రెటరీలు గణేష్ మరియు ఖదీర్ఆర్గనైజింగ్ సెక్రటరీ సంతోష్ కుమార్ఈసీ మెంబర్ బి. దత్తాద్రి మరియు అశ్వక్కామారెడ్డి అర్బన్ తాలూకా కార్యదర్శి సృజన్ రెడ్డి..కామారెడ్డి జిల్లా క్లాస్ ఫోర్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు బట్టు రాజు, మక్బూల్ కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కోశాధికారి కె శివకుమార్మ రియు ముస్లిం మత ఉద్యోగులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థులు అలవరచుకోవాలి

### - మాజీ పిడి ఎస్యూనాయకులు,న్యాయవాది గొంట్యాల రమేష్...

నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) మార్చ్ 26:కామ్రేడ్ భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలని మాజీ పి డి ఎస్ యూ నాయకులు న్యాయవాది గొంట్యాల రమేష్ పిలుపునిచ్చారు.భగత్ సింగ్ 94 వ వర్థంతి సందర్భంగా నిజామాబాద్ నగరంలోని ఎస్సి హాస్టల్ లో సదస్సు పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో సాయంత్రం నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భగత్ సింగ్ చిన్న వయస్సు నుండే ప్రగతీ శీల భావాలు ఏర్పరుచుకున్నారని,బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి విదేశీయుల దోపిడి కి వ్యతిరేకంగా పోరాడి అతి చిన్న వయసులోనే తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని, నేడు విద్యారంగంలో అనేక సమస్యలు ఉన్నాయని, పాఠ్యాంశాలను మారుస్తూ విద్యార్థుల మెదడును కలుషితం చేస్తున్నారని,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యవ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా




విద్యార్థులు భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జాన్నారపు రాజేశ్వర్, నగర నాయకులు సాయికిరణ్, విజయ్, భారత్, నమదేవ్,వంశి మరియు హాస్టల్ విద్యార్థులు పాల్గొన్నారు

# ముగిసిన బార్ నామినేషన్ల పర్వం...

### - అధ్యక్ష పదవికి సింగిల్ నామినేషన్...
### - అధ్యక్షుడిగా మామిళ్ల సాయిరెడ్డి ఎన్నిక లాంఛనమే...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 26నిజామాబాద్బార్ అసోసియేషన్ 2025-26 వార్షిక సంవత్సరానికిగాను నామినేషన్లు బుధవారం ముగిసినట్లు ఎన్నికల అధికారులు జె.వెంకటేశ్వర్,ఆర్.ఎస్.ఎల్ గౌడ్ తెలిపారు.అధ్యక్ష పదవికి సీనియర్ న్యాయవాది మామిల్ల సాయరెడ్డి ఒకరు మాత్రమే నామినేషన్ పత్రాలను దాఖలు చేశారని తెలిపారు.ఉపాధ్యక్ష పదవికి వి.దిలీప్,రేంజర్ల సురేష్, ప్రధాన కార్యదర్శికి మానిక్ రాజు,భాస్కర్ రెడ్డి,బాలరాజ్ నాయక్,సంయుక్త కార్యదర్శికి సత్యనారాయణ గౌడ్, ఝాన్సీరాణి,కోశాధికారిగా నారాయణ దాసు,క్రీడా, సాంస్కృతిక కార్యదర్శిగా మంజీత్ సింగ్,లైబ్రరీ కార్యదర్శిగా శ్రీమాన్,మహిళ ప్రతినిధిగా రమాదేవి నామినేషన్ల పత్రాలను దాఖలు చేశారని తెలిపారు.కార్యవర్గ సభ్యులుగా మద్దెపల్లి శంకర్, ఆయుబ్,భిక్షపతి,ముబీన్, అరేటి నారాయణ,



ఇంతియాజ్,సుజిత్,వెంకటేశ్, ప్రవీణ,గణేశ్,అఖిల నామినేషన్ వేసినట్లు తెలిపారు.మార్చి 27 న నామినేషన్ పత్రాలను పరిశీలన,28 న ఉపసంహారణను అవకాశం కల్పించి,29న పోటీలో ఎవరెవరు ఉన్నారో ప్రకటించి,మేరకు ఏప్రిల్ 11 న ఎన్నికలు నిర్వహించి అదే రోజు సాయంత్రం ఫలితాలు ప్రకటిస్తామని పేర్కొన్నారు.నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్ష పదవికి సింగిల్ నామినేషన్ మామిళ్ల సాయిరెడ్డి దాఖలు చేశారు. మరెవరూ నామినేషన్ దాఖలు చేయక పోవడంతో అధ్యక్ష పదవి ఎన్నిక లాంఛనం కానుంది.మిగిలిన కార్యవర్గంలో నామినేషన్ ల ఉప సంహరణ తరువాత ఎన్నికలు జరుగుతాయా.. ఏకగ్రీవం అవుతాయా.. అనేది ఈనెల 28 తరువాత తేలనుంది.